PRAJASAKTI Regd.No. 15795/68

సిటీ

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 44 సంచిక : 336 | విజయవాడ, మంగళవారం 8 జులై 2025 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Tuesday 8 July 2025 | Rs

కార్మిక హక్కుల రక్షణకే సార్వత్రిక సమ్మె

- బానిసలుగా చేయడమే లేబర్ కోడ్ల లక్ష్యం
- విలేకరుల సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాల నేతలు స్పష్టం

7

లార్డ్స్ టెస్ట్‌కు అందుబాటులో బుమ్రా

- టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్

8

విద్యుత్ ఛార్జీల తిరకాసు

- సిపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్ రూ.842 కోట్ల ట్రూఅప్
- ఇపిడిసిఎల్ రూ.1,226 కోట్ల ట్రూడౌన్
- వినియోగదారుల్లో గందరగోళం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్‌మెంట్ (ఎఫ్‌పిపిసిఎ) వసూళ్లలో విద్యుత్ పంపిణీ సంస్థలు తిరకాసు పెట్టాయి. నెలనెలా వసూలు చేస్తున్న ఎఫ్‌పిపిసిఎలో రెండు సంస్థలు ట్రూఅప్ వసూలు చేసుకునేందుకు అనుమతి కోరగా, ఒక సంస్థ మాత్రం ట్రూ డౌన్ చేసుకునేందుకు అనుమతి కోరింది. దీంతో పెరుగుతాయో తరుగుతాయో తెలియక వినియోగదారుల్లో అయోమయం నెలకొంది. కేంద్ర ప్రభుత్వం 2023లో ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ప్రతినెలా విద్యుత్ పంపిణీ సంస్థలు వినియోగదారుల నుంచి ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలను వసూలు చేస్తున్న విషయం తెలిసిందే. ప్రతినెలా యూనిట్‌కు 40 పైసలు వసూలు చేస్తూనే మరలా ఆర్థిక సంవత్సరం చివరలో కూడా వసూలు చేసుకునేందుకు అనుమతినివ్వాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి)కి డిస్కంలు ప్రతిపాదిస్తున్నాయి. అందులో భాగంగానే 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.6,072 కోట్లు, 2023-24లో రూ.9,412 కోట్లు చొప్పున వసూలు చేసుకునేందుకు గతేడాది ఎపిఇఆర్‌సి అనుమతి ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ రూ.15,484 కోట్లు ఇప్పుడు ప్రతినెలా కరెంటు బిల్లులో వసూలు చేస్తున్నారు. ఇప్పుడు 2024-25 ఆర్థిక సంవత్సరం లెక్కలను కూడా పంపిణీ సంస్థలు సమర్పించాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో మూడు డిస్కంలు 69,679.64 మిలియన్ యూనిట్ల(ఎంయు) విద్యుత్ అమ్మకాలు జరిపాయి. వీటికి యూనిట్‌కు 40 పైసలు చొప్పున రూ.2,376.94 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. కానీ వినియోగదారుల నుంచి రూ.2,787.19 కోట్లు వసూలు చేశాయి. ఇది కాకుండా ఆంధ్రప్రదేశ్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎపిఎస్‌పిడిసిఎల్) రూ.492.77 కోట్లు, ఆంధ్రప్రదేశ్ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎపిసిపిడిసిఎల్) రూ.349.91 కోట్లు చొప్పున వినియోగదారుల నుంచి వసూలు చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని ఎపిఇఆర్‌సిని కోరాయి. మరోపక్క ఆంధ్రప్రదేశ్ ఈస్టరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎపిఇపిడిసిఎల్) మాత్రం వినియోగదార్ల నుండి అదనంగా రూ.1,292.2 కోట్లు వసూలు చేశామని, వీటిని వినియోగదారులకు వెనక్కి ఇస్తామని కమిషన్‌కు తెలిపింది. దీంతో రెండు డిస్కంలు తమ పరిధిలోని వినియోగదారులపై మరింత భారాలు మోపుతుండగా, ఒక డిస్కం మాత్రం వెనక్కి ఇస్తామని ఇపిఇఆర్‌సిని కోరాయి. ఈ అంశంపై ఎపిఇఆర్‌సి ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సి ఉంది. డిస్కంలు సమర్పించిన పిటిషన్లపై ఈ నెల 27లోపు సలహాలు, అభ్యంతరాలు తెలపాలని ఎపిఇఆర్‌సి సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. డిస్కంల వారీ చూసుకుంటే ఎస్‌పిడిసిఎల్, సిపిడిసిఎల్ వినియోగదారులపై భారం పడుతుండగా, ఇపిడిసిఎల్ వినియోగదారులకు ఊరట కలగనుంది. కానీ రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని సర్దుబాటు చేస్తామని ఎపిఇఆర్‌సి అధికారులు చెబుతున్నారు. అంటే ఇపిడిసిఎల్‌లో వచ్చే ట్రూడౌన్ రూ.1,292.28 కోట్లను సిపిడిసిఎల్, ఎస్‌పిడిసిఎల్‌కు సర్దుబాటు చేసి, తద్వారా ఈ రెండు డిస్కంలలో వచ్చే ట్రూఅప్ రూ.842.68 కోట్లు పోనూ రూ.449.60 కోట్లు ట్రూడౌన్ ఉంటుందని చెబుతున్నారు.

'తిండి' లేని భారతం

• 70 శాతం మందికి పౌష్టికాహార లోపం • కేంద్ర గణాంకశాఖ నివేదిక వెల్లడి

ప్రజాశక్తి - న్యూఢిల్లీ

'తిండి కలిగితే కండ కలుగును. కండ కలవాడేను మనిషోయి...' అని మహాకవి గురజాడన్న మాటలు గుర్తుండే ఉంటాయి. ఆయన ఎప్పుడో చెప్పిన ఈ మాటలు నేటికీ ఆచరణకు నోచుకోలేకపోతున్నాయి. దేశ ప్రజల ఆహార భద్రత కోసం పిఎం గరీబ్ కల్యాణ్ యోజన, పిఎం పోషణ్ వంటి పథకాలను అమలు చేస్తున్నామంటూ కేంద్ర ప్రభుత్వం అట్టహాసంగా చేస్తున్న ప్రచారం ఎలా ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో దారుణమైన పరిస్థితులు నెలకొంటున్నాయి. దేశ వ్యాప్తంగా అత్యధికులకు పౌష్టికాహారం అందడం లేదు. దీంతో నవ భారతం ఈసురోమంటోంది! కేంద్ర ప్రభుత్వ గణాంకాల మంత్రిత్వశాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారమే దేశ వ్యాప్తంగా 70 శాతం మందికి పౌష్టికాహారం అందడం లేదు. 2022-23, 2023-24 సంవత్సరాల్లో దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో చేసిన సర్వే ఆధారంగా రూపొందించిన ఆ నివేదిక ప్రకారం పట్టణాల్లోనూ, పల్లెల్లోనూ ఇదే తరహా పరిస్థితి నెలకొంది. సగటు మనిషి రోజుకుకనీసం 2,325 కేలరీల ఆహారం తీసుకోవాలని 2017-18 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం నిర్దేశించింది. నిజానికి అంతకుముందు వరకు ఈ కనీస పరిమాణం రోజుకు 2,700కేలరీలుగా ఉండేది. అంతర్జాతీయంగా ఆమోదించిన దీనినే భారతీయ గణాంక శాఖ కూడా



వినియోగించేది. అయితే, 2014లో కేంద్రంలో నరేంద్రమోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత కనీస ప్రమాణాల్లో భారీ మార్పులు చేశారు. 2,700 కనీస పరిమితిని 2,325 కేలరీలకు తగ్గించారు.

ఇప్పుడు ఆ మాత్రం పౌష్టికాహారం కూడా దేశ ప్రజలకు అందడం లేదని కేంద్ర ప్రభుత్వమే చెబుతుండటం గమనార్హం.

నివేదికలో ఏముంది?

గ్రామీణ ప్రాంతంలో సగటున రోజుకు 2,212 కేలరీల ఆహారమే లభ్యమవుతోందని తాజా నివేదికలో గణాంకాల శాఖ పేర్కొంది. పట్టణ ప్రాంతాల్లో ఇది 2,240 కేలరీలుగా ఉంది. కేంద్ర ప్రభుత్వం తగ్గించి నిర్దేశించిన 2,325 కేలరీల ఆహారం కూడా అటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇటు పట్టణ ప్రాంతాల్లోనూ ప్రజలకు అందడం లేదన్నది అర్థమౌతోంది. 'గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని 60 నుండి 70 శాతం ప్రజానీకానికి కనీస ప్రమాణాల మేరకు కూడా ఆహారం అందడం లేదు' అని నివేదికలో పేర్కొన్నారు.

నిరు పేదలు... అత్యంత దుర్భరం

నిరుపేదలు ఎటువంటి దుర్భర పరిస్థితుల్లో జీవనం గడుపుతున్నారో కూడా ఈ నివేదికలో పేర్కొన్న గణాంకాలు వివరిస్తాయి. ఆదాయ స్థాయిలను బట్టి ఆహారంలో తీసుకునే కేలరీల్లో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఈ నివేదిక ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో అతి పేదలుగా ఉన్న 5శాతం మంది. రోజుకు 1,688 కేలరీల శక్తినిచ్చే ఆహారం మాత్రమే తీసుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఇది 1,696 కేలరీలుగా ఉంది. అదే ఐదు శాతం మంది అత్యంత ధనికులు గ్రామీణ ప్రాంతాల్లో రోజుకు 2,941 కేలరీల ఆహారాన్ని, పట్టణ ప్రాంతాల్లో 3,092 కేలరీల ఆహారాన్ని తీసుకుంటున్నారు. దేశంలో ధనికులు, పేదల మధ్య పెరుగుతున్న వ్యత్యాసానికి కూడా ఇది నిదర్శనంగా చెబుతున్నారు. ఆహారంలో భాగంగా ప్రోటీన్లు తీసుకోవడంలోనూ ఈ వ్యత్యాసం కనపడుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో పేదలు రోజుకు 44 గ్రాములు, పట్టణ ప్రాంతాల్లో 46 గ్రాములు ప్రోటీన్ తీసుకుంటున్నారు. ధనికులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సగటున 86 గ్రాములు ప్రోటీన్ తీసుకుంటున్నారు. పేదలు గ్రామీణ ప్రాంతాల్లో 36 గ్రాములు, పట్టణ ప్రాంతాల్లో 42 గ్రాములు కొవ్వు పదార్థాలను తీసుకుంటుంటే, ధనికులు గ్రామీణ ప్రాంతాల్లో 96 గ్రాములు, పట్టణ ప్రాంతాల్లో 102 గ్రాములు తీసుకుంటున్నారు.

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తం

- ఆర్‌టిజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

- గుంటూరు, కర్నూలు జిల్లాల్లో నిరసనలు

2

సమస్యలపై పోరాడుదాం

- మంచి రోజులు రానున్నాయి
- ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం జగన్

టారిఫ్‌లను ఖండించిన బ్రిక్స్

ఇరాన్‌పై దాడులను వ్యతిరేకిస్తూ తీర్మానం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన దిగుమతి సుంకాలను బ్రిక్స్ సదస్సు తీవ్రంగా ఖండించింది. అవి 'విచక్షణారహిత' సుంకాలని విమర్శించింది. డబ్ల్యుటిఒ నిబంధనలకు విరుద్ధంగా వున్నాయని పేర్కొంది. ఈ ఆంక్షల వల్ల అంతర్జాతీయ వాణిజ్యం క్షీణించే ప్రమాదం వుందని, ప్రపంచ సరఫరా గొలుసులకు ఆటంకం కలుగుతుందని, అనిశ్చితి నెలకొంటుందని పేర్కొంది. ఇటీవల ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా జరిపిన దాడులనూ తీవ్రంగా నిరసించింది. బ్రిక్స్ సభ్య దేశాలు ఈమేరకు ఒక సంయుక్త ప్రకటనను విడుదల చేశాయి. పశ్చిమాసియాలో ఇజ్రాయిల్ మిలటరీ చర్యలను ప్రధానంగా ఖండించిన సదస్సు ఉక్రెయిన్ యుద్ధం గురించి కూడా ఒకసారి ప్రస్తావించింది.

17వ బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా బ్రిక్స్ సభ్య దేశాలు, భాగస్వామ్య దేశాలు, ఆహ్వాన దేశాల నేతలు చిత్రంలో ప్రధాని మోడీ

బ్రిక్స్ సభ్య దేశాలు ప్రపంచ జనాభాలో సగానికి ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక ఉత్పత్తిలో ఈ దేశాల వాటా 40 శాతం వరకూ ఉంది. మధ్యప్రాచ్యంలో ఇజ్రాయిల్ వివిధ దేశాలపై పాల్పడుతున్న దాడులను బ్రిక్స్ తప్పుపట్టింది. రెండు రోజుల పాటు జరిగిన బ్రిక్స్ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరు కాలేదు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. సభ్య దేశమైన ఇరాన్‌కు మద్దతు తెలిపిన బ్రిక్స్ సదస్సు ఆ దేశంలోని అణు కేంద్రాలపై, ఇతర లక్ష్యాలపై ఇజ్రాయిల్, అమెరికా జరిపిన వరుస సైనిక దాడులను ఖండించింది. ఐక్యరాజ్య సమితిలోని ప్రతి సభ్య దేశమూ ఇజ్రాయిల్ చర్యలను తీవ్రంగా ఖండించాలని ఇరాన్ విదేశాంగ మంత్రి అరాగ్చీ కోరారు.. హక్కుల ఉల్లంఘనలకు ఇజ్రాయిల్, అమెరికా బాధ్యత వహించాలని అన్నారు. యుద్ధానంతర పరిణామాలు కేవలం ఒక్క దేశానికే పరిమితం కావని అన్నారు. దీనివల్ల మధ్యప్రాచ్యంతో పాటు ఇతర ప్రాంతాలు కూడా నష్టపోతాయని తెలిపారు. గాజాలో నెలకొన్న మానవతా సంక్షోభంపై బ్రిక్స్ నేతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బందీలందరినీ విడుదల చేయాలని, ఇరు పక్షాలు చర్చలకు రావాలని పిలుపునిచ్చారు. సమస్యను ద్వైపాక్షికంగానే పరిష్కరించుకోవాలని అభిప్రాయపడ్డారు.

బ్రిక్స్ దేశాలపై 10శాతం అదనపు టారిఫ్ : ట్రంప్

బ్రిక్స్ సభ్య దేశాలపై డోనాల్డ్ ట్రంప్ నిప్పులు చెరిగారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా సహా బ్రిక్స్‌లోని 11 దేశాలపై మరో పది శాతం సుంకం విధిస్తానని బెదిరించారు. 'అమెరికా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బ్రిక్స్‌తో ఏ దేశం జత కట్టినా దానిపై మరో పది శాతం సుంకాన్ని విధిస్తాం. దీనికి మినహాయింపులేవీ వుండవు' అని ఆదివారం తన సామాజిక మాధ్యమ వేదిక ట్రూత్ సోషల్‌లో ట్రంప్ హెచ్చరించారు.

త్వరలో మొబైల్ ఛార్జీల మోత

- 10-12 శాతం పెరిగే అవకాశం

న్యూఢిల్లీ : గతేడాది భారీగా మొబైల్ ఛార్జీలను పెంచిన ప్రైవేటు టెలికాం కంపెనీలు మరోమారు వినియోగదారులను బాదడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. 2024 జులైలో 30 శాతం వరకు రీఛార్జుల ధరలను పెంచిన టెల్కోలు తాజాగా మరో 10-12 శాతం పెంచే యోచనలో ఉన్నాయని రిపోర్టులు వస్తున్నాయి. టెలికాం పరిశ్రమలో పోటీ, టెక్నాలజీ కోసం పెట్టుబడులు పెరిగాయనే సాకుతో బిజెపి ప్రభుత్వ మద్దతుతో మొబైల్ నెట్‌వర్క్ కంపెనీలు టారిఫ్ ధరలను పెంచుతూ పోతున్నాయి. 5జి సేవల విస్తరణ, వినియోగదారుల సంఖ్యలో భారీ వృద్ధి నేపథ్యంలో ఈ దఫా ఛార్జీల పెంపు జరిగే అవకాశముందని సమాచారం. దేశ వ్యాప్తంగా యాక్టివ్ మొబైల్ వినియోగదారుల సంఖ్య 108 కోట్లకు చేరింది. వినియోగదారులు ఉపయోగించే డేటా పరిమాణం, డేటా వేగం, డేటా వినియోగ సమయాలు వంటి అంశాల ఆధారంగా ఛార్జీలను పెంచే ప్రణాళికను సంస్థలు పరిశీలిస్తున్నట్లు సమాచారం. గతేడాది జులైలో పెంచిన 30 శాతం ధరలతో వినియోగదారులపై ఇప్పటికే తీవ్ర భారం పడింది.

చంద్రబాబుకు ఆరోగ్య రొట్టె పట్టుకుని మహిళలతో మాట్లాడుతున్న లోకేష్

రొట్టెల పండగకు పోటెత్తిన జనం

- చంద్రబాబుకు ఆరోగ్య రొట్టె పట్టుకున్న లోకేష్
- విఆర్ పాఠశాల పునఃప్రారంభం

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు నగరంలో జరుగుతున్న రొట్టెల పండగకు జనం పోటెత్తారు. ప్రపంచ ప్రసిద్ధి చెందిన, మతసామరస్యానికి ప్రతీకంగా నిల్చిన ఈ పండగకు సోమవారం గంధమహోత్సవం కావడంతో భారీగా తరలొచ్చారు. ఏదారి చూసినా బారాషాహీద్ దర్గా వైపే వెళ్లింది. దీంతో, స్వర్ణాల చెరువు జనంతో నిండిపోయింది. సాయంత్రం నాలుగు గంటలకు బారాషాహీద్ దర్గాకు రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ వచ్చారు. ముస్లిం పెద్దలు స్వాగతం పలికి ఆయనను సంప్రదాయ దుస్తులతో సత్కరించారు. దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల అనంతరం అక్కడి నుంచి స్వర్ణాల చెరువుకు లోకేష్ వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరోగ్యం బాగుండాలంటూ ఆరోగ్య రొట్టె పట్టుకున్నారు. లోకేష్ వెంట మంత్రి ఫరూక్, పి.నారాయణ, ఎంఎల్‌ఎ శ్రీధర్‌రెడ్డి ఉన్నారు.

ఆధునీకరించిన విఆర్ పాఠశాలను ప్రారంభించిన లోకేష్

అంతకు ముందు నెల్లూరు నగరంలో ఆధునీకరించిన విఆర్ పాఠశాలను మిగతా 7లో

నల్లపరెడ్డి ఇంటిపై అల్లరిమూకల దాడి

- ఇల్లు, కారు ధ్వంసం
- ప్రశాంతిరెడ్డిపై అనుచిత వ్యాఖ్యలే కారణం?

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

కోవూరు మాజీ ఎంఎల్‌ఎ, సీనియర్ రాజకీయ నాయకులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి ఇంటిపై అల్లరిమూకలు సోమవారం రాత్రి దాడి చేశాయి. కర్రలు, కత్తులు, గొడ్డళ్లతో నగరంలోని సుజాతమ్మ కాలనీలోని నల్లపురెడ్డి ఇంటిపై దాడికి పాల్పడ్డారు. సోమవారం సాయంత్రం కోవూరులో జరిగిన వైసిపి కార్యకర్తల సమావేశంలో ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనికి ప్రతిగా దాడి జరిగినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ సమావేశం తరువాత అల్లరిమూకలు ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లోకి ఒక్కసారిగా చొరబడ్డారు. ఆయన కారును పడదోశారు. ఇంట్లోని విలువైన కంప్యూటర్లను, ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఈ సమయంలో ప్రసన్నకుమార్‌రెడ్డి ఇంట్లో లేరు. దాడి విషయం తెలుసుకొని పోలీసులు రావడంతో అక్కడి నుంచి అల్లరిమూక పరారైంది. ప్రసన్నకుమార్‌రెడ్డిని మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, ఎంఎల్‌సి పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్‌ఎ సంజీవయ్యలు పరామర్శించారు. ఈ సంఘటనకు ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి అనుచరులే కారణమని విమర్శించారు. ఈ ఘటనతో ఒక్కసారిగా కోవూరు నియోజకవర్గంలో ఉద్రిక్తత నెలకొంది. ఎప్పుడు ఏం జరుగుతుందనే భయాందోళనల్లో ఇరుపార్టీల నాయకులూ ఉన్నారు.



ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తున్న ప్రసన్నకుమార్ రెడ్డి

13న రాష్ట్ర సదస్సు

- ప్రజా సంఘాల ఐక్యవేదిక

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'స్మార్టు మీటర్లు వద్దు- ట్రూ అప్ ఛార్జీల రద్దు' అంశంపై ఈ నెల 13న ఉదయం 10 గంటలకు విజయవాడ దాసరి భవన్‌లో ప్రజా సంఘాల రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు ప్రజా సంఘాల ఐక్యవేదిక పేర్కొంది. ఈ మేరకు ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి జి ఓబులేసు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సదస్సులో వివిధ ప్రజా సంఘాలు, కార్మిక, రైతు, యువజన, విద్యార్థి, మధ్యతరగతి సభ్యులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాల్లో భాగంగా రాష్ట్రప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగిస్తున్నదని విమర్శించారు. ఈ మీటర్లు బిగించి ఒక్కో వినియోగదారుడిపై రూ.13వేల భారాన్ని వాయిదాల పద్ధతిలో వసూలు చేయబోతున్నదని తెలిపారు. ప్రతిపక్షంలో స్మార్ట్ మీటర్లను టిడిపి వ్యతిరేకించిందని, వీటిని బద్దలు కొట్టండని నారా లోకేష్ పిలుపునిచ్చారని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చాక గత వైసిపి పాలకుల విధానాలనే కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించారు.

11 ఏళ్లైనా ప్లాట్లు ఇవ్వలేదు

- మళ్లీ పూలింగ్ అంటూ మోసం చేస్తున్నారు
- ప్రజాశక్తితో రాజధాని వాసుల ఆవేదన

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

'మా ప్రభుత్వం వచ్చింది న్యాయం జరుగుతుందనుకున్నాం.. 'మూడేళ్లలో ఇస్తామన్న ప్లాట్లు పదకొండేళ్లయినా చేతికి రాలేదు. మా ప్రభుత్వం వచ్చింది ఇక న్యాయం జరుగుతుందనుకున్నాం. కానీ, ప్రభుత్వం మా వైపు చూడటం లేదు. రెండవ దశ పూలింగ్ అంటూ మళ్లీ మోసం చేస్తున్నారు. ఇదీ రాజధాని ప్రాంతంలో రైతుల ఆవేదన రాష్ట్ర రాజధాని అమరావతి విస్తరణలో భాగంగా రెండోదశలో 20,496 ఎకరాలు తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మలివిడత పూలింగ్ తలపెట్టిన గ్రామాల్లో ప్రజాశక్తి పర్యటించింది. రైతులతో మాట్లాడింది. ఎక్కువ మంది రైతులు తాము మళ్లీ మోసపుతున్నామన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మళ్లీ పూలింగ్ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో తమ భూముల ధరలు పడిపోయాయని కొందరు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. తాము కోరుకున్న ప్రభుత్వం వచ్చినా న్యాయం జరగడం లేదన్నారు. పలువురు రైతులు పూలింగ్ నిబంధనలు, చట్టాలతో సహా తమకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. నవనగరాల్లో భాగంగా 1,640 ఎకరాల్లో కడుతున్న ప్రభుత్వ కోర్ ఏరియా మినహా ఏం చేశారో చెప్పాలని మందడంకు చెందిన రైతు ఒకరు ప్రశ్నించారు.'వారేం చేశారో తెలియదు. కోర్టు కేసుల పేరుతో కొంతమంది రైతులం వంతుల వారీగా ఇంటికి రెండు నుండి నాలుగు లక్షలకుపైగా ఖర్చు చేశాం' అని మరో రైతు చెప్పారు.

'పూలింగు సమయంలో ఉపాధి కోల్పోతామని చెబితే స్వయం ఉపాధి కోసం వడ్డీ లేకుండా రూ.25 లక్షల వరకూ రుణాలు ఇస్తామని షెడ్యూలు 3(ఇ)లో పేర్కొన్నారు ఎవరికి రుణం ఇచ్చారో సిఆర్‌డిఏ అధికారులు సమాధానం చెప్పాలి' అని ఆయన అన్నారు. ఆరేళ్ల టిడిపి పాలనలో రాజధాని పరిధిలో 60 సంస్థలకు 880 ఎకరాలు కేటాయించడంతో పాటు వారి నిర్మాణాలకు రోడ్లు వేసి అనుమతులు ఇస్తున్నారని, తమకు ఎందుకు ఇవ్వడంలేదని నాగేశ్వరరావు అనే రైతు ప్రశ్నించారు. మూడేళ్లలోపు ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తామని షెడ్యూలు 2(జి)లో పేర్కొన్నారని పనులు జరిగే ప్రాంతంలో మినహా మరలా ముళ్ల తుప్పలు పెరుగుతున్నాయని రైతు వెంకట్రావు చెప్పారు. సెక్షన్9.5(ఏ) ప్రకారం తాగునీటి సరఫరా, వర్షపునీటి, మురుగునీటి కాలువలు, చెత్త నిర్వహణ, నీటి రీసైకిల్ వంటివి చట్టంలో పొందుపరిచినా సెక్రటేరియట్‌కు, ఎస్‌ఆర్‌ఎం, విట్ వంటి సంస్థలకు వెళ్లేందుకు మాత్రమే రోడ్లు నిర్మించారని, అవి కూడా దెబ్బతిన్నాయని చెప్పారు. 2018 చివర్లో వెంకటపాలెం గ్రామంలో ప్రస్తుత టిటిడి దేవస్థానం ఉన్న ప్రాంతంలో బోర్లు వేసి ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేశారని, అది మధ్యలో ఆగిపోయిందని, దీంతో తాగునీరు కొనుక్కుంటున్నా మని మహిళ సామ్రాజ్యం తెలిపారు. వైద్యసేవలు అందిస్తామని నిబంధన పెట్టినా 11 ఏళ్లలో వైద్యం కోసం తామే సొంతంగా లక్షలు పోగొట్టుకున్నామని రైతు శివయ్య తెలిపారు. 9.6(ఎ) ప్రకారం రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్, సెమీ పబ్లిక్ ప్రాంతాలుగా విభజించి మూడేళ్లలో అభివృద్ధి చేస్తామని చెప్పారని ప్రస్తుతం ఉన్న ప్లాట్లకే సరిహద్దులు పోయాయని రైతు కోటేశ్వరరావు తెలిపారు. ఉపాధి పేరుతో ట్రైనింగ్ కోసం తీసుకెళితే గొడ్డు చాకిరీ చేయించడంతో పిల్లలు పారిపోయి వచ్చారని ప్రభుదాసు పేర్కొన్నారు. గతంలో పూలింగు కింద తీసుకున్న తమ భూములకే దిక్కులేదని, కొత్తగా సమీకరించిన భూములను ఏమి చేస్తారని రైతు నాగేశ్వరరావు ప్రశ్నించారు. మందడం, తుళ్లూరు, వెలగపూడి, వెంకటపాలెంతోపాటు అన్ని గ్రామాల్లోనూ ఇదే అంశంపై రైతులు చర్చించుకుంటున్నారు.

మా కష్టాలు పట్టవా ?

- గాజువాక ఎమ్మెల్యే పల్లాను నిలదీసిన నిర్వాసితులు, కాంట్రాక్టు కార్మికులు

ప్రజాశక్తి - గాజువాక (విశాఖపట్నం)

ఆర్ కార్డులు ఉన్న వారికి మాత్రమే న్యాయం చేస్తానని, మిగతా వారిని పట్టించుకోనని చెప్పడం ఎంత వరకూ సబబని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావును జివిఎంసి 76వ వార్డుకు చెందిన సీతానగరం వాసులు, కాంట్రాక్టు కార్మికులు నిలదీశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయనను సోమవారం వారంతా అడ్డుకున్నారు. స్టీల్‌ప్లాంట్ నిర్మాణ సమయంలో తమ భూములు కోల్పోయామని, నేటికీ ఉద్యోగాలు కల్పించలేదని, ప్లాంట్ ప్రయివేటీకరణ అయితే తమ పరిస్థితి ఏంటని స్థానికులు గట్టిగా నిలదీశారు. దశాబ్దాల కాలంగా సీతానగరం గ్రామం తెలుగుదేశం పార్టీకి కంచుకోట. పల్లా బంధువర్గం ఎక్కువగా నివసిస్తున్న ప్రాంతం. అటువంటిచోట పల్లాను ఇంతలా నిలదీసేసరికి తట్టుకోలేక ఆయన వేదిక నుంచి దిగి వెళ్లిపోయారు. అక్కడున్న కొందరిని పోలీసులు న్యూ పోర్టు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పార్టీకి, పల్లాకు చెడ్డపేరు వస్తుందన్న ఉద్దేశంతో కాసేపటికే స్థానిక నేతలు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్థానికులను బయటకు తీసుకొచ్చారు. తాజా ఘటనతో ఎమ్మెల్యే పల్లాకు గట్టి షాక్ తగిలినట్టయింది.

సార్వత్రిక సమ్మెకు ఇయు సంఘీభావం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ట్రేడ్ యూనియన్ల పిలుపులో భాగంగా ఈ నెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు ఎపిపిటిడి ఎంప్లాయీస్ యూనియన్ (ఇయు) సంఘీభావం తెలుపుతుందని అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పలిశెట్టి దామోదరరావు, జివి నరసయ్య తెలిపారు. ఈ నెల 9న రాష్ట్ర వ్యాప్తంగా 129 డిపోలు, 4 వర్కుషాపుల్లో పనిచేసే ఆర్‌టిసి ఉద్యోగులంతా ఎర్ర బ్యాడ్జీలు ధరించి సంఘీభావం తెలియజేస్తూ ట్రేడ్ యూనియన్లు నిర్వహించే అన్ని నిరసన కార్యక్రమాల్లో పాల్గొంటారని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఎపిడబ్ల్యుజెఎఫ్ సంఘీభావం

కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఈ నెల 9న నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) సంపూర్ణ సంఘీభావం ప్రకటించింది. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతోపాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం ప్రకటించడంతో పాటు భాగస్వాములు కానున్నట్లు ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ వెంకట్రావు, జి ఆంజనేయులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫెడరేషన్ జిల్లా శాఖలు ఈ నెల 9న అన్ని జిల్లా కేంద్రాల్లో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనల్లో పాల్గొనాలని కోరారు.

5.80 కోట్లు @ 2047

- జనాభా పెరుగుదలపై ప్రణాళిక శాఖ అంచనా

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

రాష్ట్ర జనాభా 2047 నాటికి మరో 50 లక్షల వరకు పెరుగుతుందని ప్రణాళిక శాఖ అంచనా వేస్తోంది. ప్రస్తుతం 5.30 కోట్ల వరకు ఉన్న జనాభా వచ్చే 22 ఏళ్ల తరువాత 5.80 కోట్లకు చేరుకుంటుందని పేర్కొంది. ఈ మేరకు ప్రణాళిక శాఖ ఒక నివేదికను రూపొందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అంచనా వేస్తున్న జనాభా వ్యూహం లెక్కలకు, ప్రణాళిక శాఖ అంచనాలకు పొంతన లేకపోవడం అధికారవర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రణాళికశాఖ అంచనాల మేరకు ఏటా 2.27 లక్షల మంది మాత్రమే పెరుగుతారని తేలింది. ఇది వృద్ధిలో ఏడాదికి కేవలం 1.7 శాతం మాత్రమే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇదే సమయంలో జీవించే కాలం కూడా ఇప్పుడు 70.6 ఏళ్లుగా ఉండగా, 2047 నాటికి 85 ఏళ్లకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు.

రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే వారి పట్ల అప్రమత్తం

- ఆర్‌టిజిఎస్ సమీక్షలో సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో



రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడే నేతలు, వ్యక్తుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచించారు. కొందరు తెలివిగా నేరాలు చేసి దాన్ని ప్రభుత్వంపై నెడుతున్నారన్నారు. పోలీసులకు సహకరించని వ్యక్తులు, నేతల కోసం పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ కింద వారి నుంచి డేటాను తీసుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు. సచివాలయంలో సోమవారం ఆర్‌టిజిఎస్‌పై సిఎం సమీక్ష నిర్వహించారు. నేరాల కట్టడికి దర్యాప్తు నిమిత్తం, షాపింగ్ మాల్స్, థియేటర్లు, హోటళ్ల వద్ద ఉండే సిసి కెమెరాల్లోని ఫుటేజీని సేకరించే విషయంలో పబ్లిక్ సేఫ్టీ యాక్ట్‌ను వర్తింపజేయాలన్నారు. ప్రైవేట్ సిసి కెమెరాల ఫుటేజీ వ్యవహారంలోనూ నిబంధనలు మార్చేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సిఎం ఆదేశించారు. టెక్నాలజీతో జీరో క్రైమ్ రేట్ సాధించాలన్నారు. వివిధ ప్రభుత్వ రికార్డుల భద్రతకు బ్లాక్ చైన్ టెక్నాలజీని వినియోగించాలని సూచించారు. నూతన సాంకేతికతను వినియోగించి భద్రంగా ఉండేలా చూడాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సమాచారం డేటా లేక్ ద్వారా సమన్వయం చేసుకోవాలన్నారు. అందిస్తున్న సేవల్ని యూజర్ ఫ్రెండ్లీగా ఉండేలా చూడాలని సిఎం ఆదేశించారు.

పిడుగులు పడే ప్రదేశంలో ముందస్తుగానే సైరన్ హెచ్చరికలు

పిడుగులు పడే ప్రాంతాల్లో ముందస్తు హెచ్చరికల వ్యవస్థ సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని సిఎం చంద్రబాబు తెలిపారు. ముందుగానే ఆయా ప్రాంతాల్లో సైరన్ మోగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భూగర్భ జలాల పర్యవేక్షణకు ఫిజియో మీటర్లు, సెన్సార్లు త్వరితగతిన పునరుద్ధరించాలన్నారు. రిజర్వాయర్లలో ప్రస్తుతం ఉన్న నీరెంత? ఎంతమేర ప్రవాహాలు వస్తున్నాయి? సముద్రంలోకి విడుదల చేస్తున్న నీరెంత వంటి వివరాలు నమోదుచేయాలన్నారు. రిజర్వాయర్లలో వచ్చే ప్రవాహాలకు సంబంధించిన వివరాలను రియల్‌టైమ్‌లో పర్యవేక్షిస్తే వరద నిర్వహణ చేయవచ్చన్నారు. ప్రస్తుతం వస్తున్న ప్రవాహాలతో రాష్ట్రంలోని అన్ని రిజర్వాయర్లను పూర్తి సామర్థ్యంతో నింపుతున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు సముద్ర తీర ప్రాంతాల్లో అలల ఉధృతి, చేపల వేటకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో ఇన్‌కాయిస్ సంస్థ ఇచ్చే వివరాలను మత్స్యకారులకు, తీర ప్రాంతాల్లోని వారికి అందేలా చూడాలన్నారు.

2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రం

2029 నాటికి పేదరిక రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సిఎం పేర్కొన్నారు. అందుకు తగ్గట్టు సంక్షేమ పథకాల రూపకల్పన జరగాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం చివరి వ్యక్తి వరకు చేయూత అందించడమే కూటమి ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. పి-4లో భాగంగా బంగారు కుటుంబం-మార్గదర్శి అనుసంధాన ప్రక్రియ నిరంతరంగా జరగాలన్నారు. ఈ సమీక్షలో సిఎస్ విజయానంద్, ఐటిశాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలి

గుంటూరు, కర్నూలు జిల్లాల్లో నిరసనలు

గుంటూరు జిల్లా మంగళగిరిలోని ఎడిఇ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న విద్యుత్ వినియోగదారులు

ప్రజాశక్తి-యంత్రాంగం

నివాస గృహాల్లో మోసపూరితంగా ఆదాని స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం గుంటూరు, కర్నూలు జిల్లాల్లో ధర్నా నిర్వహించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను తక్షణమే ఆపాలని, ట్రూ అప్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రులోని టిడ్కో సముదాయంలోని విద్యుత్ వినియోగదారులు విద్యుత్ ఎడిఇ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం స్మార్ట్ మీటర్లను తొలగించాలని కోరుతూ విద్యుత్ ఎఇకి అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రాజధాని కమిటీ నాయకులు ఎం భాగ్యరాజు, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, సిపిఎం మంగళగిరి పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు ఎం బాలాజీ మాట్లాడుతూ.. ఆదాని విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించడం వలన విద్యుత్ వినియోగదారులపై వేల రూపాయల భారం పడుతుందన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించడాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే మరో విద్యుత్ ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. నాగులపాడు, పెదనందిపాడు, వరగాని గ్రామాల్లో స్మార్ట్ మీటర్ల వల్ల కలిగే నష్టాల గురించి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఇళ్లకు కరెంటు స్మార్ట్ మీటర్లను బిగించడానికి వస్తే అడ్డుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాశం రామారావు పిలుపునిచ్చారు. కర్నూలులోని ముజఫర్ నగర్, ఇందిరాగాంధీ నగర్‌లో ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. స్మార్ట్ మీటర్ల బిగింపును అడ్డుకోవాలని కోరారు.

9,718.84 ఎకరాల్లో ఓర్వకల్ నోడ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

హైదరాబాద్, బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ (హెచ్‌బిఐసి)లో భాగంగా ఓర్వకల్ నోడ్‌కు 9,718.84 ఎకరాల్లో ఫైనల్ మాస్టర్ ప్లాన్‌కు ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు పరిశ్రమలశాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. మొదటి దశలో 2,621.15 ఎకరాలు అవసరమని పేర్కొన్నారు. ఈ మొత్తంలో పరిశ్రమలకు 1,423.73 ఎకరాలు, రవాణాకు 216.6 ఎకరాలు, నివాస ప్రాంతానికి 41.98 ఎకరాలు, కమర్షియల్ ఏరియాకు 17.56 ఎకరాలు, పబ్లిక్, సెమీ పబ్లిక్ ఏరియాకు 64.49 ఎకరాలు, ప్రజా వినియోగానికి 217.35, రోడ్లకు 276.40 ఎకరాలు, రిక్రియేషనల్ ఏరియాగా 363.04 ఎకరాలు ప్రతిపాదించారు.

రెండో దశలో 7,097.68 ఎకరాలు అవసరమని తెలిపారు. ఈ మొత్తంలో పరిశ్రమల ఏర్పాటుకు 3,593.59 ఎకరాలు, రవాణాకు 258.17 ఎకరాలు, నివాస ప్రాంతానికి రూ.294.38 ఎకరాలు, కమర్షియల్ ఏరియాకు 188.86 ఎకరాలు, పబ్లిక్, సెమీ పబ్లిక్ ఏరియాకు 136.32 ఎకరాలు, ప్రజా వినియోగానికి 239.35, రోడ్లకు 621.64 ఎకరాలు, రిక్రియేషనల్ ఏరియాగా 849.56 ఎకరాలు, పచ్చదనం కోసం 510.18 ఎకరాలు, వాటర్ బాడీలకు 405.63 ఎకరాలను ప్రతిపాదించారు.

7,500 రెగ్యులర్ పోస్టుల భర్తీకి చర్యలు

- ఆర్‌టిసి ఛైర్మన్‌కు ఎస్‌డబ్ల్యుఎఫ్ వినతి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న 7,500 రెగ్యులర్ పోస్టుల ఖాళీలకు సంబంధించిన ఫైళ్లను వెంటనే ఆమోదించాలని ప్రభుత్వానికి ఎస్‌డబ్ల్యుఎఫ్ విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఎపిఎస్‌ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్‌కె జిలానీ బాషా, అధ్యక్షులు సిహెచ్ సుందరరావు, ప్రధాన కార్యదర్శి అయ్యప్పరెడ్డి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని పేర్కొన్నారు. పని గంటలు 8 నుంచి 10 గంటలకు పెంచే ప్రతిపాదనలను ఆర్‌టిసి అమలు చేయొద్దని, మహిళల రాత్రి షిఫ్ట్ డ్యూటీల ప్రతిపాదన విరమించాలన్నారు. ఏళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లు త్వరగా ఇవ్వాలని, ప్రమోషన్ల కోసం ప్రభుత్వం వద్ద ఉన్న ఫైళ్లను ఆమోదించాలని కోరారు. రిటైర్డు ఉద్యోగులకు సంబంధించిన బస్సు పాస్‌ను సూపర్ లగ్జరీ సర్వీసులకు కూడా వర్తింపజేయాలన్నారు. 90 శాతం వరకు ఉద్యోగ కార్మికులు ఇపిఎఫ్ పెన్షన్ పథకంలో ఉన్నారని, వీరందరికీ ఆర్‌టిసిలో ఉన్న గత సౌకర్యాలన్నింటినీ కొనసాగించేలా నిర్దిష్టమైన ఆదేశాలివ్వాలన్నారు. ఆగస్టు 15 నుంచి ప్రవేశపెట్టనున్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం గురించి వివిధ అసోసియేషన్లు, సంఘాలతో చర్చించేందుకు ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బస్సుల పేరుతో ఆర్‌టిసిని ప్రైవేటీకరణ చర్యలు రాష్ట్ర ప్రయోజనాలకు మంచివి కావన్నారు. విద్యుత్ బస్సుల్లో డ్రైవర్లు, కండక్టర్లు ఆర్‌టిసి ఉద్యోగులే ఉండేలా చర్యలు తీసుకోవాలని, త్వరలో జరగనున్న బోర్డు సమావేశంలో తాము ప్రతిపాదించిన అంశాలను చర్చించాలన్నారు.

పాఠశాలల విలీనంతో.. చదువుకు దూరమవుతున్న దళిత బిడ్డలు

- కలెక్టరేట్ వద్ద వ్యకాస, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

నూతన విద్యా విధానంలో భాగంగా పాఠశాలలను విలీనం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బండి వీరాస్వామి మాట్లాడారు. పాఠశాలల విలీనం కారణంగా దూరపు స్కూళ్లకు వెళ్లలేక, ప్రయివేటు విద్య కొనలేక దళిత బిడ్డలు చదువుకు దూరం అవ్వాల్సిన పరిస్థితి దాపురిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడల్ స్కూల్స్ పేరుతో నాణ్యమైన విద్యను అందిస్తామని చెబుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ పాటికే ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను మూత వేయడానికి నిర్ణయం తీసుకోవడం ఆందోళనకరమని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 12 వేల పాఠశాలలు మూత పడుతున్నాయన్నారు. ప్రతి మండలంలో పది నుంచి 15 స్కూళ్లు మూతపడుతున్నట్లు పేర్కొన్నారు. అందులో అత్యధిక శాతం దళితులు, బలహీనవర్గాల పేదలు నివసిస్తున్న ప్రాంతంలోని స్కూళ్లేనని అన్నారు. పాఠశాల విద్య విషయంలో గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే నేటి టిడిపి కూటమి ప్రభుత్వమూ కొనసాగిస్తోందన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి రఘురాం, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి మాట్లాడారు. ధర్నా అనంతరం ఇన్‌ఛార్జ్ కలెక్టర్ గోపాలకృష్ణకు వినతిపత్రం ఇచ్చారు. ఆయన సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

మామిడి రైతులను ఆదుకునేందుకు నిర్దిష్ట చర్యలు

- ముఖ్యమంత్రికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు లేఖ

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

మామిడి రైతులను సంక్షోభం నుండి ఆదుకునేందుకు నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు సోమవారం ఆయన లేఖ రాశారు. రాష్ట్రంలో మామిడి పంటకు ప్రధాన కేంద్రం ఉమ్మడి చిత్తూరు జిల్లా అని అక్కడ లక్ష ఎకరాల వరకూ రైతులు తోతాపురి రకం సాగు చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి తోతాపురి (బెంగళూరు) రకం మామిడి పండిస్తున్న రైతులు గత నాలుగేళ్లుగా నష్టాల్లో ఉన్నారని, ఈ సంవత్సరం మామిడి పంట దిగుబడి ఆశాజనకంగా ఉందని తెలిపారు. మామిడి ఉత్పత్తి పెరగడంతో కొనుగోలు ధర కిలో రూ.2, రూ.3కే పరిమితం చేసి మామిడి గుజ్జు పరిశ్రమల యజమానులు సిండికేట్‌గా ఏర్పడి మామిడి రైతులను దోపిడీ చేసేందుకు పూనుకున్నారని తెలిపారు. మామిడి రైతులకు కిలో రూ.12 చొప్పున ధర ఇవ్వాలని, అందులో రూ.4 రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా ఇస్తుందని, మిగతా మొత్తం కిలో రూ.8 గుజ్జు పరిశ్రమ యజమానులు అందించాలని ప్రభుత్వం నుండి ఇచ్చిన ఆదేశాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. సిండికేటై రూ.4కు మించి కొనకుండా రైతులను నిలువునా ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమల గుత్తాధిపత్యం నుండి రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం మార్కెటింగ్ ఏజెన్సీల ద్వారా ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని కొనుగోలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. కర్ణాటక రాష్ట్రం కేంద్రం నుండి మార్కెట్ ఇంటర్వెన్షన్ పథకం కింద కిలో రూ.16 చొప్పున 2.50 లక్షల టన్నులు కొనుగోలు చేసేందుకు ఒప్పించిందని, కేంద్రంలో ఉన్న పలుకుబడిని ఉపయోగించి కిలో రూ.16తో కొనుగోలు చేసేందుకు కనీసం రూ.500 కోట్లు నిధులు రాబట్టి కర్ణాటకలో మాదిరి రైతులను ఆదుకోవాలని చంద్రబాబును కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ మొత్తాన్ని పరిశ్రమల ఖాతాల్లో కాకుండా నేరుగా రైతులకు ప్రత్యక్షంగా అందేలా చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

ప్రజాదర్బార్‌లో మహిళల సమస్యలు వింటున్న జగన్

సమస్యలపై పోరాడుదాం

- మంచి రోజులు రానున్నాయి
- ప్రజాదర్బార్‌లో మాజీ సిఎం జగన్

ప్రజాశక్తి-పులివెందుల టౌన్ (వైఎస్‌ఆర్ జిల్లా)

'మంచి రోజులు రానున్నాయి ఓపికతో ఉండాలి.. సమస్యలపై పోరాడుదాం' అని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన బెంగళూరు నుంచి వైఎస్‌ఆర్ జిల్లా భాకరాపురానికి హెలికాప్టర్‌లో వచ్చారు. అక్కడి నుంచి పులివెందులలోని వైసిపి క్యాంప్ కార్యాలయానికి చేరుకొని అక్కడ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌ను కలిసేందుకు నియోజకవర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. పలువురు వారి సమస్యలను విన్నవించుకున్నారు. ఇటీవల వైసిపి నాయకులపై అక్రమ కేసులు పెట్టిన విషయాన్ని నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై జగన్ స్పందిస్తూ.. 'ధైర్యంగా ఉండండి.. వచ్చేది మన ప్రభుత్వమే.. మీకు ఎప్పుడు అండగా ఉంటాను' అని భరోసా ఇచ్చారు. సంక్షేమ పథకాలలో కోతలు విధిస్తున్నారని, అర్హత ఉన్నా పథకాలు అందడంలేదని తెలిపారు. దీనిపై న్యాయ పోరాటం చేసి ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎంపి వైఎస్.అవినాష్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా, కడప నగర మేయర్ సురేష్‌బాబు, శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, తదితరులు పాల్గొన్నారు. సోమవారం రాత్రి జగన్ ఇక్కడే బస చేశారు. మంగళవారం ఉదయం వేంపల్లి మండలంలోని ఇడుపులపాయ వ్యవసాయ క్షేత్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 76వ జయంతి వేడుకల్లో పాల్గొంటారు. తిరిగి పులివెందుల క్యాంప్ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించనున్నారు.

కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న జి.రామకృష్ణ

ఐరన్ ఓర్ లీజు రద్దు చేయాలి

- రైతుల ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లా వెల్దుర్తి మండలం పుల్లగుమ్మి గ్రామంలో ఐరన్ ఓర్ లీజును తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట బాధిత రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఎపి రైతు సంఘం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. ధర్నానుద్దేశించి ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ.. పుల్లగుమ్మిలో రైతుల భూముల్లో దౌర్జన్యంగా లారీలను తిప్పుతూ నష్టం చేస్తున్న ఐరన్ ఓర్ లీజుదారుడు సీతారామయ్యపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పచ్చని పొలాల్లో మైనింగ్‌కు అనుమతి ఇచ్చేటప్పుడు అక్కడున్న పరిస్థితులను అధికారులు పరిశీలించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఐరన్ ఓర్ గనిని లీజుకు తీసుకొని సీతారామయ్య పనులు ప్రారంభించారని, గని వద్దకు పెద్ద పెద్ద టిప్పర్లు పంట భూముల్లో నుంచి వెళుతుండడంతో పంటలన్నీ దెబ్బతిని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కలెక్టర్ చర్యలు తీసుకొని సీతారామయ్యకు కేటాయించిన ఐరన్ ఓర్ గనుల లీజును రద్దు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ధర్నా అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

3 నెలల్లో ప్రమోషన్ ప్రక్రియ పూర్తి

- హైకోర్టుకు ప్రభుత్వం హామీ

ప్రజాశక్తి-అమరావతి

ప్రమోషన్ల ప్రక్రియపై తగిన నిర్ణయం తీసుకుంటామని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ విషయంలో సానుకూల నిర్ణయమే తీసుకుంటామని ప్రకటించింది. ఈ హామీని జస్టిస్ రావు రఘునందన్‌రావు, జస్టిస్ జగడం సుమతితో కూడిన ధర్మాసనం రికార్డుల్లో నమోదు చేసింది. విచారణను సెప్టెంబర్ ఒకటికి వాయిదా వేసింది. ప్రమోషన్స్‌లో తమకు అన్యాయం జరిగిందని పేర్కొంటూ పలువురు ఉద్యోగులు ఉమ్మడి హైకోర్టులో వేసిన వ్యాజ్యాలు సోమవారం మరోసారి విచారణకు వచ్చాయి. అన్నీ వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించిందీ లేనిదీ పరిగణనలోకి తీసుకోకుండా ప్రమోషన్స్‌లో రిజర్వేషన్లు అమలు చేశారని ఆక్షేపించింది. ప్రమోషన్లలో ప్రతి ఉద్యోగి వారీ సమీక్ష జరగాలని 2018లో తీర్పునిచ్చింది. ఈ తీర్పును అమలు చేయలేదని పేర్కొంటూ ది సెక్రటేరియట్ బిసి అండ్ ఒసి ఎంప్లాయీస్ అసోసియేషన్ ఇతరులు వేర్వేరుగా వ్యాజ్యాలు దాఖలు చేశాయి. గత మార్చిలో విచారణ జరిపిన డివిజన్ బెంచ్ మూడు నెలల్లో ప్రమోషన్ల ప్రక్రియను పూర్తి చేయాలంది. సోమవారం మరోసారి విచారణకు రాగానే అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదిస్తూ, ప్రమోషన్ల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, సానుకూల నిర్ణయం తీసుకుంటామని, అయితే కొంత గడువు కావాలని కోరారు. మూడు నెలల్లో తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. విచారణను సెప్టెంబర్ ఒకటికి వాయిదా వేసింది.

పిటిషన్ వాపస్ తీసుకున్న చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

మద్యం అక్రమాలపై మంగళగిరి సిఐడి పోలీసులు పెట్టిన కేసును కొట్టేయాలని కోరుతూ వేసిన పిటిషన్‌ను తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ (తుడా) మాజీ ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఉపసంహరించుకున్నారు. మళ్లీ పిటిషన్ వేసేందుకు అనుమతినివ్వాలని కోరగా, అందుకు జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి అనుమతినిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మద్యం కేసులో నిందితుడిగా చేర్చిన సిట్, దర్యాప్తు సమయంలో సాక్షిగా హాజరుకావాలని నోటీసులిచ్చిందని పిటిషనర్ తరపున న్యాయవాది పేర్కొన్నారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసినందున క్వాష్ పిటిషన్‌ను వాపస్ తీసుకుంటున్నట్లు చెప్పారు.

మంత్రి డోలాకు ఊరట

దిష్టి బొమ్మ దహనం కేసులో సింగరాయకొండ పోలీసులు పెట్టిన కేసులో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామిపై 8 వారాలపాటు తదుపరి చర్యలను హైకోర్టు నిలిపేసింది. ఫిర్యాదుదారుకు నోటీసులు జారీ చేసి, విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి ఆదేశాలు జారీ చేశారు. 2021లో నాటి సిఎం జగన్ దిష్టిబొమ్మ దహనం చేశారంటూ బాలవీరాంజనేయ స్వామి, ఇతరులపై సింగరాయకొండ పోలీసులు కేసు పెట్టారు. ఇది కందుకూరు అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాజ్ మెజిస్ట్రేట్ కోర్టు విచారణలో ఉంది. కింది కోర్టులో పోలీసులు వేసిన చార్జిషీట్‌ను కొట్టేయాలని, ఈలోగా తదుపరి చర్యలు నిలిపివేయాలని కోరుతూ మంత్రి స్వామి పిటిషన్ వేశారు. ఈ కేసులో 48 మంది నిందితులు ఉన్నారని, ఇది ఏడేళ్లలోపు శిక్ష పడే కేసని పిటిషనర్ వాదించారు.

గ్రూప్-1 కేసులో మధుకు బెయిల్

ఎపిపిఎస్‌సి గ్రూప్-1 పేపర్ల మూల్యాంకనంలో అక్రమాలు, అవకతవకలు జరిగాయని పేర్కొంటూ విజయవాడ సూర్యారావుపేట పోలీసులు పెట్టిన కేసులో నిందితుడైన క్యామ్సైన్ కంపెనీ డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్‌కు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. 'రూ.25 వేలతో రెండు పూచీకత్తులు సమర్పించాలి. చార్జిషీట్ వేసే దాకా ప్రతి ఆదివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంటలోపు దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలి. సాక్షులను ప్రభావితం చేయకూడదు' అని జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి షరతులు విధిస్తూ తీర్పు చెప్పారు. మూల్యాంకనం కోసం ఎపిపిఎస్‌సితో క్యామ్సైన్ అగ్రిమెంట్ చేసుకుందని, మూల్యాంకనం ఎలా చేయాలనేది పిటిషనర్‌కు సంబంధం లేదని, పిటిషనర్‌ను పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారణ పూర్తి చేసినందున బెయిల్ మంజూరు చేస్తున్నట్లు న్యాయమూర్తి తన తీర్పులో పేర్కొన్నారు.

విఆర్ పాఠశాల మార్పుపై 'ఆనం' ఆగ్రహం

- సభా వేదికపైనే మంత్రి నారాయణకు చురకలు

ప్రజాశక్తి- నెల్లూరు ప్రతినిధి

విఆర్ పాఠశాల పేరు మార్పుపై మంత్రి లోకేష్ సమక్షంలో బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఆనం రామనారాయణరెడ్డి

విఆర్ పాఠశాల పేరు మార్పుపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి కోపం వచ్చింది. మంత్రి లోకేష్ సమక్షంలో సభలో బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. విఆర్ పాఠశాలను సిఎస్ఆర్ ఫండ్ రూ.15 కోట్లతో అభివృద్ధి చేశారు. దీనిని సోమవారం మంత్రి నారా లోకేష్ ప్రారంభించారు. ఇప్పుడు ఈ పాఠశాలకు విఆర్ మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల అని నామకరణ చేశారు. దీంతో, మంత్రికి కోపం వచ్చింది. పాఠశాల ప్రారంభోత్సవానికి వెళ్లకుండా సభ వేదిక ప్రాంతంలోనే ఉండిపోయారు. సభలో మాట్లాడాలని ఆయనను కోరడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మా కుటుంబం చేతిలో 45 సంవత్సరాల నుంచి విఆర్ విద్యాసంస్థలు ఉన్నాయి. గత ప్రభుత్వం నన్ను ఎన్నో ఇబ్బందులు పెట్టింది. ఇప్పుడు కొందరు దీన్ని వ్యక్తిగతంగా చూస్తున్నారు' అని ఆనం ఆవేదన వ్యక్తం చేశారు. సిఎస్ఆర్ ఫండ్‌తో అభివృద్ధి చేశారని, మధ్యలో మున్సిపల్ కార్పొరేషన్ ఎక్కడ నుంచి వచ్చిందని, ఎంత నిధులు ఖర్చుపెడితే వారు పేరు పెట్టారని సభ వేదికపై బహిరంగంగా లోకేష్ సమక్షంలోనే ప్రశ్నించారు. దీంతో, ఒక్కసారిగా లోకేష్‌తోపాటు అక్కడున్నవారు అవాక్కయ్యారు. 'తాము సాధారణ కుటుంబం నుంచి వచ్చి రాజకీయాలు చేస్తున్నాం. కార్పొరేట్ సంస్థ యజమానిగా ఉండి నారాయణ రాజకీయాల్లోకి వచ్చారు. ఆయన నగరంలోని కొన్ని పాఠశాలలను తీసుకొని అభివృద్ధి చేయాలి. అధికారం ఉందని ఏదిపడితే అది చేయకూడదు' అంటూ చురకలంటించారు. ఈ సమయంలో నారాయణ మౌనంగా ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ఇద్దరి మంత్రుల మధ్య విభేదాలకు ఈ పాఠశాల వ్యవహారమే కారణమై ఉంటుందని అక్కడికి వచ్చిన వారిలో చర్చ నడిచింది. సభ అనంతరం జిల్లాకు చెందిన మంత్రులు ఎవరి దారిన వారు వెళ్లిపోయారు. ఆ తర్వాత జరిగిన ఉత్తమ కార్యకర్తలు, కార్యకర్తల సమావేశంలో మంత్రి ఆనం పాల్గొనలేదు. కాగా, విఆర్ ట్రస్టును గత వైసిపి ప్రభుత్వం రద్దు చేసింది. రాజకీయ కక్షసాధింపులో భాగంగానే ఈ విధంగా చేసిందని అప్పట్లో ఆనం విమర్శించారు.

చేనేత, జౌళిశాఖలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- కమిషనర్ రేఖారాణి

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జాతీయ చేనేత అభివృద్ధి పథకంలో భాగంగా చిన్న క్లస్టర్ల అభివృద్ధికి క్లస్టర్ అభివృద్ధి కార్యనిర్వాహకులు (సిడిఇ), టెక్స్‌టైల్ డిజైనర్స్ (టిడి) కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళిశాఖ కమిషనర్ జి రేఖారాణి తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యనిర్వాహకులు పోస్టులు 5, టెక్స్‌టైల్ డిజైనర్ పోస్టులు 5 భర్తీ చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్లస్టర్ అభివృద్ధి కార్యనిర్వాహకుల పోస్టులకు హ్యాండ్లూమ్ టెక్నాలజీ లేక టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిగ్రీ, డిప్లమోలతోపాటు రెండేళ్ల అనుభవం కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఎంఎస్ వర్డ్, ఎక్స్‌ఎల్ పవర్‌పాయింట్, రికార్డులు, ఖాతా పుస్తకాల నిర్వహణలో పరిజ్ఞానం కలిగి ఉండాలని తెలిపారు. టెక్స్‌టైల్ డిజైనర్ పోస్టుకు డిజైన్లు రూపొందించే నైపుణ్యం కలిగి నిఫ్ట్, ఎన్ఐడి లేక ఏదైనా ప్రఖ్యాత సంస్థ నుంచి ఉత్తీర్ణులై ఉండాలన్నారు. చేనేత విభాగంలో రెండేళ్లు పని చేసిన అనుభవం కలిగి ఉండాలని తెలిపారు. ఈ పోస్టులకు అర్హత, అనుభవం, వయసు, నివాసం మొదలైన అంశాల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. దరఖాస్తుదారులు తమ ధ్రువీకరణ పత్రాలతోపాటు బయోడేటా ప్రకటన వెలువడిన 21 రోజులలోపు మంగళగిరిలోని ఆటోనగర్‌లో ఉన్న చేనేత, జౌళిశాఖ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఇతర వివరాలకు http://www.handlooms.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చని తెలిపారు.

తగ్గిన గోదావరి నీటిమట్టం

ప్రజాశకి - పోలవరం, విఆర్ పురం

పోలవరంలో గోదావరి నీటిమట్టం సోమవారం నాటికి స్వల్పంగా తగ్గింది. గోదావరి ఉపనది శబరి, సీలేరు నదుల జలాలు గోదావరిలో కలుస్తుండడంతో గోదావరి ఎరుపు రంగులోకి మారింది. మహారాష్ట్ర నాసిక్ జిల్లాలో, దిగువ రాష్ట్రాల్లో గత మూడ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ప్రవర, మంజీర, వార్ధా, వైనంగ, ప్రాణహిత, శబరి, సీలేరు వంటి ఉపనదుల జలాలు గోదావరిలో కలుస్తున్నాయి. ఈ ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో గోదావరి నీటిమట్టం పెరిగే అవకాశాలున్నాయని సిడబ్ల్యుసి, జలవనరుల శాఖాధికారులు తెలిపారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 18.20 అడుగులకు చేరుకుంది. పోలవరం ప్రాజెక్టు స్పిల్ వేలోకి చేరుకున్న 1,95,294 క్యూసెక్కుల అదనపు జలాలను అధికారులు దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టు స్పిల్ వే ఎగువన 27.990 మీటర్లు, దిగువన 18.450 మీటర్లు, ఎగువ కాఫర్ డ్యామ్‌కు ఎగువన 28.150 మీటర్లు, దిగువ కాఫర్ డ్యామ్‌కు దిగువన 17.450 మీటర్లు, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల మధ్య 16.040 మీటర్ల నీటిమట్టం నమోదైంది. స్పిల్‌వేలోకి వస్తున్న అదనపు జలాలను ఎప్పటికప్పుడు 48 గేట్ల ద్వారా దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ప్రాజెక్ట్ దిగువన 6.30 మీటర్లు నమోదైందని, ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం నిలకడగా ఉందని సిడబ్ల్యుసి అధికారులు తెలిపారు.

భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం సోమవారానికి స్వల్పంగా తగ్గి 18.4 అడుగుల వద్ద ఉంది. పై నుంచి వస్తున్న వరద కాస్త తగ్గుముఖం పట్టింది. శబరి నదిలో వాగుల నీరు కలుస్తుండటంతో కాస్త ప్రవాహం పెరిగింది. రానున్న రెండ్రోజుల్లో ఎగువ ప్రాంతంలో భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ అధికారులు చెబుతుండడంతో గోదావరి మళ్లీ పెరుగుతుందేమోనన్న ఆందోళన పోలవరం నిర్వాసితుల్లో ఉంది.

క్రీడాభివృద్ధికి సహకరించాలి

- నాట్స్ సంబరాల్లో శాప్ ఛైర్మన్ రవి నాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సహకరించాలని శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కోరారు. అమెరికాలోని ఫ్లోరిడాలో ఉత్తర అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఆధ్వర్యాన జరుగుతున్న తెలుగు సంబరాల్లో రవినాయుడు పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నుంచి అంతర్జాతీయ క్రీడాకారులను తయారుచేయడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వివరించారు. ఇప్పటికే బెస్ట్ స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చామన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా కింద మూడు శాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. రాష్ట్రాభివృద్ధిలోనూ, విపత్తుల నేపథ్యంలోనూ నాట్స్ తరపున ఎన్ఆర్ఐలు అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు. సిఎం చంద్రబాబు పిలుపు మేరకు పి-4 విధానం ద్వారా రాష్ట్రం లో క్రీడలను దత్తత తీసుకుని క్రీడాకారులను ప్రోత్సహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో నాట్స్ కన్వీనర్ గుత్తికొండ శ్రీనివాస్, డైరెక్టర్లు మల్లాది శ్రీనివాస్, అచ్చిరెడ్డి, అరికట్ల ప్రసాద్, నాట్స్ అధ్యక్షులు ఎం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు ఇవ్వాలి

- పోలవరం నిర్వాసితుల ర్యాలీ, ధర్నా

ర్యాలీ నిర్వహిస్తున్న పోలవరం నిర్వాసితులు

ప్రజాశక్తి - విఆర్.పురం (అల్లూరి జిల్లా)

తమ సమస్యలు పరిష్కరించాలంటూ పోలవరం నిర్వాసితులు సిపిఎం, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యాన అల్లూరి జిల్లా విఆర్.పురం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత ర్యాలీ చేశారు. ముంపుతో సంబంధం లేకుండా సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇవ్వాలని, అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేయాలని, కటాఫ్ డేట్‌తో సంబంధం లేకుండా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాసం కల్పించాలని నినదించారు. రేఖపల్లి, అన్నవరం, ఉమ్మడివరం, గుర్రంపేట, నూతిగూడెం, చిన్నమట్టపల్లి, సున్నంవారిగూడెం, మొద్దులగూడెం, జల్లివారిగూడెం, రెడ్డిగుంపు గ్రామాలను ముంపు జాబితాలో చేర్చి సర్వే చేయాలని డిమాండ్ చేశారు. 41.15 కాంటూరు పరిధిలోని గ్రామాలకు కేటాయించినటువంటి భైరవపట్నం, కన్నాయిగూడెం, రాంగోపాల్ పురం, తాడువాయి, విస్సాపురం, రామన్న గూడెం పునరావాస కాలనీల్లో నేటికీ అన్ని సౌకర్యాలూ కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్లు, డ్రెయినేజీ, మంచినీటి సౌకర్యం కల్పించడంతోపాటు మిగిలిపోయిన ఇళ్లను నిర్మించేందుకు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు, ఎంపిపి కారం లక్ష్మి, ఎంపిటిసి సభ్యులు పూనం ప్రదీప్ కుమార్, మండల కమిటీ సభ్యులు పోడియం శ్రీరామమూర్తి, వడ్లది రమేష్, గుండుపూడి లక్ష్మణరావు, కమ్మసిచ్చు సత్యనారాయణ, పులి బుజ్జి, కారం సత్తిబాబు, తోడం రాజు, సీరపు తాతబాబు, గొర్రె రాజు, కారం సుందరయ్య, సారా పాండురాజ్, సూరిబాబు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు పాల్గొన్నారు.

బిజెపి నేతలకు ఆదాయ వనరుగా ఎన్‌పిఎలు

చింతామోహన్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

కేంద్రంలోని బిజెపి నాయకులకు ఎన్‌పిఎ అసెట్స్ ఆదాయ వనరుగా మారాయని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తిరుపతి మాజీ ఎంపి చింతామోహన్ ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఏ రాష్ట్రంలో ఎంత ఎన్‌పిఎలు రద్దయ్యాయి? అందులో ఎపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడులో ఎంత అనే లెక్కలు ప్రజలకు చెప్పాలని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిమాండ్ చేశారు. విజయవాడ గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. క్రూడాయిల్ రష్యా నుంచి 60 శాతం సబ్సిడీతో దేశానికి వస్తున్నా పెట్రోల్ బంకుల్లో లీటరు రూ.100 తగ్గడం లేదన్నారు. ఈ సబ్సిడీ మొత్తం ఎక్కడికి పోతుందో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేయాలన్నారు. ఉపాధిహామీ చట్టం కమ్యూనిస్టుల ప్రతిపాదనతో యుపిఎ ఛైర్మన్ సోనియా గాంధీ చొరవతో వచ్చిందన్నారు. ఈ చట్టాన్ని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లకు 3 నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదన్నారు. రాష్ట్రంలో 35 వేల పాఠశాలలను కూటమి ప్రభుత్వం 10 వేలకు తగ్గించాలని చూస్తోందన్నారు. విజయవాడలో అంతర్జాతీయ విమానాశ్రయం ఉండగా, 30 కిలోమీటర్ల దూరంలో అమరావతిలో మరో అంతర్జాతీయ విమానాశ్రయం ఎందుకు అని ప్రశ్నించారు.

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ జంజనం విద్యానాథ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 71/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న **శ్రీ జంజనం విద్యానాథ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **02.07.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ జంజనం విద్యానాథ్ యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేదీ: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీ జంజనం విద్యానాథ్ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	**శ్రీ జంజనం విద్యానాథ్**
2.	దివాలాదారు చిరునామా	డి.నెం. 17-7-5, సాయి గార్డెన్స్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్-500035**మరియు** డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	02.07.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnictobacco@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025 వరకు చెల్లుతుంది**

కూలిపోయిన కల్వర్టు

కూలిన రహదారి కల్వర్టు

- మూడు మండలాలకు నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి- రేగిడి (విజయనగరం)

విజయనగరం జిల్లా రేగిడి మండలంలోని ఖండ్యాం- కొండగూడెం గ్రామాల సమీపంలో సాయన్నవాగు రహదారిపై కల్వర్టు సోమవారం వేకువ జమున కూలిపోయింది. దీంతో మూడు మండలాల రాకపోకలకు అంతరాయం కలిగింది. గత ఏడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శిథిలమైన కల్వర్టు ఒక్కసారిగా నేలమట్టమయింది. దీంతో రేగిడి, సంతకవిటి, బూర్జ మండలాలతో పాటు 80 గ్రామాలకు సంబంధించి వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఫలితంగా వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఖండ్యాంలోని నాగావళి నది నుంచి అక్రమంగా ట్రాక్టర్లు, లారీలతో అధిక లోడులతో ఇసుక తరలించడం వల్ల కల్వర్టు శిథిలమై కూలిపోయిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూలిన సమయంలో ఎటువంటి వాహనాలూ రాకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. శిథిలమైన కల్వర్టును ఆర్ అండ్ బి అధికారులు గతంలో పర్యవేక్షణ చేసి ఉంటే ఇలా పూర్తిగా నేలమట్టం అయ్యేది కాదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు, ఆర్అండ్‌బి అధికారులు స్పందించి తక్షణమే రహదారి కల్వర్టు నిర్మించాలని వారు కోరారు.

4 పంటలకు సమస్యలు

- ధరల విషయంలో ఇబ్బందులు
- వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

తాము అధికారంలోకి వచ్చిన తరువాత నాలుగు పంటలకు సమస్యలు ఉత్పన్నమయ్యాయని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సోమవారం నాడిక్కడ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత మిర్చి, మామిడి, కోకో, నల్లబల్లి పంట సమస్యలు వచ్చాయని అన్నారు. 'కొన్ని సమస్యలు ఉన్నాయి. ఈ ఏడాది పంట దిగుబడి విపరీతంగా ఉంది. ధరల విషయంలో కొన్ని ఇబ్బందులు వచ్చాయి. మిర్చి రైతులు పెట్టుబడి పెట్టి నష్టపోయారు. కోకో పంట విషయంలో ప్రభుత్వం ఎప్పుడూ జోక్యం చేసుకోలేదు. రాష్ట్ర చరిత్రలో కోకో పంటకు నష్టం వచ్చిందని ఎప్పుడూ వినలేదు. ప్రభుత్వం ఎంతవరకు సహాయం చేయాలో అంతవరకు చొరవ చూపిస్తున్నాం. కేజీకి రూ.5 తక్కువ కాకుండా కోకో రైతులకు రూ.14 కోట్లు ప్రభుత్వం ఇచ్చింది. ప్రకాశం జిల్లాలో నల్లబల్లి పంటకు సిఎం చొరవ తీసుకొని అవసరమైతే మనమే కొనాలని చెప్పారు. రూ.350 కోట్లు కేటాయించి మార్క్‌ఫెడ్ ద్వారా రూ.12 వేలకు తగ్గకుండా పొగాకు రైతులను ఆదుకున్నాం. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేకపోతే సకాలంలో స్పందించాం. మామిడి పంట ఈ ఏడాది 6.5 లక్షల మెట్రిక్ టన్నులు వచ్చింది. గత పంట కొన్న పరిశ్రమలు ఇప్పుడు కొత్త పంట కొనలేదు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు స్పందించలేదు' అని పేర్కొన్నారు. మళ్ళీ ఓదార్పు యాత్రలని రాష్ట్రంలోని శాంతి భద్రతల సమస్యలు తేవాలని చూస్తున్నారని విమర్శించారు. వైసిపి అధినేత వైఎస్ జగన్ బంగారుపాలెం వ్యవసాయ మార్కెట్‌కు వెళ్తామంటున్నారని, అక్కడికి వెళ్లి ఏం చేస్తారని ప్రశ్నించారు. మార్కెట్‌లో జగన్‌ను రైతులు నిలదీయాలని పిలుపునిచ్చారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, పశుసంవర్ధకశాఖ మంత్రి లాలన్ సింగ్‌ను కలుస్తానని తెలిపారు.

నిండుకుండలా 'శ్రీశైలం'

- నేడు గేట్లు ఎత్తనున్న సిఎం చంద్రబాబు

ప్రజాశక్తి- శ్రీశైలం ప్రాజెక్టు

శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుండి కర్ణాటక, మహారాష్ట్ర పరిధిలోని ఆల్మట్టి, నారాయణపూర్, జూరాల నుండి భారీగా వరద నీరు చేరుతుండడంతో నిండుకుండలా మారింది. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేయనున్నారు. అందుకు జలవనరుల శాఖ అధికారులు ఏర్పాట్లు చేశారు. భ్రమరాంబిక మల్లికార్జున స్వామిని మంగళవారం ఉదయం దర్శించుకున్న తర్వాత కృష్ణా జలహారతిలో చంద్రబాబు పాల్గొని గేట్లు ఎత్తనున్నారు. అనంతరం సాగునీటి సంఘాలతో సమావేశం కానున్నారు.

సోమవారం సాయంత్రం 6 గంటలకు జూరాల నుండి 1,08,359 క్యూసెక్కులు, సుంకేసుల నుండి 59,310 క్యూసెక్కుల నీరు జలాశయానికి చేరాయి. జలాశయం గరిష్ఠ నీటిమట్టం 885 అడుగులు కాగా, 880.80 అడుగులకు చేరింది. జలాశయ నీటి నిలువ సామర్థ్యం 215.86 అడుగులు కాగా 192.53 టిఎంసిలుగా నమోదైంది. ఎడమ గట్టు భూగర్భ జలవిద్యుత్తు కేంద్రంలో గడచిన 24 గంటలలో 35,029 క్యూసెక్కుల నీటితో 17.546 మిలియన్ యూనిట్ల విద్యుత్తును, కుడిగట్టు జల విద్యుత్ కేంద్రంలో 26,261 క్యూసెక్కుల నీటితో 14.612 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని చేశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు ఆరు వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతానికి మహాత్మా గాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్‌కు నీటి విడుదలను నిలిపివేశారు.

రైతులిచ్చిన భూములపై 'జిందాల్‌కు' హక్కు లేదు

- మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు

ప్రజాశక్తి-శృంగవరపుకోట (విజయనగరం)

నిర్వాసితులనుద్దేశించి మాట్లాడుతున్న కేంద్రప్రభుత్వ మాజీ సలహాదారు మహాదేవ్

జిందాల్ అల్యూమినియం కర్మాగారం కోసం రైతులు భూములిచ్చి 18 ఏళ్లు కావస్తున్నా కర్మాగారం నిర్మించకపోవడంతో జిందాల్ కంపెనీకి ఆ భూములపై హక్కు లేదని సంయుక్త కిసాన్ మోర్చా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ కమిటీ కన్వీనర్, వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు అన్నారు. జిందాల్ కంపెనీకి భూములిచ్చిన తమకు న్యాయం చేయాలంటూ విజయనగరం జిల్లా శృంగవరపుకోట మండలంలోని బొడ్డవర- విజయనగరం జాతీయ రహదారి వద్ద రైతులు చేస్తున్న నిరసన కార్యక్రమానికి సోమవారం ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంబాని, అదాని కోసం పనిచేస్తున్నాయని, రైతులను భయపెట్టి భూములను లాక్కొంటున్నాయని అన్నారు. మీకు అండగా మేము ఉంటామని, పోరాటం సాగించాలని అన్నారు. కేంద్రప్రభుత్వ మాజీ సలహాదారు మహాదేవ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో ఏదైనా పెద్ద కులం ఉందంటే అది భూ నిర్వాసితుల కులమని అన్నారు. కార్పొరేట్ శక్తులకు భూములివ్వడమే పనిగా గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం పనిచేస్తున్నాయని విమర్శించారు. చట్టానికి వ్యతిరేకంగా ఏం చేసినా తమకు సమాచారం ఇస్తే బాధితులకు అండగా ఉంటామని తెలిపారు. భూములు సాధించే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు. లీడర్ పేపర్ అధినేత రమణ మూర్తి మాట్లాడుతూ జిందాల్ భూముల విలువ ఇప్పుడు రూ.3,500 కోట్లు అయిందని అన్నారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజు, రైతు సంఘం నాయకులు చల్లా జగన్, రైతులు పాల్గొన్నారు.

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ అలియాస్ మిందెల వెంకట రమణ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 69/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరులో నివాసం ఉంటున్న **శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ అలియాస్ మిందెల వెంకట రమణ** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **03.07.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ అలియాస్ మిందెల వెంకట రమణ యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేదీ: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ అలియాస్ మిందెల వెంకట రమణ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	**శ్రీమతి తాడిశెట్టి వెంకట రమణ అలియాస్ మిందెల వెంకట రమణ**
2.	దివాలాదారు చిరునామా	7-7-51, 7వ లైన్, కాకుమానువారి తోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 **మరియు** డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	03.07.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnictobacco@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025 వరకు చెల్లుతుంది**

ఆర్కిటెక్చర్ విద్యార్థుల నిరసనకు షర్మిల సంఘీభావం

ప్రజాశక్తి-కడప అర్బన్

కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ వారి అనుమతులు లేకుండా విద్యార్థులను ఎలా తీసుకున్నారని పిసిసి అధ్యక్షులు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. వైఎస్ఆర్ జిల్లా కడపలోని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఎదుట ఆందోళన చేస్తున్న విద్యార్థులకు ఆమె సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అనుమతి లేకపోవడంతో విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా ఉందన్నారు. ఈ పాపం మాజీ ముఖ్యమంత్రి జగన్, కడప ఎంపి అవినాష్‌రెడ్డిదేనని విమర్శించారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఆర్కిటెక్చర్ విద్యార్థుల సమస్యపై దృష్టి పెట్టాలని కోరారు. ఒక్కో విద్యార్థి రూ.15 లక్షల మేర ఖర్చు పెట్టి చదువుతున్నారని తెలిపారు. ఐదేళ్ల ఈ కోర్సు చదివి ఇప్పుడు పూర్తి చేసుకోబోతున్నారన్నారు. కొత్త జీవితాన్ని మొదలు పెట్టాల్సి ఉందని, ఇలాంటి సమయంలో వాలిడేటెడ్ సర్టిఫికెట్ వస్తుందో? లేదో? తెలియక విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

దొంగ నోట్ల ముఠా అరెస్టు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్ (అన్నమయ్య జిల్లా)

దొంగనోట్లు భారీగా ముద్రిస్తూ చెలామణి చేస్తున్న పది మంది దొంగ నోట్ల ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.3,66,500 విలువగల దొంగనోట్లను స్వాధీనం చేసుకోవడంతో పాటు దొంగ నోట్ల తయారీకి ఉపయోగించే యంత్ర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను అన్నమయ్య జిల్లా రాయచోటిలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్‌పి విద్యాసాగర్ నాయుడు సోమవారం మీడియాకు వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. వాల్మీకిపురంలో ఖాలేషా అనే వ్యక్తి గత నెల 26న లక్కీ బ్రాందీ షాపులో రూ.500 నోటుతో మద్యం కొనుగోలు చేశారు. గతంలో ఇలాగే రెండుసార్లు దొంగ నోట్లు రావడంతో లక్కీ బ్రాందీ షాపు మేనేజర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై నిఘా ఉంచిన పోలీసులు బెంగళూరు ప్రధాన రహదారిలోని వాల్మీకిపురం క్రాస్ రోడ్డు వద్ద దొంగనోట్లను మారుస్తూ ప్రజలను మోసం చేస్తున్న పది మంది ముఠా సభ్యులను అరెస్టు చేశారు. కర్ణాటకకు చెందిన రాథోడ్, ఖాలేషా, ముత్తు, హఫీద్, కుమారస్వామి, షఫీ, బాషా, పుర్కాన్, హాషిఫ్, సుహెల్ ముఠాగా ఏర్పడి మదనపల్లిలో దొంగనోట్లను ముద్రించి చలామణి చేస్తున్నారని ఎస్‌పి తెలిపారు. మరో ముగ్గురు ముఠా సభ్యులు పరారీలో ఉన్నారని, వారిని త్వరలోనే పట్టుకుంటామని ఆయన తెలిపారు.

ప్రపంచ క్వాంటం గేట్‌వేగా అమరావతి

- డిక్లరేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం
- 2026 జనవరి నాటికి క్యూ చిప్‌ఇన్ ఏర్పాటు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ప్రపంచ క్వాంటం కేంద్రంగా 2035 నాటికి అమరావతిని రూపొందించాలని, దీనికోసం 2026 జనవరి నాటికి అతిపెద్ద క్వాంటం బెడ్ క్యూ చిప్‌ఇన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం ఇటీవల ప్రకటించిన క్వాంటం డిక్లరేషన్‌కు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనిపై ఐటి శాఖ కార్యదర్శి కాటంనేని భాస్కర్ సోమవారం నాడు జిఓ నెంబరు 23 విడుదల చేశారు. జూన్ 30న విజయవాడలో జరిగిన జాతీయస్థాయి వర్కుషాప్‌లో క్వాంటం డిక్లరేషన్‌ను కాటంనేని భాస్కర్ ప్రవేశపెట్టారు. దీని ప్రకారం ప్రపంచ క్వాంటం టెక్నాలజీకి అమరావతిని కేంద్రంగా చేస్తామని ప్రకటించారు. దీనికోసం ఇప్పటికే ఐబిఎం, టిసిఎస్ వంటి సంస్థలతో ఒప్పందం కూడా చేసుకున్నారు. ప్రపంచ క్వాంటం టెక్నాలజీ గేట్‌వేగా అమరావతిని తీర్చిదిద్దడమే ధ్యేయంగా డిక్లరేషన్‌లో వివరించారు. అమరావతి కేంద్రంగా జరిగే వ్యాలీలో క్వాంటం పరిశోధన, ఆవిష్కరణ, అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, అంతర్జాతీయ భాగస్వామ్యాలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. 2026లో ప్రారంభమయ్యే అకాడమీ ద్వారా శిక్షణ, ఫెలోషిప్ అందజేయాలని నిర్ణయించారు. ఇక్కడ ఏర్పాటు చేయబోయే క్యూ చిప్‌ఇన్ ద్వారా పూర్తిస్థాయి హార్డ్‌వేర్, అల్గరిథమ్స్ టూల్స్ ఎక్స్‌పర్ట్ సపోర్టు అందుతాయని వివరించారు. దీనిలో 2026 జనవరి ఒకటోతేదీ నాటికి ఐబిఎం క్వాంటమ్ సిస్టమ్ ఎక్యూవి ఏర్పాటు, 100 క్వాంటం అల్గరిథమ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

2027 జనవరి ఒకటోతేదీ నాటికి క్యూబిట్ టెక్నాలజీతో మూడు క్వాంటం కంప్యూటర్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. దీనిలో సూపర్ కండక్ట్ సర్క్యూట్స్, అయాన్స్, ఫోటానిక్స్ క్యూబిట్స్, ఆటమ్స్, టెక్నాలజికల్ క్యూబిట్స్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. 2028 జనవరి నాటికి ఏడాది 1000 క్వాంటం అల్గరిథమ్స్ పరిశీలించనున్నట్లు డిక్లరేషన్‌తో పొందుపరిచారు. 2029 జనవరి నాటికి 1000 క్యూబిట్స్ పూర్తిస్థాయి కెపాసిటీతో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. క్వాంటం వ్యాలీ ఫెలోషిప్ బిల్డింగ్ ద్వారా సర్టిఫికేషన్ కోర్సులు అందివ్వాలని నిర్ణయించారు. అలాగే దేశ వ్యాప్తంగా 20 యూనివర్సిటీల పరిధిలో క్వాంటం టెక్నాలజీ కోర్సులు అందించనున్నట్లు వివరించారు. రూ.1000 కోట్ల క్వాంటం ఫండ్ ఏర్పాటు చేయనున్నట్లు డిక్లరేషన్లో పేర్కొన్నారు. నేషనల్ క్వాంటం మిషన్‌తో కలిసి గ్లోబల్ క్వాంటం కొలాబరేషన్ కౌన్సిల్ అమరావతి కేంద్రంగా అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

ఆగస్టు 15 నాటికి పొగాకు కొనుగోళ్లు పూర్తి

- రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో పొగాకు కొనుగోళ్లు వేగవంతం చేయాలని, ఆగస్టు 15 నాటికి ఈ ప్రక్రియను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు వ్యవసాయశాఖ మంత్రి కె అచ్చెనాయుడుకు రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, కె ప్రభాకర్‌రెడ్డి సోమవారం లేఖ రాశారు. బాపట్ల, గుంటూరు, ప్రకాశం జిల్లాలో కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచాలని, నంద్యాల, కర్నూలు జిల్లాల్లో వెంటనే పొగాకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. వర్జీనియా, తెల్లబర్లి, నల్లబర్లి, చుక్కబర్లి సిరి వంటి వివిధ రకాల పొగాకు పండించిన రైతుల నుంచి పొగాకు కొనుగోళ్ల విషయంలో ఐటిసి, జిపిఐ, అలయన్స్, ఎంఎల్, డెక్కన్ వంటి సంస్థలు అనుసరిస్తున్న నిర్లక్ష్యపూరిత వైఖరి కారణంగా రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. జూన్ 7 నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని సిఎం ఆదేశించినా ఆచరణలో జూన్ 19 నుంచి మాత్రమే మార్క్‌ఫెడ్ ఆధ్వర్యాన కొనుగోలు ప్రారంభించారని తెలిపారు. మార్క్‌ఫెడ్ ఎమ్‌డి ఢిల్లీరావు ప్రకటించిన వివరాల ప్రకారం 724 మంది రైతుల నుంచి 2,088 మెట్రిక్ టన్నుల పొగాకు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారన్నారు. ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతున్నందున వేగవంతం చేయాలని కోరారు. పొగాకు పెట్టుబడి పెరగడం, ధర అమాంతం తగ్గించి వేయడం, పొగాకు కొనుగోలు చేయకుండా కంపెనీలు మొండికేయడం వల్ల అప్పుల ఒత్తిడి తట్టుకోలేక ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నట్లు లేఖలో పేర్కొన్నారు.

417 పంచాయతీలకు కొత్త భవనాలు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో 417 గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ సోమవారం పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్కో పంచాయతీ భవన నిర్మాణానికి రూ.32 లక్షలు ఖర్చు చేయనున్నారు. ఈ మొత్తంలో రూ.25 లక్షలు రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ నుంచి పంచాయతీ భవనాల నిర్మాణం కోసం, కామన్ సర్వీసు సెంటర్ (సిఎస్‌సి) నిర్మాణం కోసం మరో రూ.7 లక్షలు ఉపాధి నిధుల నుంచి కేటాయించనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ నిర్మాణాల కోసం రూ.133.44 కోట్ల వ్యయం అవుతుండగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిధులను కేటాయించనున్నాయని తెలిపారు. గతంలో ఒక్కో పంచాయతీ భవనం, సిఎస్‌సి నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేయగా, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ అభ్యర్థన మేరకు నిధులను పెంచుతున్నట్లు వెల్లడించారు.

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీమతి తాడిశెట్టి అమల యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 70/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరులో నివాసం ఉంటున్న **శ్రీమతి తాడిశెట్టి అమల** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **02.07.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీమతి తాడిశెట్టి అమల యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేదీ: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీమతి తాడిశెట్టి అమల యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	**శ్రీమతి తాడిశెట్టి అమల**
2.	దివాలాదారు చిరునామా	బి-001, ఎస్‌సిసి అర్బన్, బ్లాక్-ఎ, గ్రౌండ్ ఫ్లోర్, ఉమా మహేశ్వరి కాలనీ, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, పట్టాభిపురం, గుంటూరు-522006 **మరియు** డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	02.07.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnictobacco@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025 వరకు చెల్లుతుంది**

సంపాదకీయం

'ఫ్రీ' దోపిడీ!

భూసేకరణ, భూసమీకరణ, ఫ్రీ హోల్డ్... పేరేదైనా ప్రభుత్వాల చేతలు భూమి చుట్టూనే తిరుగుతున్నాయి. పేద, సన్న, చిన్నకారు రైతుల చేతుల్లో ఉన్న ఎకరా, అరెకరా భూమిని బలవంతంగా లాక్కొని కార్పొరేట్లు, పెద్దలకు ధారాదత్తం చేయడమే పనిగా పెట్టుకున్నాయి. గత వైసిపి ప్రభుత్వం అనేక అడ్డదారుల్లో విచ్చలవిడిగా భూములు కాజేసిందని ఆరోపించిన టిడిపి కూటమి, తాము అధికారంలోకొస్తే వాటన్నింటినీ స్వాధీనం చేసుకొని భూములు కోల్పోయిన వారికి తిరిగిస్తామని హామీ ఇచ్చింది. పీఠం ఎక్కాక అందుకనుగుణంగా మెమోలూ జారీ చేసింది. నలభై రోజుల పాటు గ్రామ గ్రామాన రెవెన్యూ సదస్సులు నిర్వహించి ఫ్రీ హోల్డ్, అసైన్డ్, ప్రభుత్వ భూముల అక్రమాలపై తేలుస్తామంది. ఏడాది గడిచాక ఇప్పుడేమో, అక్టోబర్ 2 నాటికి సమగ్ర వివరాలతో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించింది. ఈ చర్య ప్రభుత్వ పారదర్శకతను శంకిస్తోంది. నిషేధిత, ఫ్రీ హోల్డ్ భూముల వివరాలను బహిర్గతం చేయకుండా, తూతూ మంత్రంగా అధికారుల నివేదికతో సరిపెట్టడం వలన అర్హులైన పేదలకు అన్యాయం జరుగుతుంది. అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తీసుకొని ముందుకెళితే అసలైన పేదలకు న్యాయం జరుగుతుంది. ఏళ్ల తరబడి ఎలాంటి హక్కులూ లేక అవస్థలు పడుతున్న బాధితులకు ఊరట లభిస్తుంది.

బ్రిటీష్ జమానాలో 1905లో, తదుపరి స్వాతంత్య్రం వచ్చిన కొత్తలో 1956లో భూముల రీసర్వే జరిగింది. ఆ సమయంలో దేవాదాయ, ఇనాం, అందుబాటులో లేని వారి భూముల యజమానుల పేర్ల వద్ద చుక్కలు పెట్టి వదిలేయడంతో తరతరాలుగా భూములు సాగు చేసుకుంటున్న వారి పేర్లు రికార్డుల్లో లేవు. వారికి ఎలాంటి హక్కులూ లేవు. ఇటువంటివి 20 లక్షల ఎకరాలు ఉంటాయని అంచనా. విచారించి ఆ భూములకు విముక్తి కల్పించే సదుద్దేశం ప్రభుత్వాలకు లేదు. పేదలకు ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ భూములు 32 లక్షల ఎకరాలుకాగా 15 లక్షల ఎకరాలు అన్యాక్రాంతమై పెద్దల చేతుల్లో ఉన్నాయని గత వైసిపి ప్రభుత్వం ప్రకటించింది. ఆ భూములన్నింటినీ స్వాధీనం చేసుకొని అర్హులకు అందజేస్తామని టిడిపి కూటమి ఎన్నికల్లో ఢంకా భజాయించింది. నిషేధిత జాబితాలో ఉన్న అసైన్డ్ భూములను చట్ట సవరణ ద్వారా ఫ్రీహోల్డ్ కింద మార్చేసి వైసిపి కబ్జాలు చేసిందని, సమగ్ర విచారణ చేయిస్తామని ప్రతిన చేసింది. అధికారంలోకి వచ్చీ రాగానే గత ఆగస్టులో ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్లపై నిషేధం విధించింది. ఈ నెల 11తో నిషేధ కాలపరిమితి ముగుస్తోంది. ఆ పూర్వరంగంలోనే నిషేధిత, ఫ్రీ హోల్డ్ భూములపై అధికారుల సమగ్ర నివేదిక, కేబినెట్ సబ్ కమిటీ నియామకం.

భూముల దురాక్రమణల కట్టడిపై వైసిపి, టిడిపి రెండు ప్రభుత్వాలకూ చిత్తశుద్ధి లేదని విశాఖ సహా రాష్ట్రంలో పలు భూకబ్జాల ఉదంతాల్లో స్పష్టమైంది. 2014-19 మధ్య విశాఖలో భూ అక్రమాలపై అప్పటి టిడిపి ప్రభుత్వం సిట్ వేసింది. వైసిపి సర్కారు వచ్చాక మరో సిట్ వేసింది. విశాఖలో వందల ఎకరాలను వైసిపి ప్రభుత్వ హయాంలో పని చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఫ్రీ హోల్డ్ అక్రమాలకు పాల్పడ్డారన్న టిడిపి, ఆ అంశంతో సహా వైసిపి నాటి భూదోపిడీపై దర్యాప్తు జరిపిస్తామంది. నాటి రెండు సిట్‌లు, నేటి దర్యాప్తులు ఏమయ్యాయో తెలీదు. ఒక ఎకరా కూడా వెలికి తీసి పేదలకు అప్పగించింది లేదు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు, ల్యాండ్ గ్రాబింగ్ చట్టం కంటి తుడుపు కోసమేనని అర్థమవుతుంది. వైసిపి సర్కారు చేపట్టిన సమగ్ర భూ సర్వేని వ్యతిరేకించిన టిడిపి, ప్రస్తుతం కేంద్రం ప్రతిపాదించిన డిజిటల్ అగ్రికల్చర్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టుకు జై కొట్టింది. పేదలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను 20 ఏళ్లయితే అమ్ముకోవచ్చుని వైసిపి చట్ట సవరణ చేయగా దానిపై కూటమి మాట్లాడట్లేదు. ఆ సవరణ అమలైతే పేదల అసైన్డ్ భూములు లీగల్‌గా పెద్దల, పెత్తందార్ల వశమవుతాయి. కూటమి సర్కారు రూపొందించిన 'స్వర్ణాంధ్ర విజన్ 2047' కార్పొరేట్లకు భూములు దోచిపెడుతుంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్‌లో ప్రాజెక్టులు ప్రజల భూములను కబళిస్తాయి. ప్రజలూ.. తస్మాత్ జాగ్రత్త!

మహనీయుల మాట

నేడు 111వ జయంతి

ఐక్య ఉద్యమాల ద్వారా కార్మిక ప్రయోజనాలు కాపాడబడతాయి.

- జ్యోతిబసు,
పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి
జననం : 8.7.1914
మరణం : 17.1.2010

నెహ్రూ-మహలనోబిస్ వ్యూహంపై దాడి ఇప్పుడెందుకు?

నెహ్రూ ఆర్థిక వ్యూహాన్ని నయా ఉదారవాదులు విమర్శించేది పూర్తిగా విభిన్నమైన ప్రాతిపదిక మీద. ఇందులో వాళ్ళ మేధోపరమైన చేతివాటం (కపటత్వం) కనిపిస్తుంది. నెహ్రూ వ్యూహం దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్ముఖంగా, ముడుచుకుని పోయేలా చూస్తుందని, తక్కిన ప్రపంచం ఏ విధంగా వేగంగా అభివృద్ధి చెందిందో దానిని పట్టించుకోలేదని నయా ఉదారవాదులు విమర్శిస్తారు. తూర్పు ఆసియా దేశాల అనుభవాల నుండి నేర్చుకోవాలని, ఆ దేశాలు చాలా ఎక్కువ వృద్ధిరేట్లు సాధించాయని, నెహ్రూ వ్యూహాన్ని అనుసరించే బదులు ఆ దేశాలు అనుసరించిన వ్యూహాన్ని అమలు చేసివుంటే మన దేశం కూడా వేగంగా అభివృద్ధి సాధించి వుండేదని వారంటారు. ఇంతకూ వారు చెప్పే ఆ వ్యూహం ఏమిటి? దేశ ఆర్థిక వ్యవస్థ లోకి వెలుపలి నుంచి సరుకులను, సేవలను, ద్రవ్య పెట్టుబడితో సహా పెట్టుబడులను స్వేచ్ఛగా అనుమతించడం, వాటి ప్రవేశం కోసం ప్రభుత్వం తన ద్రవ్య లోటును అతి తక్కువ స్థాయిలో ఉండేట్టు చేయడం, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పరచడం కోసం కార్మికుల వేతనాలను తక్కువ స్థాయిలో ఉండేలా చేయడం, కార్మికులు సమ్మెలకు దిగకుండా నిరోధించడం నయా ఉదారవాదుల వ్యూహం.

ప్రభాత్ పట్నాయక్

దేశ ఆర్థిక వ్యవస్థ ప్రభుత్వ నియంత్రణలో 1950 దశకం నుండి దాదాపు 1990 వరకూ నడిచింది. ఈ కాలంలో అమలు జరిగిన ఆర్థిక వ్యూహాన్ని నెహ్రూ-మహలనోబిస్ వ్యూహం అంటారు. ఇప్పుడు ఆ వ్యూహాన్ని మోడీ బృందం మాత్రమే గాక కాంగ్రెస్ లోపల, వెలుపల ఉన్న నయా ఉదారవాద సమర్థకులు సైతం దుమ్మెత్తిపోస్తున్నారు. ఒక పక్క నయా ఉదారవాద వ్యవస్థ అంతకంతకూ లోతుగా సంక్షోభంలో కూరుకుపోతోంది. ఆ విధానాల పట్ల ఉన్న భ్రమలు క్రమక్రమంగా తొలగిపోతున్నాయి. కాని మరొకవైపు ఆ నయా ఉదారవాద విధానాలను సమర్థించేవారు వాటి ఫలితంగా దేశంలో వచ్చిన మార్పులు అంతకు పూర్వపు కాలంతో (అంటే 1950-1990) పోల్చుకుంటే చాలా ఘనమైనవంటూ చెప్పుకునే పనిలో పడ్డారు. ఈ క్రమంలో అంతకు పూర్వం అమలైన విధానాలను, అంటే ప్రభుత్వ నియంత్రణలో దేశ ఆర్థిక వ్యవస్థ నడిచినప్పటి విధానాలను ఎంతగా ఆడిపోసుకుంటే అంతగా ప్రస్తుత ప్రభుత్వానికి అది అంత అనుకూలంగా ఉపయోగపడుతుంది.

నెహ్రూ-మహలనోబిస్ ఆర్థిక విధానాన్ని నయా ఉదారవాదులు విమర్శించడానికి పూనుకోక మునుపే వామపక్షాలు ఆ వ్యూహాన్ని విమర్శించాయి. ఐతే ఆ విమర్శల ప్రాతిపదిక పూర్తిగా భిన్నమైనది. వామపక్షాలు నెహ్రూ విధానాలపై చేసిన విమర్శలకు, ఇప్పుడు నయా ఉదారవాదులు చేస్తున్న విమర్శలకు మధ్య తేడాను గుర్తించడం చాలా ముఖ్యం. నెహ్రూ విధానాలు ఏ మేరకు వలసపాలన కాలం నాటి విధానాలనుండి విడగొట్టుకోడానికి ప్రయత్నించాయో ఆ మేరకు వామపక్షాలు సమర్థించాయి. బ్రిటిష్ పెట్టుబడిదారులకు చౌకగా ముడి సరుకులు సరఫరా చేయడం, బ్రిటన్‌లో ఉత్పత్తి అయిన సరుకులను కొనుగోలు చేసే మార్కెట్‌గా ఉపయోగపడడం, చౌకగా కార్మికులను సరఫరా చేయడం-ఈ మూడు రకాలుగా మన ఆర్థిక వ్యవస్థ వలస పాలన కాలంలో వారి దోపిడీకి తోడ్పడింది. స్వతంత్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతి నుండి విడగొట్టుకుని మన దేశం స్వంతంగా సరుకుల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోడానికి ప్రయత్నించడం, స్వావలంబన సాధించే దిశగా సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవడం, వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషించేలా ప్రభుత్వ రంగాన్ని అభివృద్ధి చేయడం, ఖనిజ సంపదను జాతీయం చేయడం, బ్యాంకులను, ఇన్సూరెన్స్ రంగాన్ని జాతీయ ంచేయడం, కీలక రంగాల్లోంచి సామ్రాజ్యవాదుల పెట్టుబడులను తప్పించడం వంటి విధానాలు అమలులోకి వచ్చాయి. ఈ చర్యలలో ప్రతీ ఒక్కదానినీ నయా ఉదారవాద దృక్పథం కలిగివున్నవారు వ్యతిరేకిస్తూ వచ్చారు. ఈ చర్యలన్నింటినీ వామపక్షాలు బలపరుస్తూ వచ్చాయి.

దేశీయంగా మార్కెట్ వృద్ధిని ఏ విధంగా సాధించాలన్న విషయంలో వామపక్షాలు నెహ్రూ వ్యూహాన్ని విమర్శిస్తూ వచ్చాయి. భారతదేశం వంటి దేశాల్లో దేశీయ మార్కెట్ (కొనుగోలు శక్తి) వృద్ధి చెందడం అనేది ఇక్కడ వ్యవసాయం అభివృద్ధి చెందడం మీద ఆధారపడి వుంటుంది. ఎంత వేగంగా దేశీయ మార్కెట్ వృద్ధి చెందుతుందో అంత విజయవంతంగా మొత్తం ఆర్థిక వ్యూహం అమలౌతుంది. వ్యవసాయం అభివృద్ధి చెందడం అనేది భూ సంస్కరణలు విస్తృతంగా అమలు అమలు కావడం మీద ఆధారపడి వుంటుంది. కాని నెహ్రూ వ్యూహం భూస్వాముల చేతుల్లో కేంద్రీకరించబడిన భూమిని అలాగే కొనసాగిస్తూ దేశీయ మార్కెట్‌ను అభివృద్ధి చేయాలన్న దృక్పథంతో ఉంది. కనీసం సాగుదార్ల హక్కులనైనా పరిరక్షించే ఆలోచన ఆ వ్యూహంలో లేదు. అందువలన వ్యవసాయాభివృద్ధి పరిమితంగానే జరుగుతుందని, దేశీయ మార్కెట్ వృద్ధికి అది ప్రతిబంధకంగా మారుతుందని వామపక్షాలు వాదిస్తూ వచ్చాయి. దేశీమ మార్కెట్ వృద్ధి వేగంగా జరగకపోతే వలస పాలన నాటి అవశేషాలు-అంటే, పేదరికం, అవిద్య, వెనుకబాటుతనం -అదేమాదిరిగా కొనసాగుతాయని వామపక్షాలు వాదించాయి.

వాస్తవానికి జరిగిందదే. వాస్తవ సాగుదార్ల హక్కులను పరిరక్షిస్తే అది ఎంత బలమైన ప్రభావాన్ని చూపిస్తుందో తెలియాలంటే బెంగాల్‌లో వామపక్ష సంఘటన ఆధ్వర్యంలో అమలైన "ఆపరేషన్ బర్గా" అనుభవాలను చూడాలి. అక్కడ అమలైన భూసంస్కరణల ఫలితంగా దేశంలోకెల్లా వ్యవసాయ రంగంలో అత్యధిక వృద్ధిరేటు 1980-1990 నాటికి బెంగాల్ నమోదు చేసింది. ఇంత ముఖ్యమైన భూసంస్కరణలను నెహ్రూ వ్యూహం నిర్లక్ష్యం చేసింది. ఆ వైఫల్యాన్నే వామపక్షాలు విమర్శిస్తూ వచ్చాయి.

నెహ్రూ ఆర్థిక వ్యూహాన్ని నయా ఉదారవాదులు విమర్శించేది పూర్తిగా విభిన్నమైన ప్రాతిపదిక మీద. ఇందులో వాళ్ళ మేధోపరమైన చేతివాటం (కపటత్వం) కనిపిస్తుంది. నెహ్రూ వ్యూహం దేశ ఆర్థిక వ్యవస్థను అంతర్ముఖంగా, ముడుచుకుని పోయేలా చూస్తుందని, తక్కిన ప్రపంచం ఏ విధంగా వేగంగా అభివృద్ధి చెందిందో దానిని పట్టించుకోలేదని నయా ఉదారవాదులు విమర్శిస్తారు. తూర్పు ఆసియా దేశాల అనుభవాల నుండి నేర్చుకోవాలని, ఆ దేశాలు చాలా ఎక్కువ వృద్ధిరేట్లు సాధించాయని, నెహ్రూ వ్యూహాన్ని అనుసరించే బదులు ఆ దేశాలు అనుసరించిన వ్యూహాన్ని అమలు చేసివుంటే మన దేశం కూడా వేగంగా అభివృద్ధి సాధించి వుండేదని వారంటారు. ఇంతకూ వారు చెప్పే ఆ వ్యూహం ఏమిటి? దేశ ఆర్థిక వ్యవస్థ లోకి వెలుపలి నుంచి సరుకులను, సేవలను, ద్రవ్య పెట్టుబడితో సహా పెట్టుబడులను స్వేచ్ఛగా అనుమతించడం, వాటి ప్రవేశం కోసం ప్రభుత్వం తన ద్రవ్య లోటును అతి తక్కువ స్థాయిలో ఉండేట్టు చేయడం, పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని ఏర్పరచడం కోసం కార్మికుల వేతనాలను తక్కువ స్థాయిలో ఉండేలా చేయడం, కార్మికులు సమ్మెలకు దిగకుండా నిరోధించడం నయా ఉదారవాదుల వ్యూహం.

నయా ఉదారవాదుల వాదన సిద్ధాంతపరంగా బూటకం. అంతేకాక, వాళ్ళు తూర్పు ఆసియా దేశాల అనుభవాలను సైతం తప్పుగా వ్యాఖ్యానిస్తున్నారు. ఈ మధ్య జరిగిన పరిశోధనలు తూర్పు ఆసియా దేశాల అభివృద్ధి నయా ఉదారవాద విధానాల ఫలితంగా వచ్చినది కాదని తేల్చింది. అక్కడ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థలో జోక్యం చేసుకోకుండా, పెట్టుబడిదారులకు పూర్తి స్వేచ్ఛనిచ్చి, పెట్టుబడులను, సరుకులను యథేచ్ఛగా అనుమతించినట్టు చెప్పేది వాస్తవం కాదని ఆ పరిశోధనలు నిర్ధారించాయి. నయా ఉదారవాదుల సిద్ధాంతం ప్రతీ దేశమూ ఒక "చిన్న దేశంగానే" ఉన్నట్టు పరిగణిస్తుంది. ప్రతీ దేశమూ ఎంత కావాలనుకుంటే అంత సరుకులను ఎగుమతి చేసుకోవచ్చునని భావిస్తుంది. కాని ప్రపంచ మార్కెట్‌లో డిమాండ్ ఎప్పుడూ ఒకానొక పరిమితిలోనే ఉంటుందని, ఒక దేశం గనుక ఎక్కువ మోతాదులో ఎగుమతి చేస్తే దాని ఫలితంగా మరొక దేశపు ఎగుమతులు దెబ్బ తింటాయని నయా ఉదారవాదులు గమనించరు. ఒక చిన్న దేశపు ఎగుమతులను ప్రపంచ మార్కెట్ స్వీకరించి సర్దుకోగలుగుతుంది. కాని ఒక పెద్ద దేశపు ఎగుమతులు భారీగా ఉంటాయి. వాటి పరిమాణం పెరిగితే ప్రపంచ మార్కెట్‌లో చాలా కుదుపులు సంభవిస్తాయి. అందుచేత మార్కెట్ మీద పెత్తనం చెలాయించే సామ్రాజ్యవాద దేశాలు అందుకు సమ్మతించవు. తూర్పు ఆసియా దేశాల వ్యూహం ఈ కారణంగా భారతదేశం వంటి పెద్ద దేశానికి వర్తించదు. కాని నయా ఉదారవాదులు ఈ వాస్తవాన్ని గమనించనట్టు నటిస్తారు.

నిజానికి నయా ఉదారవాదులు మూడో ప్రపంచ దేశాల నడుమ పరస్పర పోటీని పెంచే విధంగా వాదనలు చేస్తారు. కార్మికుల జీతాలు తగ్గించడంలో, వారిపై పని భారాన్ని పెంచడంలో తక్కిన దేశాల కన్నా మనం ముందుంటే అప్పుడు మన సరుకులు చౌకగా ఉత్పత్తి అవుతాయని, అప్పుడు ఎగుమతులు పెంచుకోవచ్చునని వాళ్ళు సూచిస్తారు. అదే విధంగా వ్యవసాయ రంగంలో ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా వెనక్కి తగ్గాలని, మద్దతు ధరల విధానాన్ని, సబ్సిడీలను రద్దు చేయాలని వాదిస్తారు. దాని ఫలితంగా రైతాంగం దుర్భర దారిద్ర్యంలోకి పోతోంది. అదే మాదిరిగా చిన్న ఉత్పత్తిదారులకు కూడా ప్రభుత్వం అండగా ఉండకూడదని వారు వాదిస్తారు. ఈ విధమైన విధానాలను అనుసరించబట్టే ప్రపంచవ్యాప్తంగా అత్యధిక ప్రజానీకపు కొనుగోలు శక్తి బాగా తగ్గిపోయి, ప్రపంచ మార్కెట్ సైజు కుదించుకుపోయింది. నయా ఉదారవాద ఆర్థిక విధానాలు సంక్షోభంలో కూరుకుపోయాయి.

తమ వాదనలను సమర్థించుకోడానికి నయా ఉదారవాదులు నెహ్రూ కాలంనాటి వృద్ధిరేటును, నయా ఉదారవాద కాలంనాటి వృద్ధిరేటును సరిపోల్చడానికి ప్రయత్నిస్తారు. అసలు ఇప్పుడు ప్రకటిస్తున్న వృద్ధిరేటు వాస్తవమైనదా అన్నదే సందేహాస్పదం. ఒక మాజీ ప్రధాన ఆర్థిక సలహాదారు సైతం ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటిస్తున్న వృద్ధిరేట్లు చాలా అతి అంచనాలతో కూడుకుని వున్నాయని విమర్శించారు. అంతేగాక, జిడిపి వృద్ధి చెందినంత మాత్రాన ప్రతీవారూ కడుపు నిండా ఆహారాన్ని పొందగలుగుతారన్న గ్యారంటీ ఏమీ లేదు. ఎవరో కొద్ది మంది దగ్గర పోగుబడే సంపద పెరిగినంత మాత్రాన ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందన్న గ్యారంటీ ఏమీ లేదు. అందుచేత నెహ్రూ కాలపు విధానాల కన్నా నయా ఉదారవాద కాలపు విధానాలు మెరుగైనవి అని చెప్పాలంటే సరిపోల్చాల్సింది జిడిపి వృద్ధిరేట్లను కాదు. ప్రజల సాధారణ జీవన స్థాయి అప్పుడు, ఇప్పుడు ఎలా ఉందన్నది చూడాలి.

నయా ఉదారవాద కాలంలో సంపన్నులు లాభపడినంతగా శ్రామిక ప్రజలు బాగుపడలేదు సరికదా మరింత దిగజారారు. థామస్ పికెటీ, అతడి బృందం "ప్రపంచ అసమానతల గణాంకాలను" రూపొందించారు. దానిని బట్టి చూస్తే ఈ విషయం నిర్ధారణ ఔతుంది. మన దేశంలో స్వతంత్రం వచ్చిననాటికి ఉన్న ఒక్క శాతం అత్యంత సంపన్నులు జాతీయ ఆదాయంలో 12 శాతం వాటా కలిగి వుండేవారు. 1982 నాటికి వారి వాటా 6 శాతానికి తగ్గిపోయింది. ఆ తర్వాత నయా ఉదారవాద విధానాలు అమలు చేయడం మొదలైంది. అక్కడి నుంచీ వారి వాటా పెరగడం ప్రారంభించింది. 2023 నాటికి వారి వాటా 23 శాతానికి పెరిగింది. అంటే నయా ఉదారవాద విధానాల కారణంగా దేశంలో ఆదాయాల మధ్య అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని స్పష్టం అవుతోంది. వలస పాలన కాలంలో కూడా ఇంత ఎక్కువ అసమానతలు లేవు.

సంపన్నులతో పోలిక పక్కన పెట్టినా, శ్రామిక ప్రజల జీవన పరిస్థితులు నయా ఉదారవాద కాలంలో బాగా దిగజారిపోయాయి. నయా ఉదారవాద కాలంలోనే రైతాంగ ఆత్మహత్యలు దేశంలో పెరిగిపోయాయి. ఇక సగటున ఒక వ్యక్తి ప్రతీరోజూ తీసుకునే ఆహారంలో ఎన్ని కేలరీల శక్తి ఉంది అన్న ప్రమాణాన్ని తీసుకుందాం. గ్రామీణ ప్రాంతంలో రోజుకు 2200 కేలరీల కన్నా తక్కువ శక్తినిచ్చే ఆహారాన్ని పొందుతున్నవారంతా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టుగా అప్పటి ప్లానింగ్ కమిషన్ పరిగణించింది. ఆ లెక్కన చూసినప్పుడు 1973-74 నాటికి గ్రామాల్లో 56.4 శాతం ప్రజలు దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నట్టు తేలింది. 1993-94 నాటికి (అప్పటికి నయా ఉదారవాద విధానాల అమలు మొదలై రెండేళ్ళు గడిచింది) అది 58.5 శాతానికి చేరింది. 2011-12 నాటికి 67 శాతానికి పెరిగింది. 2017-18 నాటికి ఏకంగా 80 శాతానికి చేరింది. ఆ తర్వాత మోడీ ప్రభుత్వం ఈ గణాంకాలను సేకరించే ప్రక్రియనే నిలిపివేసింది! అప్పుడు ప్రజల జీవన స్థితిగతులు ఎంత దిగజారిపోతున్నాయో అంచనా వేయడానికే వీలవదు కదా.

నెహ్రూ వ్యూహం అమలు జరిగిన కాలంలో గ్రామీణ పేదరికం పెరగలేదు. స్వతంత్రం వచ్చినప్పటి దుర్భర పరిస్థితులతో పోల్చితే పేదరికం కొంత తగ్గింది కూడా. ఐతే 1973 నుంచి 1994 మధ్య కాలంలో గ్రామీణ పేదరికంలో ఎటువంటి మార్పూ లేదు. భూ సంస్కరణలు సమూలంగా చేపడితే తప్ప గ్రామీణ పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదన్న వామపక్షాల విమర్శ సరైనదేనని ఈ 20 సంవత్సరాల అనుభవం రుజువు చేస్తోంది. కాని 1994 తర్వాత నయా ఉదారవాద కాలంలో గ్రామీణ పేదరికం విపరీతంగా పెరిగింది. అంటే శ్రామిక ప్రజానీకానికి సంబంధించినంత వరకూ నయా ఉదారవాద విధానాల కన్నా నెహ్రూ విధానాలే మెరుగైనవి అని స్పష్టం ఔతోంది.

నయా ఉదారవాద విధానాలు వాస్తవానికి దేశాన్ని మళ్ళీ వలస పాలన కాలం నాటికి వెనక్కి నెట్టివేస్తున్నాయి. దేశంలోకి బైట నుండి సరుకులు, పెట్టుబడులు మాత్రమే కాక (ఈ పెట్టుబడుల్లో ఎక్కువ భాగం ద్రవ్య పెట్టుబడులే) భారత భూభాగాన్ని కూడా బైట నుండి స్వాధీనపరుచుకోడానికి ఈ విధానాలు అవకాశం ఇస్తున్నాయి. మన భూముల నుండి దిగుబడులను పెంచుకోడానికి కావలసిన ప్రభుత్వ పెట్టుబడి పెట్టడం లేదు (నీటి ప్రాజెక్టులు, భూ సార సంరక్షణ వగైరా). దాని వలన వ్యవసాయ దిగుబడులు పరిమితం అయిపోతున్నాయి. ఇటువంటి సమయంలో సంపన్న దేశాల అవసరాలను తీర్చడం కోసం, ఆ భూముల మీద ఆధిపత్యం సంపాదించడానికి ప్రైవేటు కార్పొరేట్ల ప్రయత్నాలు ముమ్మరం అవుతున్నాయి. ఈ క్రమంలో స్థానిక ప్రజల అవసరాలు బలి కానున్నాయి. నయా ఉదారవాద వ్యూహం కొనసాగితే ఇది అనివార్యంగా జరిగే పరిణామం. ఈ విధానాలకు వత్తాసుగా ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకు ఉన్నాయి.

వాటి వెనుక సామ్రాజ్యవాద దేశాల ప్రభుత్వాలు ఉన్నాయి. రాబోయే రోజుల్లో మన దేశంలో పేదరికం అంతర్ధానం అయిపోతోందన్న ప్రచారం మరింత పెరుగుతుంది. దానిని ప్రజలు స్వీకరిస్తే ఇక ఆ తర్వాత ఉచితంగా ఆహారధాన్యాలను పంపిణీ చేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి తప్పిపోతుంది. అదే సమయంలో భారత దేశ భూములను సంపన్న దేశాల కోరికలకు, డిమాండ్లకు అనుగుణంగా మలుచుకోవాలన్న ఒత్తిడి కూడా పెరుగుతుంది. ప్రస్తుతం నెహ్రూ-మహలనోబిస్ ఆర్థిక వ్యూహం మీద దాడికి పూనుకోవడం ఈ పరిణామంలో అంతర్భాగమే.

(స్వేచ్ఛానుసరణ)

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయాలి

సమస్య

కె. ఉమామహేశ్వరరావు

ఏడేళ్ల కిందటి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జి.ఒ నెం:30లో కేటగిరీల నిర్ణయంలో జరిగిన పొరపాట్ల వల్ల ఇంజనీరింగ్ కార్మికులు తక్కువ జీతాలు పొందుతున్నారు. దీనివల్ల ఒక్కో కార్మికుడు లక్షలాది రూపాయలు జీతం నష్టపోతున్నారు. ఉదాహరణకు పంప్ ఆపరేటర్, వాల్వ్ ఆపరేటర్, బోర్ మెకానిక్‌లు కార్మిక శాఖ 2012లో జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నెం:11 (17.1.2012) ప్రకారం స్కిల్డ్ కేటగిరీ కిందికి వస్తారు. అంటే 2022లో ఆప్కాస్ సిబ్బంది జీతాల నిమిత్తం జారీ చేసిన జి.ఒ.ఎం.ఎస్ నెం:7 (17.1.2022) ప్రకారం రూ.21500 జీతం పొందాలి. కానీ జి.ఒ.ఆర్.టి.నెం:30లో (18.1.2019) ప్రభుత్వం వీరిని అన్‌స్కిల్డ్ క్యాటగిరి కింద నిర్ణయించడం వల్ల కేవలం రూ.15,000 జీతం మాత్రమే పొందుతున్నారు. గత మూడున్నర సంవత్సరాలలో ఈ కార్మికులు ఒక్కొక్కరు రూ.2,73,000 నష్టపోయారు. ప్రస్తుతం రూ.18,500 పొందుతున్న వారందరూ స్కిల్డ్ క్యాటగిరీ కిందకు రావాలి. వీరు రూ. 21,500 జీతం పొందాలి. కానీ రూ.18,500 మాత్రమే ఇవ్వడం వల్ల ఒక్కో కార్మికుడు 42 నెలలకు రూ.1,26,000 నష్టపోయారు. అసిస్టెంట్, హెల్పర్ తదితర విధులు నిర్వహిస్తున్న కార్మికులు సీనియర్ దగ్గర ఏడాది కాలం పాటు పని చేస్తే వారిని సెమీ స్కిల్డ్ వర్కర్లుగా పరిగణించి జీతం చెల్లించాలి. ఎన్నాళ్లు పని చేసినా వీరిని అన్‌స్కిల్డ్ కార్మికులు గానే పరిగణిస్తూ అతి తక్కువ జీతం చెల్లిస్తున్నారు. వీరందరూ రూ.18,500 పొందాలి. అనగా ఒక్కొక్కరు రూ.1,47,000 నష్టపోయారు. దీనిని సరిదిద్దాలని నాటి నుండి ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) పోరాడుతోంది. వాస్తవానికి కేటగిరీల నిర్ణయంలో జరిగిన పొరపాట్లు సరిదిద్దితే 2024 మార్చి 1వ తేదీ నాటి జి.ఒ.ఎం.ఎస్ నెం:36ని వీరికి కూడా వర్తింప చేస్తే వీరందరూ రూ.24,500, రూ.21,000 జీతం పొందగలరు.

ఇంజనీరింగ్ కార్మికులకు స్కిల్డ్, సెమీస్కిల్డ్ జీతాలు చెల్లించాలని 2018లో జరిగిన పోరాట ఫలితంగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం జి.ఒ నెం: 30 విడుదల చేసింది. అయితే తక్కువ కేటగిరీలను నిర్ణయించడం వల్ల ఇంజనీరింగ్ కార్మికులు తక్కువ జీతాలు పొందుతున్నారు. కాగా 2019లో ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పారిశుధ్య కార్మికులందరికీ జీతం రూ.18,000 చేస్తామని వైసిపి వాగ్దానం చేసింది. కానీ అధికారంలోకి వచ్చిన తరువాత (2019 ఆగష్టు 1 నుండి) కేవలం మున్సిపల్ కార్మికులకు మాత్రమే హెల్త్ అలవెన్స్ కింద రూ.6000 అమలు చేస్తున్నది. నాడు ఇంజనీరింగ్ కార్మికుల గోడు పట్టించుకోలేదు. సిఐటియు అనుబంధ సంఘం ఆనాటి నుండి ప్రమాదకరమైన విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ రూ.6000 డిమాండ్‌తో పోరాటాలు నిర్వహిస్తున్నది.

ఇంజనీరింగ్ కార్మికులకు జి.ఒ నెం: 36 ప్రకారం జీతాలు పెంచి జీవోలు జారీ చేసే వరకు సమ్మె కొనసాగాలి. నిరసన కార్యక్రమాలు కొనసాగించాలి. అందుకే సిఐటియు అనుబంధ సంఘం జులై 5వ తేదీ నుండి నిరసన కార్యక్రమాలతో పాటు, 12వ తేదీ అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె నిర్వహించాలని ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) నిర్ణయించింది. ఈ కార్యక్రమాల్లో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలకు ఎల్లవేళలా సిఐటియు అనుబంధ సంఘం సిద్ధంగా వుంటుంది.

ఇంజనీరింగ్ కార్మికుల జీతాల గురించి ఎన్నికల అనంతరం జులైలో మాట్లాడుకుందామంటూ నాటి వైసిపి ప్రభుత్వం దాటవేస్తూ వచ్చింది. అయినా ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు కోసం సిఐటియు పోరాటం నిర్వహించింది. అలాగే 2024 జనవరి 3వ తేదీ నుండి ఏఐటియుసి నాయకత్వం కూడా సమ్మెలోకి వచ్చింది. మిగిలిన ఏ సంఘం కూడా సమ్మె చేయలేదు. అయినా ఇంజనీరింగ్ కార్మికుల జీతాల కోసం జరిగిన ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం ససేమిరా అని మొండికేస్తే 10 రోజుల పాటు పారిశుధ్య కార్మికులు తమ తోటి ఇంజనీరింగ్ కార్మికుల జీతాల కోసం సమ్మె కొనసాగించారు. గత్యంతరం లేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇంజనీరింగ్ కార్మికుల జీతాల పెంపు కోసం 9 మంది ఐఎఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ప్రభుత్వానికి 2024 జనవరి 24వ తేదీకి సిఫార్సులు పంపించింది. అయితే ఆ నివేదికలో అనేక తప్పులు జరిగాయి. ఆ నివేదికలోని తప్పులను, కేటగిరీల్లో జరిగిన మోసాన్ని సరిదిద్దాలని నాటి నుండి నేటి వరకు సిఐటియు అనుబంధ సంఘం ప్రభుత్వంపై పోరాడుతున్నది. ఇతర సంఘాలు ఏవీ కూడా ఇంజనీరింగ్ కార్మికులను సమ్మె లోకి దించలేదు.

తెలుగుదేశం కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును (2024 ఆగస్టు 3) కలిసి ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేసింది. ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబాలను పస్తుల నుండి గట్టెక్కించాలని నాటి నుంచి నేటి వరకూ అనేక రకాలుగా ప్రభుత్వానికి విన్నవిస్తూనే వుంది. రాష్ట్ర సదస్సులు, నిరసన కార్యక్రమాలు, ధర్నాలు నిర్వహించింది. ముఖ్యమంత్రికి పోస్టుకార్డులు, కార్మికుల నుండి సంతకాల సేకరణ వంటి కార్యక్రమాలు చేపట్టింది.

ప్రభుత్వం జీతం పెంచుతానంటుంది. సంతోషం, కానీ ఎంత జీతం పెంచుతుంది? గత ఏడేళ్లుగా ఇంజనీరింగ్ కార్మికులకు జరుగుతున్న కేటగిరీల నిర్ణయంలో పొరపాట్లను సరిదిద్ది జి.ఒ నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచుతారా? లేదా? అనే విషయాల్లో ప్రభుత్వం నుండి స్పష్టత లేదు.

ఇంజనీరింగ్ కార్మికులకు జి.ఒ నెం: 36 ప్రకారం జీతాలు పెంచి జీవోలు జారీ చేసే వరకు సమ్మె కొనసాగాలి. నిరసన కార్యక్రమాలు కొనసాగించాలి. అందుకే సిఐటియు అనుబంధ సంఘం జులై 5వ తేదీ నుండి నిరసన కార్యక్రమాలతో పాటు, 12వ తేదీ అర్ధరాత్రి నుండి నిరవధిక సమ్మె నిర్వహించాలని ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) నిర్ణయించింది. ఈ కార్యక్రమాల్లో కలిసి వచ్చే సంఘాలను కలుపుకొని ఐక్య పోరాటాలకు ఎల్లవేళలా సిఐటియు అనుబంధ సంఘం సిద్ధంగా వుంటుంది.

/ వ్యాసకర్త ఎ.పి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (సిఐటియు) /

మీ వ్యాసాలను పంపాల్సిన మెయిల్ :
editpageps @gmail.com

తక్కువ పని గంటలు.. ఎక్కువ ఉత్పత్తి..

- జపాన్‌లో నాలుగు రోజుల పని..
- 40 శాతం పెరిగిన ఉత్పాదకత
- మైక్రోసాఫ్ట్ ప్రయోగం
- 92 శాతం ఉద్యోగుల సంతృప్తి

ప్రజాశక్తి - బిజినెస్ డెస్క్

సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన దేశాలు తమ కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే.. దీనికి భిన్నంగా భారత్‌లో కార్మికులపై పని గంటలను మరింత పెంచాలని బానిసలను చేసే ప్రయోగాలు ముమ్మరం చేస్తున్నారు. జపాన్‌లో దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ పని గంటల తగ్గింపు ప్రయోగానికి భారీగా ఉత్పత్తి పెరిగింది. మైక్రోసాఫ్ట్ 2019 ఆగస్టులో "వర్క్-లైఫ్ ఛాయిస్ ఛాలెంజ్ సమ్మర్ 2019" అనే ప్రయోగాన్ని జపాన్‌లో నిర్వహించింది. ఇందులో ఉద్యోగులకు వారానికి నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేసింది. ఐదవ రోజు పైగా చెల్లింపు సెలవుగా ఇచ్చింది. ఈ ప్రయోగం 2,300 మంది ఉద్యోగులపై నిర్వహించబడింది. ఫలితంగా ఉత్పాదకత 40 శాతం పెరిగింది. ఇది "లెస్ టైమ్, మోర్ అవుట్‌పుట్ (తక్కువ సమయం, ఎక్కువ ఉత్పత్తి)" సూత్రాన్ని రుజువు చేసింది. ఈ కార్యక్రమం జపాన్‌లోని సుదీర్ఘ పని గంటల సంస్కృతిని సవాలు చేయడానికి రూపొందించింది. ఇక్కడ "కరోషి" (అధిక పని వల్ల మరణం) ఒక తీవ్రమైన సమస్యగా ఉండటంతో మైక్రోసాఫ్ట్ ఈ కొత్త విధానాన్ని ప్రయోగించింది.

సమావేశాలకు కోత..

దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ ప్రయోగ వివరాలు.. ఉద్యోగులకు శుక్రవారాలు సెలవు ప్రకటించారు. అలాగని వారి జీతంలో ఎటువంటి కోత పెట్టలేదు. సమావేశాలను 30 నిమిషాలకు పరిమితం చేశారు. ఆన్‌లైన్ సమావేశాలను ప్రోత్సహించడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగుపరిచారు. ఫలితంగా సమావేశాల సంఖ్య 46 శాతం తగ్గింది. ఉద్యోగులు పనిలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. సగటు ఉద్యోగి ఉత్పాదకత, అమ్మకాలు 39.9 శాతం పెరిగింది. విద్యుత్ వినియోగం 23.1 శాతం తగ్గింది. కాగితం ముద్రణ 58.7 శాతం తగ్గడంతో పర్యావరణ ప్రయోజనాలు పెరిగాయి.

ఉద్యోగుల్లో సంతోషం..

మైక్రోసాఫ్ట్ చేపట్టిన ఈ ప్రయోగంలో 92.1 శాతం మంది ఉద్యోగులు సంతోషం వ్యక్తం చేశారు. నాలుగు రోజుల పని వారాన్ని ఇష్టపడినట్లు తెలిపారు. ఇది వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌ను మెరుగుపరిచింది. ఈ విధానం ఉద్యోగుల మానసిక ఒత్తిడిని తగ్గించింది.

అదే బాటలో ఇతర కంపెనీలు..

జపాన్‌లో సాంప్రదాయకంగా ఎక్కువ పని గంటలు, అధిక పని ఒత్తిడి సాధారణంగా ఉంటుంది. 2016 గణాంకాల ప్రకారం.. జపాన్‌లో 20 శాతం ఉద్యోగులు వారానికి 49 గంటలకు పైగా పని చేసేవారు. ఇది అమెరికా పని గంటలతో పోల్చితే 16 శాతం, ఫ్రాన్స్‌లోని పని గంటలతో పోల్చితే 12 శాతం ఎక్కువ. పని ఒత్తిడితో ఆత్మహత్యలు చోటు చేసుకునేవి. దీంతో అక్కడి ప్రభుత్వం 2019లో "వర్క్ స్టైల్ రిఫార్మ్" చట్టాలను అమలు చేసింది. ఓవర్‌టైమ్‌ను పరిమితం చేయడం, సెలవులను ప్రోత్సహించాలని నిర్ణయించింది. మైక్రోసాఫ్ట్ జపాన్ ఈ ప్రయోగాన్ని శాశ్వతంగా అమలు చేయడానికి పరిశీలిస్తోంది. ఇతర జపనీస్ కంపెనీలు కూడా ఈ మోడల్‌ను అనుసరించాలని భావించాయి. ఈ ఫలితాలు ప్రపంచ వ్యాప్తంగా కంపెనీలు నాలుగు రోజుల పని వారాన్ని పరిశీలించడానికి ప్రేరణగా నిలిచాయి. ఇది ఉత్పాదకత, ఉద్యోగుల శ్రేయస్సును మెరుగుపరుస్తుందని చూపించింది.

భారత్‌లో బానిస వ్యవస్థకు బాటలు..

అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలు కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే భారత్‌లోని మోడీ సర్కార్ భిన్నమైన నిర్ణయాలు తీసుకోవడం గమనార్హం. ఇక్కడి బిజెపి ప్రభుత్వం కార్మికులపై మరింత పని గంటలు, భారం పెంచి బానిసలుగా మార్చే విధానాలను ప్రవేశపెట్టడం ఆందోళనకరం. సాధారణంగా శాస్త్ర, సాంకేతిక పురోగతి మూలంగా 8గంటల పని, 7గంటలు, 6గంటల పనిదినంగా మారాలి. దీనికి భిన్నంగా 10, 12, 14 గంటలదాకా సమయాన్ని పెంచే కుయుక్తులు జరుగుతున్నాయి. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి వంటి వారు ఏకంగా వారానికి 70గంటలు పనిచేయాలని ప్రతిపాదిస్తున్నారు. ఈ పరిణామాలు 8 గంటలు పని విధానం హక్కును గుంజుకునే ప్రయత్నాల్లో భాగమేనని కార్మిక సంఘాలు తీవ్ర ఆందోళనలు దిగుతోన్న విషయం తెలిసిందే.

త్వరగా అందుబాటులోకి జనగణన సమాచారం

- రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా
- నివాసితులకు స్వయంగా ఎన్యూమరేట్ చేసుకునే అవకాశం

న్యూఢిల్లీ : 2027 జనగణన సమాచారం వీలైనంత త్వరగా అందుబాటులోకి వస్తుందని రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్‌జిఐ), సెన్సస్ కమిషనర్ ఆఫ్ ఇండియా (సిసిఐ) సోమవారం ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో పోస్టు చేసింది. 2027 జనగణనను దేశంలో తొలిసారిగా డిజిటల్ పద్ధతిలో నిర్వహించనున్న సంగతి తెలిసిందే. రెండు దశల్లో నిర్వహించనున్నారు. జనగణనలో మొదటిసారిగా సమాచారాన్ని సేకరించడానికి, ఈ సమాచారాన్ని సెంట్రల్ సర్వర్‌కు పంపడానికి టెక్నాలజీని ఉపయోగిస్తుండటంతో దీని ఫలితంగా జనగణన సమాచారం త్వరగా అందుబాటులోకి వస్తుందని తెలిపింది. గత జనగణన (2011) సమాచారం అందుబాటులోకి రావడానికి దాదాపు మూడేళ్లు పట్టింది. ఇంగ్లీష్, హిందీతో పాటు ప్రాంతీయ భాషల్లో రూపొందించిన మొబైల్ యాప్‌లు (ఆండ్రాయిడ్, ఐఓఎస్) ఉపయోగించి డేటా సేకరణ జరుగుతుందని, ఎన్యూమరేటర్స్, సూపర్‌వైజర్లు తమ సొంత మొబైల్ డివైజ్ ఉపయోగించి సమాచారాన్ని సేకరిస్తారని తెలిపింది. 2027 జనగణన కోసం నోడల్ అధికారులను నియమించాలని అన్ని రాష్ట్రాలను కోరినట్లు వెల్లడించింది. సెన్సస్ రెండు దశల్లోనూ నివాసితులు స్వయంగా ఎన్యూమరేట్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపింది. ఇందుకోసం ప్రత్యేక వెబ్ పోర్టల్ అందుబాటులో ఉంటుందని తెలిపింది. 2026 ఏప్రిల్ నుంచి ప్రారంభమయ్యే మొదటి దశలో గృహాల జాబితా, గృహాల గణన (హచ్‌ఎల్‌ఓ) నిర్వహిస్తారు. 2027 ఫిబ్రవరి నుంచే జరిగే రెండో దశలో జనాభా గణన ఉంటుంది. 2027 జనగణనలో పౌరుల కులాన్ని కూడా లెక్కించడం జరుగుతుందని కూడా ఆర్‌జిఐ వెల్లడించింది. జనగణనలో పాల్గొనే సిబ్బందికి మూడు అంచెల్లో ఈ శిక్షణ ఉంటుందని తెలిపింది. జనగణన 2027 కోసం గెజిట్ నోటిఫికేషన్‌ను గత నెల జూన్ 16న జారీ చేశారు.

సార్వత్రిక సమ్మెకు విద్యార్థి, యువజన సంఘాల మద్దతు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

కేంద్ర కార్మిక సంఘాలు ఈ నెల 9న చేపట్టిన సమ్మెకు విద్యార్థి, యువజన సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చాయి. విద్యార్థి సంఘాల నాయకులు కె ప్రసన్నకుమార్, పి రామ్మోహన్ (ఎస్ఎఫ్ఐ), బందెల నాజర్ (ఎస్ఐఎస్ఎఫ్), రాజేష్ (పిడిఎస్‌యు) సమ్మె పోస్టర్‌ను విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సోమవారం విడుదల చేశారు. యువజన సంఘాల నాయకులు జి రామన్న (డివైఎఫ్ఐ) రామచంద్ర (నిరుద్యోగ ఐక్య సమితి), పి రాజేంద్ర (ఎఐవైఎఫ్), రఘు, శ్రీను (డిఎస్‌సి సాధన కమిటీ), ఎల్ రామారావు (యూత్ కాంగ్రెస్), జక్కంపూడి రాజా (వైఎస్ఆర్ యూత్ విభాగం అధ్యక్షులు), దేవేంద్ర (వ్యాయామ ఉపాధ్యాయ సంఘం) ఉమ్మడిగా ఒక ప్రకటన విడుదల చేశారు.

బ్యాంక్, ఎల్ఐసి ఉద్యోగుల మద్దతు

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెలో బ్యాంకింగ్ రంగం భాగస్వామ్యం కానున్నట్లు బ్యాంక్ ఉద్యోగుల సంఘం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్పొరేట్ అనుకూల ఆర్థిక సంస్కరణలు, కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అన్ని పరిశ్రమల్లోని 15 కోట్లకు పైగా కార్మికులు ఈ సమ్మెలో పాల్గొననున్నట్లు బ్యాంక్ ఉద్యోగుల సంఘం తెలిపింది. ఆలిండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఎఐబిఇఎ)కు అనుబంధంగా ఉన్న బెంగాల్ ప్రావిన్షియల్ బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్, ఎఐబిఇఎ, ఎఐబిఒఎ మరియు బెఫీ (బిఇఎఫ్ఐ)తో పాటు బ్యాంకింగ్ రంగానికి చెందిన కార్మిక సంఘాలు బుధవారం జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని నిర్ణయించాయని తెలిపింది. బీమారంగం కూడా సమ్మెలో భాగస్వామ్యం కావాలని నిర్ణయించిందని అసోసియేషన్ విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది.

స్వల్పకాలిక విద్యుత్ వల్లే భారాలు

- మార్కెట్ నుంచి అధిక ధరకు కొనుగోలు
- 2024-25లో రూ.3,586 కోట్లు ఖర్చు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రం మిగులు విద్యుత్‌లో ఉంది. అయినా డిస్కంలు పవర్ ఎక్స్ఛేంజ్‌లో అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేస్తున్నాయి. డిస్కంలు అనుసరిస్తున్న ఈ విధానం వల్లే వినియోగదారులపై రూ.వేలకోట్ల భారాలు పడుతున్నాయి. గత మూడేళ్ల నుంచి విద్యుత్ గణాంకాలను పరిశీలిస్తే వినియోగదారులపై ఎఫ్‌పిపిసిఎ, ట్రూఅప్ పేరుతో మోపుతున్న భారాలకు ఇదే ప్రధాన కారణమని అర్థమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న జెన్‌కో ఉత్పత్తిని నిలిపివేసి మరీ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఎపిఇఆర్‌సి) ఇచ్చిన ధర కంటే అధికంగా మార్కెట్ నుంచి కొనుగోలు చేస్తున్నాయి. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఎఫ్‌పిపిసిఎ ఛార్జీల ప్రతిపాదనను ఎపిఇఆర్‌సికి డిస్కంలు సోమవారం సమర్పించాయి. ఇందులో 5,282 మిలియన్ యూనిట్ల (ఎంయు) విద్యుత్‌ను మార్కెట్ నుంచి కొనుగోలు చేశాయి. యూనిట్‌కు సరాసరి రూ.6.78 ఖర్చుతో రూ.3,586.52 కోట్లు ఖర్చు చేశాయి. ఈ ఏడాదికి సంబంధించి ఎఫ్‌పిపిసిఎ కింద డిస్కంలు రూ.2,787కోట్లు వినియోగదారుల నుంచి వసూలు చేశాయి.

గత రెండేళ్ల నుంచి డిస్కంలు కొనుగోలు చేస్తున్న విద్యుత్ గణాంకాలను పరిశీలిస్తే వినియోగదారులపై పడుతున్న భారాలకు స్వల్పకాలిక ఒప్పందాలే అని అర్థమవుతుంది. 2022-23 సంవత్సరంలో స్వల్పకాలిక విద్యుత్ కొనుగోలు పేరుతో డిస్కంలు 8,617 ఎంయుల విద్యుత్‌ను పవర్ ఎక్స్ఛేంజ్‌లో కొనుగోలు చేశాయి. కమిషన్ 3,675 ఎంయుల కొనుగోలుకు మాత్రమే అనుమతినిచ్చింది. కానీ ఈ ఏడాది 8,617 ఎంయులను సరాసరి యూనిట్ రూ.9.62లకు కొనుగోలు చేసింది. దీంతో రూ.6,626 కోట్లు డిస్కంలు వీటి కోసం ఖర్చు చేశాయి. చివరిలో తమకు నష్టాలు వచ్చాయంటూ ఎపిఇఆర్‌సికి సమర్పించి వినియోగదారులపై రూ.6,072 కోట్ల ఎఫ్‌పిపిసిఎ భారాలు మోపాయి. 2023-24 సంవత్సరంలో కూడా డిస్కంలు 11,753 మిలియన్ యూనిట్లను రూ.8,952 కోట్లతో కొనుగోలు చేశాయి. ఈ ఏడాది కమిషన్ 1,551 ఎంయులు మాత్రమే అనుమతినివ్వగా డిస్కంలు 657 శాతం అధికంగా కొనుగోలు చేశాయి. ఈ ఏడాదికి కూడా ఎపిఇఆర్‌సి.. ఎఫ్‌పిపిసిఎ రూపంలో రూ.9,412 కోట్లు వినియోగదారులపై భారం మోపింది.

సజీవ దహనమైన శ్రీవెంకట్ కుటుంబ సభ్యులు (ఫైల్)

అమెరికాలో హైదరాబాదీ కుటుంబం సజీవ దహనం

డల్లాస్: హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం అమెరికాలో సజీవ దహనమైంది. హైదరాబాద్‌లోని సుచిత్రలో నివాసం ఉండే శ్రీవెంకట్(40), తేజస్విని(36), దంపతులు తమ ఇద్దరు పిల్లలు సిద్ధార్థ (9), మదా(7)తో కలిసి సెలవుల్లో సరదాగా గడిపేందుకు అమెరికాలోని డల్లాస్‌కు వెళ్లారు. అక్కడి నుంచి అట్లాంటాలోని తమ బంధువుల ఇంటికి కారులో వెళ్లి తిరిగి డల్లాస్‌కు వస్తుండగా గ్రీన్ కౌంటీ వద్ద వీరి కారును మినీ ట్రక్కు ఢీకొట్టింది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ మంటల్లో చిక్కుకొని నలుగురూ ప్రాణాలు కోల్పోయారు. కారు పూర్తిగా మంటల్లో కాలి బూడిద కాగా.. డిఎన్ఎ శాంపిల్స్ తీసుకుని మృతదేహాలను బంధువులకు అప్పగించనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ దుర్ఘటన గురించి తెలిసి శ్రీవెంకట్ కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. 2013లో శ్రీవెంకట్, తేజస్వినికి వివాహమైంది. దంపతులిద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్నారు.

ఇయు కమిషన్ చీఫ్‌పై 10న అవిశ్వాసం

బ్రస్సెల్స్ : యురోపియన్ యూనియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ డెర్ లేయన్ ఈ నెల 10న అవిశ్వాస తీర్మానాన్ని ఎదుర్కోనున్నారు. కోవిడ్ సమయంలో ఫార్మాస్యూటికల్ బాస్‌తో ఆమె పరస్పరం పంచుకున్న సందేశాలే ఈ అవిశ్వాస తీర్మానం పెట్టడానికి కారణంగా వుంది. ఇయు ఎంపీలు చర్చలు జరిపిన తర్వాత గురువారం అభిశంసన తీర్మానంపై ఓటింగ్ జరగనుంది. యురోపియన్ పార్లమెంట్‌లో అవిశ్వాసపు ఓటు చాలా అరుదు. ఉర్సులా సులభంగానే ఈ పరీక్షలో నెగ్గుతారని భావిస్తున్నారు. ఆమెపై పెట్టిన ఈ అభిశంసన తీర్మానమనేది ఆమె పట్ల, అమె మద్దతుదారుల పట్ల నెలకొన్న అసంతృప్తికి సూచికగా వుంది. ఫిఫ్‌జర్ వ్యాక్సిన్ రూపకర్తతో జరిపిన సంభాషణ, ఇయు నిధుల దుర్వినియోగం, జర్మనీ, రొమేనియా ఎన్నికల్లో జోక్యం వంటి పలు ఆరోపణలు ఆమెపై వున్నాయి.

ఆర్‌జెడికి మద్దతు ఇస్తాం

- అఖిలేష్ యాదవ్

లక్నో : త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో ఆర్‌జెడికి మద్దతు ఇస్తామని సమాజ్‌వాది పార్టీ అధినేత అఖిలేష్‌యాదవ్ తెలిపారు. లక్నోలో ఎస్‌పి ప్రధాన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీహార్ ఎన్నికల్లో ఆర్‌జెడికి మద్దతుగా ప్రచారం చేస్తామని, ఉత్తరప్రదేశ్‌లో బిజెపి చేసిన మోసాలు బయటపెడతామని చెప్పారు. నితీష్ పేరు ఉపయోగించుకుంటున్న బిజెపి ఎన్నికల తరువాత ఆయనను బలవంతంగా పదవీ విరమణ చేయిస్తుందని అన్నారు. దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల నుంచి బిజెపి దృష్టి మళ్లిస్తోందని అఖిలేష్ విమర్శించారు. సరైన సమయంలో ప్రజలు బిజెపికి గుణపాఠం చెబుతారని అన్నారు.

అతి పెద్ద సంస్థల అవకతవకలపై మౌనమేల? : రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : మోడీ ప్రభుత్వం ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ (ఎఫ్ అండ్ ఓ) మార్కెట్‌లోని పెద్ద సంస్థల 'తారుమారు'పై మౌనంగా ఉండటం ద్వారా పెద్ద పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ, సాధారణ మదుపరులను నష్టాల పాలు చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ విమర్శించారు. ఎఫ్ అండ్ ఓ మార్కెట్లలోని లొసుగులను తాను ఊహించానని ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు పెట్టారు. '2024లోనే స్పష్టంగా చెప్పాను. ఎఫ్‌అండ్‌ఓ మార్కెట్ 'పెద్ద పెట్టుబడిదారుల' ప్లేగ్రౌండ్‌గా మారింది. చిన్న పెట్టుబడిదారుల జేబులు నిరంతరం ఖాళీ అవుతున్నాయి' అని పేర్కొన్నారు. సెబి ఇప్పుడు జేన్ స్ట్రీట్ వేలకోట్లను తారుమారు చేసిందని అంగీకరిస్తోందని, ఇంతకాలం ఎందుకు మౌనంగా ఉండిపోయిందని ఆయన ప్రశ్నించారు. రాహుల్ తన పోస్టుకి 2024 సెప్టెంబర్ 21 నాటి పోస్టును ట్యాగ్ చేశారు. ఆ పోస్టులో రాహుల్ 'నియంత్రణ లేని ఎఫ్ అండ్ ఓ ట్రేడింగ్ ఐదేళ్లలో 45 రెట్లు పెరిగింది. 90 శాతం చిన్న పెట్టుబడిదారులు మూడేళ్లలో 1.8 లక్షల కోట్లు కోల్పోయారు' అని ఆ పోస్టులో పేర్కొన్నారు.

మరోసారి జెన్‌స్ట్రీట్ వంటి పొరపాటు జరగదు : సెబీ

మరోసారి జెన్ స్ట్రీట్ వంటి పొరపాటు జరగదని సెబీ ఛైర్మన్ తుహీన్ కాంత పాండే సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇలాంటి అవకతవకలను ఇంతకు ముందెన్నడూ చూడలేదని ఆయన తెలిపారు. ఆయన వ్యాఖ్యలపై రాహుల్‌గాంధీ స్పందించారు.

మా పిల్లల కోసమే వున్నాం.. త్వరలోనే ఖాళీ చేస్తాం ! : జస్టిస్ చంద్రచూడ్

న్యూఢిల్లీ : అనుమతించిన గడువును దాటినా అధికారిక నివాసాన్ని ఖాళీ చేయలేదనే విషయమై తలెత్తిన వివాదానికి మాజీ చీఫ్ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సోమవారం వివరణ ఇచ్చారు. తమ సామానంతా సర్దుకుని సిద్ధంగా వున్నామని, త్వరలోనే ప్రభుత్వం తమకు కల్పించిన వసతికి మారిపోతామని చెప్పారు. చంద్రచూడ్ నివాసమున్న అధికారిక బంగళాను త్వరగా ఖాళీ చేసి అప్పగించేలా చూడాల్సిందిగా సుప్రీంకోర్టు అడ్మినిస్ట్రేషన్ కేంద్రాన్ని కోరిన నేపథ్యంలో చంద్రచూడ్ ఈ వివరణ ఇవ్వాల్సి వచ్చింది.

గతేడాది నవంబరు 8న ఆయన పదవీ విరమణ చేశారు. ఈ ఏడాది మే 31కల్లా ఆయన ఆ నివాసాన్ని ఖాళీ చేయాల్సి వుంది. తన ఇద్దరు కుమార్తెలు శారీరక వైకల్యంతో బాధపడుతున్నందున వారికి వీల్‌ఛైర్లలో తిరిగేందుకు అనువుగా వుండే ఇల్లు కావాల్సి వుందని, ప్రస్తుతమున్న ఇంట్లో అలాంటి వాతావరణమే వుంటుందని, ఇప్పుడు వెళ్లే కొత్త ఇంటికి కూడా ఆ రకంగా అన్నీ తయారుచేయిస్తున్నందున ఆలస్యమైందని చంద్రచూడ్ వివరణ ఇచ్చారు. తన పిల్లలిద్దరూ నెమాలిన్ మయోపతి అనే జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్నారని, దీనివల్ల కండరాలు అత్యంత దుర్బలంగా, బలహీనంగా తయారవుతాయని, అందువల్ల వారికి ప్రత్యేక అవసరాలు వుంటాయని, వాటికోసం తల్లిదండ్రులుగా తాము ప్రత్యేకంగానే ఆలోచించాల్సి వస్తుందని ఆయన చెప్పారు. వారి చుట్టూ నిరంతరంగా వైద్యనిపుణులు, సిబ్బంది పర్యవేక్షిస్తూనే వుంటారని, ఇంట్లోని రూములనే ఐసియుగా మార్చివేశామని చెప్పారు. ఈ కారణాల వల్లే తాను వెంటనే ఈ ఇంటిని ఖాళీ చేయలేకపోయానని అన్నారు.

కన్వర్ యాత్ర పేరిట ముస్లింలపై దాడులు సరికాదు

- బికెయు జాతీయ ప్రతినిధి రాకేష్ తికాయత్

ముజఫర్ నగర్ : కన్వర్ యాత్ర పేరిట ముస్లింలపై దాడులు సరికాదని భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) జాతీయ ప్రతినిధి రాకేష్ తికాయత్ పేర్కొన్నారు. ముజఫర్‌నగర్‌లోని తన నివాసంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. కన్వర్ యాత్ర మార్గంలో కాషాయ మూకల దాడులను ఆయన ఖండించారు. ముస్లింలను లక్ష్యంగా చేసుకోవడం మాని శాంతియుత విధానాన్ని చేపట్టాలని ఆదిత్యానాథ్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వాన్ని కోరారు. కన్వర్ యాత్ర మార్గంలో హరిద్వార్‌లోని ఒక ముస్లిం కుటుంబంపై దాడి చేసి వారి వాహనాన్ని ధ్వంసం చేసిన ఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. మతం పేరుతో నినాదాలు చేపట్టవద్దని, రెచ్చగొట్టే చర్యలకు కన్వర్ యాత్రను వేదికగా మార్చవద్దని డిమాండ్ చేశారు.

Bank of India Relationship beyond banking

బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆటోనగర్ బ్రాంచి, గుంటూరు, డి.నెం.8-24-4, 2వ లైను, యస్ఆర్‌టి నగర్, మణిపురం బ్రిడ్జి దగ్గర, గుంటూరు-522001. ఫోన్: 0863-220730, 2225978

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) నిబంధనలతో చదవబడే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజలు మరియు ప్రత్యేకించి దిగువ ఋణగ్రహీత(లు) మరియు గ్యారంటార్(లు) లకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా **బ్యాంక్ ఆఫ్ ఇండియా** (హామీగల ఋణదాత)కు తనఖా ఉంచిన/ చార్జ్ చేయబడిన దిగువ పేర్కొన్న స్థిరాస్తులు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనత చేపట్టినందున **ఋణగ్రహీతలు: శ్రీ పెద్దింటి లక్ష్మణ్‌కుమార్ మరియు శ్రీ పెద్దింటి గోవిందరాజాచార్యులు** నుండి **బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆటోనగర్ శాఖ, గుంటూరు** వారికి బాకీ ఉన్న **రూ.14,51,781.90 (అక్షరాల పద్నాలుగు లక్షల యాభై ఒక్క వేల ఏడు వందల ఎనభై ఒకటి రూపాయలు మరియు తొంభై పైసలు మాత్రమే) మరియు** నెలవారీ మిగులుతో వర్తించు వడ్డీ మరియు ఖర్చులు, ఛార్జీలు రాబట్టుకొనుట కొరకు **08.08.2025**న **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగానే"** మరియు **"అక్కడ ఏది ఉంటే అలాగే"** ప్రాతిపదికన విక్రయించబడును. **రిజర్వు ధర, ఇఎండి మొత్తం మరియు ఆస్తి వివరాలు దిగువ పేర్కొనబడినవి.**

స్థిరాస్తి వివరణ

గుంటూరు జిల్లా-522002, గుంటూరు సబ్-జిల్లా, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్, అరండల్‌పేట, శ్రీనగర్, 7వ లైను, వార్డు నెం.7, బ్లాక్ నెం.12, అసెస్‌మెంట్ నెం.39902, న్యూ డోర్ నెం.32-12-961, డోర్ నెం. 7-16-280/A, టియస్ నెం.710/4 నందు **శ్రీ పెద్దింటి గోవిందరాజాచార్యులు, తండ్రి: విజయసారథి పేరునగల** 101.11 చ॥గ॥ లేదా 84.54 చ॥మీ॥ విస్తీర్ణముగల స్థలము మరియు అందులో ప్రతీది 720 చ॥అ॥ ప్లింత్ ఏరియా కలిగిన గ్రౌండ్ ఫ్లోర్ మరియు ఫస్ట్ ఫ్లోర్ రెసిడెన్షియల్ భవనము (G+1)కు సంబంధించిన యావదాస్తి. **ఆస్తికి సరిహద్దులు: తూర్పు:** ఆళ్ళ వాసుదేవరావు యొక్క ఆస్తి; **దక్షిణం:** కనిగిరి బాపనమ్మ యొక్క ఇల్లు, ఉమ్మడి మార్గము మరియు 4 అ॥ వెడల్పుగల గల్లీ; **పడమర:** పక్కిల భారతీ యొక్క ఇల్లు; **ఉత్తరం:** కుంగితల హనుమంతరావు యొక్క ఇల్లు. **ఆస్తి యొక్క కో-ఆర్డినేట్స్: అక్షాంశము: 16'3090".20082°N, రేఖాంశము: 80.4414' E.**

రిజర్వుధర: రూ.42,28,000/- ఇఎండి రిజర్వుధర యొక్క 10% అనగా : రూ.4,22,800/-

ఇ-వేలం తేదీ & సమయం: 08-08-2025 న ఉ॥ 11.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

అధీకృత అధికారి యొక్క ఉత్తమ పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు పైన ఉదహరించిన ఆస్తిపై ఎటువంటి తాకట్టు రుణభారాలు లేవు అయితే ఆసక్తిగల బిడ్డర్లు రుణభారాలు, ఆస్తి యొక్క టైటిల్ మరియు వాటిని పరిశీలించుట మరియు సంతృప్తి చెందుటకు సంబంధించి వారు స్వయంగా వ్యక్తిగతంగా విచారణ చేపట్టగలరు. వేలం ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకం / బిడ్డింగ్ ద్వారా ఉండును మరియు వెబ్‌సైట్: **https://baanknet.com** ద్వారా "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ప్రక్రియ" ద్వారా మాత్రమే జరుగును. అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు **https://www.bankofindia.co.in/tenders** లో ఇవ్వబడిన లింక్‌ను దయచేసి పరిశీలించగలరు మరియు ఆసక్తిగల కొనుగోలుదారులు దిగువ సంతకందారుని అతని **ఫోన్ నెం. 0863-2225978 మరియు శ్రీ జి.రంజన్ కుసుమ కుమార్, సీనియర్ బ్రాంచ్ మేనేజర్, ఆటోనగర్ బ్రాంచి వారిని వారి మొబైల్: 8500577348** పై సంప్రదించవచ్చును. **ఇ-వేలం తేది & సమయం: 08.08.2025న ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు.** (ప్రతి 10 నిమిషాల ఆటో అపరిమిత పొడిగింపుతో)

ప్రియమైన అయ్యా/అమ్మా,

రుణగ్రహీతలు/ గ్యారంటార్లకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 మరియు అందులో ఏర్పరిచిన రూల్స్ క్రింద ఇట్టి అమ్మకం నోటీసు జారీచేయుటకు మరియు అమ్మకం యొక్క అన్ని అధికారాలు ఉపయోగించుటకు **బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుకు అన్ని హక్కులు కలవు. పైన పేర్కొనబడిన బ్యాంకు ద్వారా మంజూరు చేయబడిన అడ్వాన్సులకు సంబంధించి చెల్లించవలసిన బాకీలు మరియు నెలసరి మిగులుతో వడ్డీ, ఖర్చులు మరియు చార్జీలు మొదలగువాటిని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, **60 రోజులలో**పు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించవలసిందిగా సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంకు వారు **డిమాండు నోటీసు తేది: 31.12.2024** జారీ చేసారు. 60 రోజులు గడిచిన తర్వాత కూడా మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైనారు. కావున, సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను అధీకృత అధికారి ఉపయోగించుకుంటూ **22.04.2025న** పైన పేర్కొనబడిన షెడ్యూలులో మరింత ప్రత్యేకంగా వివరించిన విధంగా హామీగల ఆస్తులను స్వాధీనపరచుకున్నారు. ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా అమ్మకం కొరకు నిర్ధారించిన తేదీలోపు పైన పేర్కొనబడిన విధంగా వాటిని చెల్లించవలసిందిగా మిమ్ములను కోరడం జరుగుచున్నది. విఫలమైన యెడల ఆస్తి విక్రయించబడును మరియు ఒకవేళ ఏదేని బ్యాలెన్స్ ఉంటే వడ్డీ మరియు ఖర్చుతో మీ నుండి రాబట్టుకోవడం జరుగుతుంది. డిమాండు నోటీసుకు స్వాధీనత చేపట్టుటకు, వాల్యుయేషన్ మరియు ఆస్తుల అమ్మకం మొదలగు వాటికి సంబంధించిన అన్ని ఖర్చులను దిగువ సంతకందారుచే రాబట్టబడే అమ్మకం ప్రొసీడింగ్స్ నుండి ముందుగా తగ్గించడం జరుగుతుంది మరియు అమ్మకం ప్రొసీడ్స్ యొక్క బ్యాలెన్స్‌ను పైన పేర్కొనబడిన విధంగా మీ బాకీల నిమిత్తం సర్దుబాటు చేయడం జరుగుతుందని దయచేసి గమనించగలరు. బయానా సొమ్ము ధరావతు సహా నియమనిబంధనల ప్రకారం నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు మీకు స్వేచ్ఛ కలదు.

తేది: 07.07.2025, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

equitas Equitas Small Finance Bank

ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (గతంలో ఈక్విటాస్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది)
రిజిష్టర్డు ఆఫీస్: నెం. 769, స్పెన్సర్స్ ప్లాజా, 4వ అంతస్తు, ఫేజ్ -II, అన్న సాలై, చెన్నై-600002.

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ రూల్ 8 (1) క్రింద) స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ సంతకందారు మెసర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటీ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) ప్రకారం మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని (రూల్ 3) తో చదవగల సెక్షన్ 13(12) కు అనుబంధమైన నిబంధన 3 ప్రకారం సంక్రమించిన అధికారాములతో సదరు నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొనబడిన మొత్తమును, దానిపై వడ్డీతో కలిపి చెల్లించవలసినదిగా ఈ క్రింది పేర్కొనబడిన రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేయడమైంది. రుణగ్రహీతలు సదరు బకాయి సొమ్మును తిరిగిచెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూలు 8 ప్రకారము క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనంలోకి తీసుకోవడమైనదని ఈ క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతలు మరియు యావన్మంది ప్రజానీకమునకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతలు సాధారణ ప్రజానీకమును ఇందుమూలంగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదనియు మరియు సదరు ఆస్తులతో జరిపే ఏ లావాదేవీలైనా క్రింద పేర్కొనబడిన రుణగ్రహీతల బాకీ మొత్తాలు, వడ్డీ, ఇతర ఖర్చులు మొదలైనవి మెసర్స్ ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లింపులకు లోబడి ఉంటాయి. చట్టంలోని సెక్షన్ 13, సబ్ సెక్షన్ (8)ప్రకారం రుణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోడానికి శ్రద్ధ వహించవలెను.

క్ర సం.	రుణగ్రహీతలు/ హామీదారుల పేర్లు	సెక్యూర్డ్ ఆస్తి యొక్క వివరణ (స్థిరాస్తి)	డిమాండ్ నోటీసు తేది మరియు బకాయి	స్వాధీనంలోకి తీసుకున్న తేది
1	బ్రాంచ్ - తెనాలి రుణ నెం: 700009241290 రుణగ్రహీత: శ్రీ.గడ్డం వెంకట్ సహ-రుణగ్రహీత: శ్రీమతి గడ్డం రాణెమ్మ	ఐటం-1: గోదవర్రు గ్రామ పంచాయతీ & గ్రామం, దుగ్గిరాల మండలం, దుగ్గిరాల సబ్ రిజిస్ట్రీ, గుంటూరు జిల్లా-522305 పరిధిలోని డి.నెం.54-5లోని 480చ.అ.ల ఆర్‌సిసి ఇంటి యొక్క ప్లింత్ ఏరియాతో మరియు 145చ.గ.లు లేదా 121.23 చ.మీ.లు లేదా 1305 చ.అ.ల ఇంటి సైట్ విస్తీర్ణంతో (పన్ను రసీదు ప్రకారం) అసెస్‌మెంట్ నెం.343, డోర్ నెం.6-29 కలిగిన నివాస ఇంటి మొత్తం, దిగువ సరిహద్దులను కలిగి ఉంది. ఉత్తరం: పంచాయితీ బజార్, దక్షిణం: గడ్డం కోటేశ్వరరావు ఆస్తి, తూర్పు: గడ్డం చినగోవింద ఆస్తి, పడమర: వెల్ (బావి). మొత్తం విస్తీర్ణం:1305 చ.అ.లు దుగ్గిరాల మరియు గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోకలదు.	20.11.2024 & 958144	02.07.2025
2	బ్రాంచ్ - తెనాలి రుణ నెం: 700008942042 రుణగ్రహీత: శ్రీ. జలది రత్నాకర్ సహ-రుణగ్రహీత: శ్రీమతి జలది సౌదామణి, శ్రీమతి మేడేపల్లి శివ శ్రావణి	షెడ్యూలు-1: అంబేద్కర్ నగర్, గ్రామ పంచాయితీ హెచ్/ఓ సుందూరు గ్రామం, సుందూరు మండలం, తెనాలి వెస్ట్ సబ్ రిజిస్ట్రీ, గతంలో గుంటూరు జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా - 522318 పరిధిలోని డి.నెం.38/1లోని 110 చ.గ.లు లేదా 91.97 చ.మీ.లు లేదా 990చ.అ.ల విస్తీర్ణంతో (పన్ను రసీదు ప్రకారం) అసెస్‌మెంట్ నెం.411, డోర్ నెం.4-60 కలిగిన నివాస ఇంటి మొత్తం, దిగువ సరిహద్దులను కలిగి ఉంది: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు : మన్నవ హరిప్రసాద్ రావు ఆస్తి, మళ్ళీ తూర్పు: కురుకుట్ల చిన్న పాములు ఆస్తి, పడమర: జాలాది దానమ్మ స్థలం. గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్ జిల్లా తెనాలి పశ్చిమ మరియు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో కలదు. విస్తీర్ణం (చ.అ.లు): 990	20.02.2025 & 1348641	02.07.2025
3.	బ్రాంచ్ - గుంటూరు రుణ నెం: SEGNTUR0359267 రుణగ్రహీత: శ్రీ నక్కా వెంకటేశ్వరరావు సహ-రుణగ్రహీత: శ్రీమతి నక్కా దనలక్ష్మి	ఐటం-1: కోవెలమూడి గ్రామ పంచాయితీ, వట్టిచెరుకూరు మండలం, చేబ్రోలు ఎస్ఆర్ఓ, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలోని ఆర్ఎస్ నెం.62/1లోని 145 చ.గ.లు లేదా 121.1 చ.మీ.ల విస్తీర్ణంతో అసెస్‌మెంట్ నెం.260, డి.నెం.2-8 కలిగిన నివాస ఇల్లు, దిగువ సరిహద్దులను కలిగి ఉంది: ఉత్తరం : పంచాయితీ బజార్ 60 లింకులు, దక్షిణం: మాటంకి సుబ్బారావు ఆస్తి సరిహద్దు 60 లింకులు, తూర్పు: నక్కా శివయ్య ఆస్తి సరిహద్దు 50 లింకులు, పడమర: పల్లా వెంకటేశ్వర రావు ఆస్తి సరిహద్దు 50 లింకులు. కొలతలు: విస్తీర్ణం 145 చ.గ.లు లేదా 121.1 చ.మీ.లతో చేబ్రోలు ఉప-రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా పరిధిలో కలదు.	19.03.2025 & 626535	05.07.2025

తేది: 08-07-2025, ప్రదేశం: గుంటూరు — అధీకృత అధికారి, ఈక్విటాస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

డిసిబి బ్యాంక్ లిమిటెడ్
జ్యోతి మజెస్టిక్, బంజారా హిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034.

DCB BANK

ఇ-వేలం అమ్మకపు ప్రకటన
సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9(1) క్రింద

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, డిసిబి బ్యాంకు లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడిన దిగువ ఈక్విటబ్లి ఆస్తిని అధీకృత అధికారిచే 23 జూలై, 2024న ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్‌అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనం** చేసుకోబడినవి. ఆస్తి అమ్మకం దిగువ పట్టికలో పేర్కొన్న బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులతో 30 జూలై, 2025 నాటికి **రూ.63,84,612/-** (రూపాయలు అరవైమూడు లక్షల ఎనభైనాలుగువేల ఆరువందల పన్నెండు) రికవరీ కొరకు ఇ-వేలం ద్వారా నిర్వహించబడును. అమ్మకం "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే" ప్రతిపాదికన ఉంటుంది. దిగువ పేర్కొన్న ఆస్తి వేలం అమ్మకం గురించిన సదరు రుణం యొక్క రుణగ్రహీత & సహ-రుణగ్రహీతకు ఈ నోటీసుగా కూడా ఉంటుంది, ఒకవేళ బాకీపడిన బకాయిలు పూర్తిగా చెల్లించకపోతే.

రుణగ్రహీతలు & హామీదారుల పేరు: శ్రీమతి పద్మావతి చిట్టజల్లు, రాజాబాబు చిట్టాలు, సందీప్ చిట్టాలు మరియు శ్రీ గోల్డ్ కవరింగ్ వర్క్ (రుణ నెం:DRBLVIA00 405245), అందరి నివాసం: 20-110, గాంధీ నగర్, మచిలీపట్నం, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్: 521002 మరియు **ఇక్కడ కూడా:** ఇ.నెం.14-196/7 (పాత నెం.14-198/2/శ్రీ) ప్లాట్ నెం. 142, డోర్ నెం.20/118, ప్లాట్ నెం: 17, గాంధీ నగర్, వార్డ్ నెం.20, మచిలీపట్నం, కృష్ణా జిల్లా, మచిలీపట్నం-521002, ఆంధ్రప్రదేశ్.

తనఖాకు సంబంధించి ఆస్తుల వివరణ: (తేది.18.07.2008 నాటి గిఫ్ట్ డీడ్ ప్రకారం షెడ్యూల్): బసవన్న టెంపుల్ స్ట్రీట్, అవెన్యూరోడ్ క్రాస్, కార్పొరేషన్ డివిజన్ నెం.26, బెంగళూరు పరిధిలోని మున్సిపల్ పాత నెం.1, న్యూ నెం.89 కలిగిన అందులోని గ్రౌండ్ ఫ్లోర్‌లోని షాప్ మరియు మొదటి అంతస్తులోని ఆఫీసు కలిగియున్న వ్యవసాయేతర ఆవరణ మొత్తం భాగం, విస్తీర్ణం తూర్పు నుండిపడమర: 9 మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 20.6 మరియు వీటికిసరిహద్దులు: ఉత్తరం: మహేంద్ర కుమార్ మరియు ఇషల్ కుమార్ ఆధీనంలో షాప్ నెం.89 యొక్క మిగిలిన భాగం, దక్షిణం: బసవన్న టెంపుల్ స్ట్రీట్; తూర్పు: ఎస్.పి.హరినాథ శెట్టి మరియు బి.జయలక్ష్మి ఆధీనంలో షాప్ నెం.604, పడమర: హరీష్ నాగ్‌పాల్ ఆధీనంలోని షాప్ నెం.89 యొక్క మిగిలిన భాగం.

రిజర్వు ధర	ధరావత్తు	తనిఖీ తేది & సమయం	అమ్మకం తేది & సమయం
Rs. 51,50,000/-	Rs. 5,15,000/-	15 జూలై 2025 ఉ.11.00 నుండి సా.4.00 వరకు	29 జూలై 2025న ఉ. 11.30 నుండి

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత, హామీదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, డిసిబి బ్యాంకు లిమిటెడ్‌కు తాకట్టుపెట్టబడిన దిగువ ఈక్విటబ్లి ఆస్తిని అధీకృత అధికారిచే 23 జూలై, 2024న ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్‌అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాల క్రింద బ్యాంకు యొక్క అధీకృత అధికారి **భౌతికంగా స్వాధీనం** చేసుకోబడినవి. ఆస్తి అమ్మకం దిగువ పట్టికలో పేర్కొన్న బకాయిలు మరియు తదుపరి వడ్డీ, చార్జీలు మరియు ఖర్చులతో 30 జూలై, 2025 నాటికి **రూ.38,50,728/- (రూపాయలు ముప్పైఎనిమిది లక్షల యాభైవేల ఏడువందల ఇరవైఎనిమిది పన్నెండు)** రికవరీ కొరకు ఇ-వేలం ద్వారా నిర్వహించబడును. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే"** ప్రతిపాదికన ఉంటుంది. దిగువ పేర్కొన్న ఆస్తి వేలం అమ్మకం గురించిన సదరు రుణం యొక్క రుణగ్రహీత & సహ-రుణగ్రహీతకు ఈ నోటీసుగా కూడా ఉంటుంది, ఒకవేళ బాకీపడిన బకాయిలు పూర్తిగా చెల్లించకపోతే.

రుణగ్రహీతలు & హామీదారుల పేరు: రుణగ్రహీత పేరు & వివరాలు: 1) అప్పారావు పిల్ల (రుణగ్రహీత) 2) పిల్ల రామలక్ష్మి (సహ-రుణగ్రహీత) 3) పిల్ల అప్పలస్వామి (సహ-రుణగ్రహీత) 4) పిల్ల సన్నాయమ్మ (సహ-రుణగ్రహీత) (రుణ నెం:DRHLVIA00443063)

తనఖాకు సంబంధించి ఆస్తుల వివరణ: రామాలయం వీధి లోపలి భాగంలో, పోతినవారి వీధి, కొత్తపేట, ఎస్ఆర్ఓ విజయవాడ లిమిట్స్‌లోపు, క్రిష్ణ జిల్లాలోని ఎంపీఎల్ వార్డ్ నం.3, ప్రస్తుత ఎంపీఎల్ వార్డ్ నెం.38, రెవెన్యూ వార్డ్ నం.1, బ్లాక్ నెం.11, ఎన్.టి.ఎస్.నెం.662, పాత అసిస్ట్ నెం.1721, తదుపరి అసిస్ట్ నెం.1721, కొత్త అసిస్ట్ నెం.21537, పాత డోర్ నెం:2/33, కొత్త డోర్ నెం:9-11-3తో 2వ ఐటం కలిగియున్న 75.1 చ.గ.ల పూర్తి విస్తీర్ణంలోని 4.1 చ.గ.లు మరియు 71.0 చ.గ.ల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్ట్ బిల్డింగ్ మొత్తం. సరిహద్దులు: షెడ్యూల్: ఐటం నెం.1: భవనం కోసం 71.0 చదరపు గజాలు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: మున్సిపల్ రోడ్డు, తమ్మినా అచ్చమ్మ మరియు ఇతరుల ఆస్తులు, పడమర: తమ్మినా ఎన్.డి.విహైమావతి ఆస్తి, ఉత్తరం: 2వ ఐటంకు చెందిన ఆస్తి. ఐటం నెం.2: 8.2 చ.గ.లకుగాను 4.1 చ.గ.ల విస్తీర్ణంలోని 1/2 విడదీయలేని భాగం. ఐటం నెం.1 దారి, తూర్పు: మున్సిపల్ రోడ్డు, దక్షిణం: ఐటం నెం.1, పడమర: తమ్మినా ఎన్.డి.విహైమావతి ఆస్తి, ఉత్తరం: పోతిన గోపాలరావు ఆస్తి.

రిజర్వు ధర	ధరావత్తు	తనిఖీ తేది & సమయం	అమ్మకం తేది & సమయం
Rs. 12,00,000/-	Rs. 1,20,000/-	15.07.2025 (ఉ.11గ.ల నుండి సా.4 వరకు)	29-07-2025న ఉ.11:30 గంటల నుండి

ధరావత్తు దాఖలుచేయు తేది & సమయం: పాల్గొను కెవైసిఅభ్యర్థన లేఖ, పాన్‌కార్డు, ధరావత్తు రుజుతో **28 జూలై, 2025న సా.5.00గం.లకు** లేదా ముందుగా సమర్పించాలి, సంప్రదించు పేరు & నెం: తుమ్మల మురళీ & 9963843212

ఆసక్తిగల కొనుగోలు/ బిడ్డరుదారులు బెనిఫిషియరీ పేరు డిసిబి బ్యాంక్, ఖాతా పేరు: డిసిబి బ్యాంక్, లోన్ అకౌంట్ నేమ్, ఖాతా నెం.డిసిబి బ్యాంక్ లోన్ **అకౌంట్ నెంబరు.: IFSC కోడ్: DCBL0000037**, లోయర్ ప్యారెల్ బ్రాంచ్ వారిపేరులో **డిడి/ఎన్ఇఎఫ్టీ/ ఆర్టీజిఎస్** ద్వారా ధరావత్తును డిపాజిట్ చేయాలి.

ఇ-వేలం నియమ నిబంధనలు దిగువ విధంగా కలవు:

1) ఇ-వేలం అనునది "ఎక్కడ ఎలా ఉన్నది మరియు అక్కడ అలాగే ప్రతిపాదికన" మరియు **'ఆన్‌లైన్'** ద్వారా నిర్వహించబడును. వేలం అనునది బ్యాంకు వారి ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ మెసర్స్ ఫోర్‌క్లోజర్ ఇండియా (సంప్రదించు నెం....... లేదా వారి వెబ్‌పోర్టల్: **https://www.bankauctions.com**) ద్వారా నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలం బిడ్ ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు పత్రం **https://www.bankauctions.com** లో లభించును.

2) అధీకృత అధికారికి ఉన్నంత సమాచారం మేరకు ఆస్తి/ల పై ఏలాంటి రుణభారాలు లేవు, అయితే, ఆసక్తిగల బిడ్డరుదారులు రుణభారాలు, వేలంకు ఉంచబడిన ఆస్తులయొక్క టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిలు/హక్కులు/ బకాయిల గురించిన వారిబిడ్ సమర్పించుటకు ముందుగా స్వతంత్రంగా విచారణ చేసుకోవాలి. ఇ-వేలం ప్రకటన ఏలాంటి కాన్‌స్టిట్యూట్ మరియు ఏదేని నిబద్ధత లేదా బ్యాంకు యొక్క ఏదేని రిప్రజంటేషన్‌ను కలిగి ఉండదు. ఆస్తిని బ్యాంకు తెలిసిన మరియు తెలియని అన్ని ప్రస్తుత మరియు భవిష్యత్తు రుణభారాలతో విక్రయించబడును. అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటర్ ఏదేని థర్డ్ పార్టీ క్లెయిలు/ హక్కులు/ బకాయిలకు బాధ్యత వహించదు.

3) ధరావత్తును సఫలీకృతంకాని బిడ్లకు ఏదేని వడ్డీలేకుండా ఇవ్వబడును. ఎటువంటి కారణాలు తెలుపకుండానే ఏదేని లేదా అన్ని ఆఫర్లు అమోదించు లేదా తిరస్కరించు లేదా అమ్మకం వాయిదా/నిలిపివేయు హక్కు క్రింది సంతకందారునికి ఉంది. ఒకవేళ ఆఫర్ ఆమోదిస్తే, వేలం రోజున వెంటనే అమ్మకం ధరలో 25% (దరావత్తును తీసివేసి) కొనుగోలుదారు డిపాజిట్ చేయాలి మరియు వాటిని డిపాజిట్‌చేయుటలో కొనుగోలు విఫలం చెందితే, డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. కొనుగోలు ధరలో మిగిలిన మొత్తాలు అమ్మకం నిర్ధారణ యొక్క 15 రోజున లేదా ముందుగా చెల్లించాలి. నిర్ణీత వ్యవధిలోపు చెల్లింపు డిఫాల్ట్ విషయంలో డిపాజిట్ మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును. ఏదేని ఇతర చట్టబద్ధమైన బకాయిలు/పన్నులు/స్టాంప్ డ్యూటీ/ రిజిస్ట్రేషన్ ఫీజు/ట్రాన్స్‌ఫర్ ఫీజును కొనుగోలుదారు వేరుగా భరించాలి.

4) ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్సియల్‌అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటి ఇంట్రెస్ట్ చట్టం, 2002 క్రింద నిర్దేశించిన రూల్స్/ నియమాలకు లోబడి అమ్మకం ఉంటుంది.

తేది: 08-07-2025
ప్రదేశం: విజయవాడ, బెంగళూరు

సం/- అధీకృత అధికారి,
డిసిబి బ్యాంక్ లిమిటెడ్

ఐసిసి కొత్త సిఇఒగా సంజోగ్ గుప్తా

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) కొత్త సిఇఒగా మీడియా మొఘల్ సంజోగ్ గుప్తాను నియమించింది. ఈ ఏడాది మార్చిలో కొత్త సిఇఒ రిక్రూట్మెంట్ ప్రొసెస్ ప్రారంభమైంది.. జియోస్టార్‌లో స్పోర్ట్స్ అండ్ లైవ్ ఎక్స్‌పీరియెన్స్ సిఇఒగా చేశారాయన. ఐసిసి సిఇఒగా ఆయన తక్షణమే బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుత ఐసిసి ఛైర్మన్‌గా జేషా కొనసాగుతున్న విషయం తెలిసిందే. సిఇఒ పోస్టు కోసం సుమారు 25 దేశాల నుంచి 2500 అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 12 మంది అభ్యర్థులను షార్ట్ లిస్టు చేశారు. క్రీడా పరిపాలనా సంఘాలు, సీనియర్ కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లు కూడా సిఇఒ పోస్టు కోసం పోటీ పడ్డారు. ఐసిసి కమిటీలో డిప్యూటీ ఛైర్మన్ ఇమ్రాన్ ఖవాజా, ఇసిబి ఛైర్మన్ రిచర్డ్ థాంప్సన్, ఎస్ఎల్‌సి ప్రెసిడెంట్ షమ్మి సిల్వా, బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా ఉన్నారు. కమిటీ ప్రతిపాదించిన పేరును ఛైర్మన్ జేషా ఆమోదం చేశారు.

పలాస జీడిపప్పుకు జాతీయ అవార్డు

ప్రజాశక్తి - శ్రీకాకుళం

పలాస జీడిపప్పుకు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. రైతుల అకుంఠిత దీక్ష, అధికార యంత్రాంగం కృషి, పటిష్టమైన ప్రణాళికల ఫలితంగా వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ (ఒడిఒపి) కార్యక్రమంలో భాగంగా పలాస జీడిపప్పుకు జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డు లభించింది. ఈనెల 14న ఢిల్లీలో నిర్వహించనున్న జాతీయ స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఉద్యాన అధికారి రత్నాల వరప్రసాద్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందుకోనున్నారు. పలాస జీడిపప్పుకు అవార్డు వరించడంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా అధికారులను అభినందించారు.

యువతకు కువైట్‌లో ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

నిర్మాణ రంగంలో అనుభవం ఉన్న యువతకు నిర్మాణ రంగ ఉద్యోగ అవకాశాలు కువైట్ లో కల్పించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి బండ్ల హరికృష్ణ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ధట్ రుయా వారి భాగస్వామ్యంతో కువైట్ లోని నిర్మాణ రంగంలో నైపుణ్య ఉద్యోగాల కోసం అవకాశాలు కల్పిస్తోందన్నారు. రాష్ట్రానికి చెందిన అనుభవజ్ఞులైన నిర్మాణ కార్మికులకు విదేశీ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగా సిరామిక్ ఫ్లోరింగ్, పెయింటింగ్, ఎలక్ట్రికల్, లేదా సీలింగ్ వర్క్ లో ఐటిఐ, డిప్లమా కలిగి ఉండి 3 నుంచి 5 సంవత్సరాలు అనుభవం ఉన్న 25 నుంచి 50 మధ్య వయసు కలిగిన పురుష అభ్యర్థుల నుంచి ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ ఉద్యోగాలు రెండు సంవత్సరాల కాంట్రాక్టు మీద పనిచేయాల్సి ఉంటుంది అన్నారు. కువైట్ దినార్లు సుమారుగా నెలకు రూ. 56 వేల నుంచి 70 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందన్నారు. వీసా ప్రాసెసింగ్, విమాన టికెట్లు, వైద్య సదుపాయాలు, వసతి వంటి ఏర్పాట్లను కంపెనీ వారు చెల్లిస్తారన్నారు. అభ్యర్థులు చెల్లుబాటు అయ్యే ధ్రువీకరణ పత్రాలు సమర్పించాలన్నారు.

50 రోజుల్లో 70 మంది ఆరోగ్య కార్యకర్తల హత్య

- గాజా వైద్య వ్యవస్థపై ఇజ్రాయెల్ దాడులు
- 1500 మందిని పొట్టనపెట్టుకున్న నెతన్యాహు సర్కార్

గాజా : గాజా ప్రాంతంలోని హాస్పిటల్ డైరెక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలను ఇజ్రాయెల్ సైన్యం దారుణంగా హత్య చేస్తోంది. మరికొంతమందిని అరెస్ట్ చేసింది. తాజాగా ఇండోనేషియన్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ మర్వాన్ అల్ సుల్తాన్‌ను హత్య చేసింది. ఉత్తర గాజాలో మిగిలిన ఇద్దరు గుండె వైద్య నిపుణుల్లో మర్వాన్ ఒకరు. ఆయన రోగుల సంరక్షణ, భవిష్యత్ ఆరోగ్య కార్యకర్తల శిక్షణ తన జీవితాన్ని అంకితం చేశారు. గత 50 రోజుల్లో ఇజ్రాయెల్ సైన్యం 70 మంది ఆరోగ్య కార్యకర్తలను హత్య చేసిందని హెల్త్‌కేర్ వర్కర్స్‌వాచ్ సంస్థ ప్రకటించింది. ఈ దాడులు ఆరోగ్య నిపుణుల ప్రాణాలను తీయడంతోపాటు వారి దశాబ్దాల అనుభవాలను నాశనం చేస్తున్నాయని ఆ సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.

డైరెక్టర్ల అరెస్ట్ :

అల్-అవ్దా హాస్పిటల్ డైరెక్టర్ అహ్మద్ ముహన్నా, మరో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ హుస్సామ్ వంటి ప్రముఖ డాక్టర్లను ఇజ్రాయిల్ సైన్యం జైలులో పెట్టింది. 2023 అక్టోబర్ నుంచి ఇప్పటివరకు 1,500 మంది పాలస్తీనియన్ ఆరోగ్య కార్యకర్తలు హత్యకు గురయ్యారు. 185 మంది జైళ్లలో ఉన్నారని 25 సంస్థలు ఒక ఉమ్మడి ప్రకటనలో తెలిపాయి. వీరిలో చాలామంది వేధింపులకు గురయ్యారని, కొందరు జైలులోనే మరణించారని పేర్కొన్నాయి..



ఇజ్రాయిల్ దాడుల్లో మరణించిన పాలస్తీనా డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలు

దాడులను ఖండించిన బ్రిటిష్ డాక్టర్లు

బ్రిటిష్ మెడికల్ అసోసియేషన్ (బిఎంఎ) గత నెలలో లివర్‌పూల్‌లో జరిగిన సమావేశంలో పాలస్తీనాలో ఆరోగ్య వ్యవస్థపై దాడులను ఖండిస్తూ ఐదు తీర్మానాలను ఆమోదించింది. ఈ తీర్మానాల్లో ఇజ్రాయెల్ చర్యలను అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసిజె), అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసిసి) మార్గదర్శకాల ప్రకారం ఖండించాలని బ్రిటిష్ ప్రభుత్వాన్ని కోరాయి. బిఎంఎ సభ్యులు ఇజ్రాయెల్ మెడికల్ అసోసియేషన్‌తో సంబంధాలను తెంచుకోవాలని నిర్ణయించారు. ఇజ్రాయెల్‌కు మద్దతిచ్చే పాలంటిర్ సంస్థను బ్రిటిష్ నేషనల్ హెల్త్ సర్వీస్‌లో చేర్చడాన్ని ఆ సంస్థలు వ్యతిరేకించాయి.

సామాజిక న్యాయ హాస్టల్స్

- తమిళనాడులో ప్రభుత్వ వసతి గృహాల పేరు మార్పు

చెన్నై : తమిళనాడులో ప్రభుత్వం నిర్వహించే అన్ని పేద, అణగారిన వర్గాలకు చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థుల వసతి గృహాల పేరు మార్పు చేశారు. ఇక నుంచి వీటిని సమూగ నీతి విదుతిగళ్ (సామాజిక న్యాయ హాస్టల్స్)గా పిలవనున్నారు. ఈ విషయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సోమవారం ప్రకటించారు. రాష్ట్రంలో వివిధ విభాగాల్లో మొత్తం 2,739 ప్రభుత్వ హాస్టల్స్ ఉన్నాయి. వీటి ద్వారా 1.79 లక్షల మంది విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారు. మద్రాస్ హైకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి కె.చంద్రు నేతృత్వంలోని కమిటీ చేసిన సిఫార్సుల మేరకు హాస్టల్స్ పేరు మార్పు నిర్ణయం తీసుకున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారు. విద్యాసంస్థల్లో విద్యార్థుల మధ్య కుల, జాతి భేదాలను తొలగించే చర్యలపై ప్రభుత్వానికి సలహాలు ఇవ్వడానికి ఈ కమిటీని ఏర్పాటు చేశారు. 'రాష్ట్రవ్యాప్తంగా అణగారిన వర్గాల విద్యార్థుల జీవితాల్లో వెలుగును తీసుకువస్తున్నప్పటికీ, సమానత్వ సమాజాన్ని సృష్టించడానికి మతపరమైన, కులపరమైన గుర్తులను తొలగించడం కూడా చాలా అవసరం. ఈ లక్ష్యంతోనే తమిళనాడు ప్రభుత్వం హాస్టల్స్‌కు పేరు మార్చాలని నిర్ణయించింది' అని శ్రీ స్టాలిన్ ఒక ప్రకటనలో తెలిపారు. పేరు మార్పు తప్ప, విద్యార్థుల హక్కులు, వారి ప్రయోజనాలు, ఇతర సహాయం అలాగే కొనసాగుతాయని తెలిపారు. అలాగే, రాష్ట్రంలో కొన్ని హాస్టల్స్‌కు ప్రముఖ నాయకుల పేర్లు ఉన్నాయని, వీటిని సామాజిక న్యాయ హాస్టల్ అనే పేరుతో పాటు, ఆ నాయకున్ని పేరుతోనూ పిలుస్తారని ముఖ్యమంత్రి తెలిపారు.

బాలిక అదృశ్యం

- పోలీసు స్టేషన్ వద్ద ఆందోళన
- పోలీసుల అదుపులో ముగ్గురు యువకులు

ప్రజాశక్తి- వేంపల్లె

వైఎస్ఆర్ కడప జిల్లా వేంపల్లె పంచాయతీ పరిధిలోని పక్కీర్‌పల్లెకు చెందిన బాలిక అదృశ్యమైంది. దీంతో, బాలిక ఆచూకీ కనుగొనాలని కోరుతూ గ్రామస్తులు, బంధువులు, కుటుంబసభ్యులు పోలీస్ స్టేషన్ పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో, అనుమానిత ముగ్గురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బాలిక కుటుంబసభ్యుల కథనం ప్రకారం... పక్కీర్‌పల్లెకు చెందిన భార్యాభర్తలు గొర్రెలను మేపుకొని జీవనం సాగిస్తోంది. వారికి 18 ఏళ్ల బాలిక ఉంది. భార్యాభర్తలు సొంత పనిపై బయటకు వెళ్లారు. దీంతో, వారి కుమార్తె చింతలమడుగుపల్లె సమీపంలోని బట్లలకోనకు గొర్రెలను మేత కోసం తీసుకెళ్లింది. అయితే, సాయంత్రం ఐదు గంటలైనా ఆ బాలిక తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు గుట్టల ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోయింది. దీంతో, పోలీసులకు సమాచారం ఇచ్చారు. సిఐ నరసింహులు, సిబ్బందితోపాటు బాలిక తల్లిదండ్రులు, బంధువులు చుట్టుపక్కల ప్రాంతాల్లోని కొండల్లో గాలించారు. గొర్రెలు కనిపించాయిగానీ బాలిక కనిపించలేదు. మద్యం తాగుతూ అదే ప్రాంతంలో చింతలమడుగుపల్లెకు చెందిన ముగ్గురు యువకులు కనిపించడంతో బాలిక తల్లిదండ్రులకు అనుమానం వచ్చింది. వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని ప్రశ్నించారు. వారి ఫోన్ వాట్సాప్ స్టేటస్‌లో బాలికకు సంబంధించి వీడియో కనిపించింది. దీంతో, ముగ్గురునీ పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. బాలిక కనపడకపోవడంతో పోలీసు స్టేషన్ వద్దకు బాలిక బంధువులు, కుటుంబసభ్యులు, పక్కీర్‌పల్లె గ్రామస్తులు పెద్ద సంఖ్యలో ఆందోళనకు చేపట్టారు. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ కిటికీలు ధ్వంసమయ్యాయి. బాలిక ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సిఐ నర్సింహులు తెలిపారు. బాలిక తల్లిదండ్రులు, బంధువులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

ముల్డర్ ట్రిపుల్ సెంచరీ

- దక్షిణాఫ్రికా 626/5డిక్లేర్డ్

బులవాయో: దక్షిణాఫ్రికాకు చెందిన ముల్డర్ కెప్టెన్‌గా తొలి మ్యాచ్‌లోనే ట్రిపుల్ సెంచరీతో చెలరేగాడు. జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్టులో ముల్డర్ విధ్వంసక బ్యాటింగ్‌తో దడ పుట్టించాడు. దాంతో, సఫారీల తరపున టెస్టుల్లో అత్యధిక స్కోర్ కొట్టిన తొలి ఆటగాడిగా ముల్డర్ నిలిచాడు. 367 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. 400 పరుగులు పూర్తయి బ్రియాన్ లారా పేరిట ఉన్న రికార్డును కనుమరుగు చేస్తాడనుకున్న దశలో ఇన్నింగ్స్‌ను డిక్లేర్డ్ చేశాడు. బులవయాలోని క్వీన్స్‌స్పోర్ట్స్ క్లబ్‌లో జింబాబ్వేతో జరుగుతున్న రెండో టెస్ట్‌లో తొలుత ద్విశతకం బాదిన ముల్డర్.. సోమవారం వ్యక్తిగత స్కోర్ 367పరుగుల వద్ద ఇన్నింగ్స్ డిక్లేర్డ్ చేశాడు. ఆ సమయానికి దక్షిణాఫ్రికా జట్టు 5వికెట్ల నష్టానికి 626పరుగులు చేసింది. ముల్డర్ 334బంతుల్లో 49 ఫోర్లు, 4 సిక్సర్లతో 367 పరుగులు సాధించాడు. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన జింబాబ్వే జట్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 170పరుగులకే కుప్పకూలింది. విలియమ్స్(83) మినహా ఏ ఒక్క బ్యాటరూ రాణించలేకపోయాడు. దక్షిణాఫ్రికా బౌలర్లు సుబ్రియన్‌కు నాలుగు, యూసుఫ్, ముల్డర్‌కు రెండేసి వికెట్లు దక్కాయి. అనంతరం ఫాలో ఆన్ ఆడుతూ జింబాబ్వే జట్టు రెండోరోజు ఆట ముగిసే సమయానికి వికెట్ నష్టపోయి 51పరుగులు చేసింది. క్రీజ్‌లో కైటానో(34), వెల్చ్(6) ఉన్నారు. ఆ జట్టు ఇంకా 406 వెనుకబడి ఉంది.

టెస్టుల్లో అత్యధిక స్కోర్

బ్రియాన్ లారా(వెస్టిండీస్)	: 400 నాటౌట్, 2004లో ఇంగ్లండ్‌పై
మాథ్యూ హెడెన్(ఆస్ట్రేలియా)	: 380 పరుగులు, 2003లో జింబాబ్వేపై
బ్రియాన్ లారా (వెస్టిండీస్)	: 375 పరుగులు, 1994లో ఇంగ్లండ్‌పై
మహేళ జయవర్ధనే(శ్రీలంక)	: 374 పరుగులు, 2008లో దక్షిణాఫ్రికాపై
వియాన్ ముల్డర్ (దక్షిణాఫ్రికా)	: 367 నాటౌట్, 2025లో జింబాబ్వేపై

ఇంజనీరింగ్ పరేషాన్..!

- బిటెక్ సీట్ల భర్తీకి కౌన్సెలింగ్ ప్రక్రియ ప్రారంభం
- 22న తొలివిడత సీట్ల కేటాయింపు
- కోరుకున్న సీటు కోసం విద్యార్థుల్లో టెన్షన్
- సిఎస్ఇ, ఇసిఇ, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్‌లపైనే అంతా మొగ్గు
- ఫీజుల భారంపై తల్లిదండ్రుల్లో ఆందోళన

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఇంజినీరింగ్‌లో బిటెక్ సీట్ల కౌన్సెలింగ్ ప్రక్రియ సోమవారం మొదలైంది. రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్ల వెరిఫికేషన్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియను పూర్తి చేసి ఈ నెల 22వ తేదీన సీట్ల కేటాయింపు ప్రక్రియ జరగనుంది. దీంతో ఎపిఇఎపి సెట్‌లో ర్యాంకులు సాధించిన విద్యార్థుల్లో హడావుడి మొదలైంది. తాము కోరుకున్న కాలేజీలో, ఆశిస్తున్న బ్రాంచ్ వస్తుందో, లేదోనని విద్యార్థులు పరేషాన్ అవుతున్నారు. మరోపక్క ఇంజినీరింగ్‌లో హాస్టల్, ఇతర ఫీజుల కింద రూ.లక్షలు వెచ్చించాల్సి ఉండటంతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అప్పుల కోసం ఇప్పటి నుంచే ప్రయత్నాలు చేస్తున్న పరిస్థితి ఉంది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 14 ఇంజినీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వీటిలో 13,300 వరకూ సాధారణ సీట్లు, ఇడబ్ల్యుఎస్ కోటాలో 1300 సీట్లు మొత్తంగా 14,600 సీట్లు వరకూ ఉన్నాయి. జిల్లాలోని కాలేజీలతోపాటు రాష్ట్రంలోని ఇతర కాలేజీలనూ విద్యార్థులు ఎంచుకునే అవకాశం ఉంది. విద్యార్థులంతా ఎక్కువగా సాఫ్ట్‌వేర్ బ్రాంచ్‌లవైపు మొగ్గు చూపుతున్నారు. దీనిలో భాగంగా సిఎస్ఇ, ఇసిఇ, ఐటి, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి బ్రాంచ్‌లవైపు విద్యార్థులు చూస్తున్నారు. ఈ ఏడాది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ సీట్ల కోసం విద్యార్థులు ఎక్కువగా ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే చాలా కాలేజీలు మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లను భర్తీ చేసుకున్న పరిస్థితి నెలకొంది. ఎంసెట్ ర్యాంకు ప్రకారం సీటు రాదని తెలిసిన వారంతా ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటాలో రూ.రెండు నుంచి రూ.నాలుగు లక్షల వరకూ డొనేషన్ కట్టి సీట్లు కొనుగోలు చేశారు. నిబంధనల ప్రకారం ఒక బ్రాంచ్‌కు సంబంధించి 60 సీట్లు ఉంటే వాటిలో 42 సీట్లు ఎపిఇఎపి సెట్ ర్యాంకు ఆధారంగా కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించి కన్వీనర్ కోటాలో భర్తీ చేస్తారు. మిగిలిన 18 సీట్లను మేనేజ్‌మెంట్ కోటాలో డొనేషన్ కట్టించుకుని కేటాయిస్తారు. ఇప్పటికే మేనేజ్‌మెంట్ కోటా సీట్లను చాలావరకూ భర్తీ చేసిన పరిస్థితి ఉంది. సివిల్, మెకానికల్ వంటి కోర్ గ్రూపులను తీసుకునేందుకు విద్యార్థులు ఇష్టపడకపోవడంతో సిఎస్ఇ, ఇసిఇ, ఐటి బ్రాంచ్‌లకు మరింత డిమాండ్ పెరిగింది. దీంతో మేనేజ్‌మెంట్ కోటాలో సీట్లకు భారీగా వసూళ్లు సాగాయి. వెబ్ ఆప్షన్లలో మొదటి ఆప్షన్‌గా సాఫ్ట్‌వేర్ సంబంధిత బ్రాంచ్‌లను నమోదు చేసుకోవాలని విద్యార్థులు ఆలోచన చేస్తున్నారు. జిల్లాలోని 14 కాలేజీల్లోని 14,600 సీట్లకు జిల్లాలోని విద్యార్థులతోపాటు ఇతర జిల్లాల విద్యార్థులు పోటీ పడనున్నారు.

బెంబేలెత్తిస్తున్న ఫీజులు

ఇంజినీరింగ్ కాలేజీలకు సంబంధించి ట్యూషన్ ఫీజు కాలేజీ అర్హతను బట్టి రూ.43 వేల నుంచి రూ.లక్షా ఐదు వేల వరకూ ఉంది. తెల్లరేషన్ కార్డు ఉన్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజును ప్రభుత్వం చెల్లిస్తోంది. హాస్టల్ ఫీజు, ఇతర ఫీజులు తల్లిదండ్రులే చెల్లించాలి. హాస్టల్ ఫీజు ఏడాదికి రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకూ కాలేజీలు వసూలు చేస్తున్నాయి. ప్లేస్‌మెంట్ ట్రైనింగ్, ఇతర ఫీజుల కింద మరో రూ.25 వేలు గుంజుతున్నారు. ట్యూషన్ ఫీజు ప్రభుత్వం చెల్లించినా ఏడాదికి అదనంగా రూ.లక్షకుపైగా చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదికి రూ.లక్షకుపైగా కట్టాలంటే సామాన్య ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము సక్రమంగా ఇవ్వకపోవడంతో ఆ భారం సైతం తల్లిదండ్రులపై పడుతోంది. దీంతో ఇంజినీరింగ్ విద్య సామాన్యులకు బహుభారంగా మారుతోంది. కౌన్సెలింగ్ సమయంలో ప్లేస్‌మెంట్లు గురించి తెగ ఊదరగొడుతున్న కాలేజీలు నాలుగేళ్ల తర్వాత విద్యార్థులను ఒట్టిచేతులతో పంపిస్తున్నాయి. దీంతో ఇంజినీరింగ్ పూర్తి చేసి బయటికి వచ్చిన తర్వాత కోర్సులు నేర్చుకుని జాబ్ తెచ్చుకునేందుకు రెండేళ్లపైనే పడుతోంది. చాలామంది తమ చదువుకు సంబంధం లేని జాబ్‌లు చేస్తున్న పరిస్థితి ఉంది. సాధారణ డిగ్రీలు చదివితే ఉపాధి అవకాశాలు తక్కువగా ఉన్నాయనే కారణంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎక్కువగా ఇంజినీరింగ్ విద్యపై మొగ్గుచూపుతున్నారు.

విచారణను 'మమత' అడ్డుకుంటే నిరవధిక దీక్ష

- కలిగంజ్ పేలుడులో మృతురాలి తల్లి ఆవేదన

కొల్‌కతా : కలిగంజ్ పేలుడు ఘటనపై సక్రమంగా విచారణ చేయకుండా పోలీసుల్ని పశ్చిమ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ అడ్డుకుంటున్నారని, ఈ ఘటనలో మరణించిన బాలిక తల్లి సబీనా ఆవేదన వ్యక్తం చేశారు. బాంబులు వేసి తన కుమార్తెను హత్య చేసిన టిఎంసి దుండగులు స్వేచ్ఛగా రోడ్లపై తిరుగుతున్నారని ఆమె విమర్శించారు. తమకు న్యాయం చేయకపోతే నిరవధిక నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. హంతకులకు శిక్ష పడాలని కోరుకుంటున్నానని, పోలీసులు దర్యాప్తు చేయడానికి ముఖ్యమంత్రి అనుమతించడం లేదని విమర్శించారు. కాలిగంజ్‌లోని బాలిక నివాసాన్ని సోమవారం జాతీయ మహిళా కమిషన్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సబీనా మీడియాతో మాట్లాడారు. ఈ కేసు ఎఫ్ఐఆర్‌లో 24 మంది పేర్లు నమోదు చేశారని, ఇప్పటి వరకూ 10 మందినే అరెస్టు చేశారని విమర్శించారు. కలిగంజ్ అసెంబ్లీ ఉప ఎన్నిక కౌంటింగ్ సందర్భంగా జూన్ 23న టిఎంసి విజయోత్సవ ర్యాలీలో ఆ పార్టీ కార్యకర్తలు బాంబులు పేల్చడంతో 13 ఏళ్ల పాఠశాల విద్యార్థిని తమన్నా ఖాతున్ కప్ర మరణించింది.

క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్
CRISS FINANCIAL
(సిఐఎన్: U65993TG1992PLC014687)
గ్యాలక్సీ, వింగ్ బి, 16వ అంతస్తు, ప్లాట్ నం.1, ఎస్‌వై నం.83/1, హైదరాబాద్, నాలెడ్జ్ సిటీ, టిఎస్ఐఐసి రాయదుర్గ్, పన్మక్త, హైదరాబాద్, తెలంగాణ-500081. టెలిఫోన్: 040-45474750, వెబ్‌సైట్: www.crissfin.com

బహిరంగ నోటీసు

మా కస్టమర్ల సౌలభ్యం కోసం, కంపెనీ ఈ క్రింది శాఖను మూసివేయాలని/విలీనం చేయాలని నిర్ణయించిందని ప్రజలకు మరియు ముఖ్యంగా కస్టమర్లకు తెలియజేయడమైనది.

1. మూసివేయబడే/విలీనం చేయబడే శాఖ పేరు మరియు చిరునామా	హౌ.నం.9-11-26, ఒకటవ అంతస్తు, దేవిశెట్టి వారి వీధి, మెడికల్ కాంప్లెక్స్ వెనుక వైపు, కొత్తపేట, భాస్కర్ థియేటర్ వద్ద, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522001.
2. ప్రత్యామ్నాయ శాఖ పేరు మరియు చిరునామా (విలీనం తర్వాత కూడా శాఖ కొనసాగుతోంది)	డో.నం.4-1-185/1, గ్రౌండ్ ఫ్లోర్, అంజంద్రి రెసిడెన్సీ ఎదురు, గంగానమ్మ గుడి వద్ద, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్-521225.
ముగింపు/విలీనం తేది	09-07-2025

విలీనం మరియు విలీనం తర్వాత లేదా శాఖ మూసివేత మరియు కొత్త శాఖకు మారే ప్రక్రియలో కస్టమర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కంపెనీ తగిన జాగ్రత్తలు తీసుకుంటుందని స్పష్టం చేయబడింది. సంబంధిత కస్టమర్లందరి రుణ ఖాతాలు నియమించబడిన శాఖకు (అనగా, క్రమ సంఖ్య 2 లో పేర్కొన్న శాఖ) సజావుగా బదిలీ చేయబడతాయి. దయచేసి 09-07-2025 నుండి అమలులోకి వచ్చే పైన పేర్కొన్న మార్పు(ల)ను గమనించవలసిందిగా కస్టమర్లను అభ్యర్థించడమైనది. ఏదైనా తదుపరి వివరణ అవసరమైతే మరియు/లేదా ఏదైనా ఇబ్బంది ఎదురైతే, కస్టమర్లు శాఖ మేనేజర్ లేదా శాఖ లేదా హెచ్ఓ అధికారులను టోల్ ఫ్రీ నెం. 1800-102-5519/ ఇ మెయిల్ ఐడి - css@crissfin.com ద్వారా సంప్రదించవచ్చు.

ప్రదేశం : గుంటూరు
తేది : 08.07.2025
అధికారి హోదా
క్రిస్ ఫైనాన్షియల్ లిమిటెడ్

IDBI BANK
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డో.నం.27-37-20, సంభవ్ ఎన్‌క్లేవ్, రాజగోపాలాచారి వీధి, గవర్నర్‌పేట, విజయవాడ-520 002, ఎ.పి.
శాఖ ఇ మెయిల్ ఐడి: ibkl0000151@idbi.co.in

అంగీకార బకాయితో రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా

రిఫ్ నం.: IDBI/SARFAESI/PSN/089/2024-25/84885143 తేది : 02.06.2025

చిరునామాదారు నం.1 : ("రుణగ్రహీత") మెసెర్స్.సాయి కార్ బుటీక్, డో.నం.54-15-11, భారతీ నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.
చిరునామాదారు నం.3 : ("రుణగ్రహీత" మరియు "హామీదారు") శ్రీ వెంకట రామచంద్రారావు చలసాని, జియోన్ బైబిల్ స్కూల్ ఎదురు, గుణదల మెయిన్ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008.
చిరునామాదారు నం.2 : ("రుణగ్రహీత" మరియు "హామీదారు") శ్రీ సందీప్ చలసాని, జియోన్ బైబిల్ స్కూల్ ఎదురు, గుణదల మెయిన్ రోడ్డు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520008. మరియు ఫ్లాట్ నం.306, నీలగిరి బ్లాక్, ప్రకృతి, విహార్ నారాయణపురం, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-521137.

డియర్ సర్/మేడం,
సర్ఫేసీ యాక్ట్, 2002 క్రింద నియమాల ప్రకారం మెసర్స్.సాయి కార్ బుటీక్ ద్వారా ఆర్థిక సహాయం పొందడానికి సెక్యూరిటీగా తనఖా పెట్టిన స్థిరాస్తుల విక్రయ నోటీసు.
దిగువసంతకందారు అయిన **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ (ఐడిబిఐ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి క్రింద మీకు నోటీసు ఇవ్వడమైనది. దిగువసంతకందారు అయిన ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("ది యాక్ట్") యొక్క సెక్షన్ 13(12) క్రింద అతనికి అందించబడిన అధికారాలను వినియోగించుకుంటూ సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("ది రూల్స్") యొక్క రూల్ 3తో చదువుతూ సెక్షన్ 13(2) క్రింద **తేది : 02.08.2021న** డిమాండ్ నోటీసును జారీ చేయడమైనది. నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడానికి ఉన్న **రూ.27,11,585.00/- (ఇరవై ఏడు లక్షల పదకొండు వేల ఐదు వందల ఎనభై ఐదు రూపాయలు మాత్రమే) 31.05.2021 నాటికి** ఆర్థిక సహాయానికి సంబంధించి బకాయి ఉన్న బకాయిల వైపు, **31.05.2021** నుండి ఖర్చులు, ఛార్జీలు మరియు వాటిపై తదుపరి వడ్డీతో కలిపి సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోపు చెల్లించమని కోరడమైనది. మీరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైతే, రూల్స్ యొక్క రూల్స్ 8(1) తో చదువుతూ యాక్ట్ యొక్క సెక్షన్ 13(4) క్రింద దిగువసంతకందారు అతనికి అందించిన అధికారాలను వినియోగించుకుంటూ వరుసగా **05.10.2018 మరియు 21.10.2021** తేదీలలో **ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్** ("పేర్కొన్న స్థిరాస్తి")కు తనఖాపెట్టిన స్థిర సెక్యూర్డ్ అసెట్‌ను లాంఛనప్రాయం మరియు భౌతికంగా స్వాధీనం చేసుకున్నప్పుడు, పేర్కొన్న స్థిరాస్తి వివరాలు ఇక్కడ ఇవ్వబడ్డాయి.

పేర్కొన్న స్థిర అసెట్ వివరణ	తనఖాదారు పేరు	స్వాధీనతా తేది
ఆంధ్రప్రదేశ్, పశ్చిమ గోదావరి జిల్లా, ఉట్లూరు, ఎపి హౌసింగ్ బోర్డు కాలనీ, ఎమ్ఐజి-45, ఆర్.ఎస్.నం.311, డో.నం.12-143 వద్ద ఉన్న స్థలం మరియు భవనం మొత్తం ఆ ముక్క మరియు పార్శిల్ నివాస స్థలంలో భాగంగా ఉంటుంది మరియు ఇది నివాస స్థలంగా ఉన్న కొలత 240.00 చ.గ.లు. లేదా 200.66 చ.మీ.లు. తో పాటు భవనం ప్లింత్ ఏరియా 533.33 చ.అ.లు. క్రింది విధమైన హద్దులు : తూర్పు : ఓపెన్ స్పేస్, పడమర : 33 అ.లు. వెడల్పు రోడ్డు, దక్షిణం : ఎమ్ఐజి ఇంటి నం.46, ఉత్తరం : ఎమ్ఐజి ఇంటి నం.44 తో కలిపి మరియు దానిపై ఉన్న నిర్మాణాలు మరియు ఎరిక్షన్స్, ప్రస్తుత మరియు భవిష్యత్తు రెండింటికీ జోడించబడి ఉన్నాయి.	శ్రీ.వెంకట రామచంద్రారావు చలసాని	21-10-2021

దిగువసంతకందారు రూల్స్ యొక్క రూల్ 8 (1) మరియు రూల్ 8 (2) కి అనుగుణంగా స్వాధీన నోటీసును జారీ చేశారు మరియు దానిని **తేది : 23.10.2021న** ప్రజాశక్తి మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్లలో ప్రచురించ బడింది. రుణగ్రహీత యొక్క స్థిరాస్తుల స్వాధీనానికి అనుగుణంగా, దిగువసంతకందారు వాటిని విక్రయించాలని ప్రతిపాదిస్తున్నారు. దీని ప్రకారం, రూల్స్ యొక్క రూల్ 8 (6) ప్రకారం మీకు నోటీసు ఇవ్వడమేమనగా, పైన పేర్కొన్న స్థిరాస్తిని ఈ నోటీసు తేది నుండి 30 రోజుల తర్వాత రూల్స్ యొక్క రూల్ 8 (5) క్రింద దిగువ పేర్కొన్న పద్ధతుల్లో దేనినైనా అనుసరించడం ద్వారా విక్రయించడం జరుగుతుంది.
ఎ) సెక్యూర్డ్ ఆస్తులతో వ్యవహరించే లేదా అటువంటి ఆస్తులను కొనుగోలు చేయడానికి ఆసక్తిగల పార్టీల నుండి కొటేషన్లు పొందడం ద్వారా లేదా బి) ప్రజల నుండి టెండర్లను ఆహ్వానించడం ద్వారాబీ లేదా (సి) బహిరంగ వేలం నిర్వహించడం ద్వారా ఇ-వేలం విధానం ద్వారా కూడా లేదా డి) ప్రైవేటు ఒప్పందం ద్వారా.
అయితే, మీరు చెల్లించవలసిన **మొత్తం బాకాయిలు 12.12.2024 నాటికి రూ.53,18,055.00/- (యాభై మూడు లక్షల పద్దెనిమిది వేల యాభై ఐదు రూపాయలు మాత్రమే) 27.05.2025** నుండి అమలులోకి వచ్చేలా దానిపై మరింత వడ్డీతో సహా మరియు పైన పేర్కొన్న కాలపరిమితిలోపు స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుంటారు. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోపు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైతే, **ఐడిబిఐ బ్యాంక్** యొక్క ఉత్తమ ప్రయోజనాల దృష్ట్యా అవసరమైన విధంగా పైన పేర్కొన్న పద్ధతులలో దేనినైనా అనుసరించడం ద్వారా స్థిరాస్తుల అమ్మకాన్ని కొనసాగించడానికి దిగువసంతకందారుకు స్వేచ్ఛ ఉంటుంది. ఈ నోటీసు మీకు రూల్స్ యొక్క రూల్ 8 (6) ప్రకారం జారీ చేయబడిందని దయచేసి గమనించగలరు.
దయచేసి రసీదుని గుర్తించండి.

తేది:08.07.2025
ప్రదేశం :ఏలూరు/విజయవాడ
అధీకృత అధికారి
ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్

HDFC BANK
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్
CIN: L65920MH1994PLC080618
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి-400013, Website: www.hdfcbank.com
బ్రాంచి చిరునామా: 40-5-4ఎ, 3వ అంతస్తు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, టిక్కిల్ రోడ్, విజయవాడ, ఆం.ప్ర.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద.

1. ఉమ్మిటి వెంకటేష్, తండ్రి యు. భాస్కర రావు, 12-599/38/2/3, సుందరయ్య నగర్, తాడెపల్లి, గుంటూరు-522 501, ఆం.ప్ర (రుణగ్రహీత), **2. యు. భాస్కర రావు,** తండ్రి యు. నాగేంద్రుడు, రామన్నపేట, వేటపాలెం, ప్రకాశం జిల్లా-523187, ఆం.ప్ర (సహ-రుణగ్రహీత & తాకట్టుదారు)
డియర్ సర్/మేడం,
22.02.18న మీకు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** చేత మంజూరుచేయబడిన **ఖాతా నం. 83036113** ఓవర్ డ్రాఫ్టు క్రింద తదుపరి వడ్డీతో **23.05.2025** నాటికి బ్యాంకుకు బకాయిగా **రూ.6,76,838/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే).** పలుమార్లు కోరినప్పటికీ, మీరు మీ ఖాతాలో బకాయి మొత్తాలనుగాను ఏదేని మొత్తాన్ని చెల్లించలేదు, ఏదైతే బ్యాంకు బకాయిలను తిరిగి చెల్లించుటలో మీరు డిఫాల్టు అనుసరించి. ఆర్‌బిఐ మార్గదర్శకాల ప్రకారం మీ ఖాతా ఎన్‌పిఎ గా వర్గీకరించబడినది. ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్ యొక్క నియమాలననుసరించి, **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారికి సంక్రమించిన అధికారాలతో వారు, పై పేర్కొన్న చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద తేది **26.05.2025** న జారీచేసి, నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా తదుపరి వడ్డీ& ఖర్చులతో సదరు డెట్ మొత్తాలు **రూ.6,76,838/- (రూపాయలు ఆరు లక్షల డెబ్బై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఎనిమిది మాత్రమే)** లను తిరిగి చెల్లించవలసిందిగా కోరబడినది., విఫలం చెందిన ఏదైతే, దిగువ వివరించిన ఆస్తిపై బ్యాంకు పేరున మీరు క్రియోట్‌చేయబడిన ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్‌తోసహా పై చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఏదేని లేదా అన్ని హక్కులను బ్యాంకు వినియోగిస్తుంది.
స్థిరాస్తి యొక్క షెడ్యూలు & సెక్యూరిటీ:
ఐటెం నం.1: ప్రకాశం జిల్లా (ఆస్తి యజమాని యు. భాస్కర రావు), ఎస్ఆర్ఓ చీరాల, వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయతి, వేటపాలెం గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.343/10, బ్లాక్ నం.2, డోర్ నం.2-26, 351.0చ.గ.ల విస్తీర్ణంతో ఏసిసి షీటెడ్ ఇంటితో 773.0చ.అ.ల ఆర్‌సిసి స్లాబ్డ్ ఇల్లు & 425.0చ.గ.ల 30 సం॥ల పాతపడిన రెండు అంతస్తుల నిర్మాణం పై 208.3చ.గ.లు లేదా 172.88చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ ల్యాండ్, తూర్పు: పంచాయతి గల్లి 30.00అ.లు, దక్షిణం: డి-షెడ్యూలు ఐటెం నం.170.06అ.ల సరిహద్దు, ఐటెం నం.1-14-00అ.లతో సి-షెడ్యూలు సరిహద్దు, 51.00అ.ల స్వంత ప్రహరీగోడ గల ఉమ్మిటి యగ్నా నారాయణ యొక్క షెడ్యూలు-బి సరిహద్దు-16.01అ.లు, తూర్పు వైపు: పై విధంగా సరిహద్దు 24.02అ.లు, ఉత్తరం వైపు: పై విధంగా సరిహద్దు 38.06అ.లు, తూర్పు వైపు: పై విధంగా సరిహద్దు 11.00అ.లు, ఉత్తరం వైపు: పై విధంగా 13.05అ.లు. ఈ పై సరిహద్దుల్లో ఆస్తి యొక్క అన్ని ఈజిమెంటరీ హక్కులతోసహా బాటతో ఎస్.సి.నం.1211.2475 మీటర్ మరియు ఎలక్ట్రికల్ వైరింగ్‌తో ఇంటి చెక్క ఆర్టికల్స్‌తో 351.0చ. గ.ల విస్తీర్ణంతో ఏసిసి షెడ్ మరియు 773.0చ.అ.లు & ఆర్‌సిసి స్లాబ్డ్ ఇంటి 425.0చ.గ.తో 30 సం॥ల పాత రెండు అంతస్తుల ఇంటి పై 208.3 చ.గ.లు లేదా 172.88చ.మీ.ల విస్తీర్ణపు ఖాళీ సైటు.
ఐటెం నం.2: ప్రకాశం జిల్లా (ఆస్తి యజమాని యు. భాస్కర రావు), ఎస్ఆర్ఓ చీరాల, వేటపాలెం మండలం, రామన్నపేట పంచాయతి, వేటపాలెం గ్రామం యొక్క ఆర్.ఎస్.నం.343/10, బ్లాక్ నం.2, డోర్ నం.2-40, 295.0చ.గ.లు లేదా 244.85చ.మీ.ల విస్తీర్ణంతో ఇంటి ఖాళీ ల్యాండ్ తూర్పు: పంచాయతి గల్లి సరిహద్దు 56.05అ.లు, దక్షిణం: పింజుల వేంకటేశ్వర్లు & ఇతరులకు చెందిన స్వంత గల్లి-47.06అ.లు, పడమర: షెడ్యూలు-ఇ సరిహద్దు-55.0అ.లు, ఉత్తరం: మనకు గాను ఉమ్మడి బాట కొరకు ఉమ్మడి గల్లి-47.06అ.లు, అన్ని ఈజిమెంటరీ హక్కులతో పంచాయతి గల్లి తూర్పు వైపున 244.85చ.మీలు లేదా 295.0చ.గ.లు ఉమ్మడి బాట. **గమనిక:** ఐటెం నం.1& ఐటెం నం.2 యొక్క పూర్తి విస్తీర్ణం: తేది 26.05.2025 నాటి నోటీసు నుండి 208.3చ.గ.లు + 295.0చ.గ.లు = 503.3 చ.గ.లు, మీరు నివసించుట/వ్యాపారంచేపట్టుట/లాభార్జన కొరకు వ్యక్తిగత పనులుచేయ వచ్చునని **తేది 09.10.2024**నాటి నోటీసు పంపబడినది కాని వెనుదిరిగినది. పై చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఇందుమూలంగా మీకు కోరునది ఏమనగా, ఈ నోటీసు యొక్క 60 రోజుల్లోగా పై పేర్కొన్న బకాయిలను తిరిగి చెల్లించగలరు, విఫలం చెందిన ఏదైతే, పై చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద ఏవేని లేదా అన్ని హక్కులను వినియోగిస్తాము. పై చట్టం యొక్క సెక్షన్ 13(13) ప్రకారం మీ దృష్టికి తేవడమేమనగా, మీరు పై సదరు సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా బదిలీచేయలేరు.

ప్రదేశం : విజయవాడ
తేది: 12.06.2025
సం/- అధీకృత అధికారి,
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్.

బహిరంగ ప్రకటన

ICICI Bank
శాఖ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068

కింది రుణగ్రహీతలు బ్యాంక్ నుండి పొందిన రుణాల సదుపాయం యొక్క అసలైన మరియు వడ్డీని తిరిగి చెల్లించడంలో డీఫాల్ట్ అయ్యారు మరియు రుణాలు పని చేయని ఆస్తులు (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 సెక్షన్ 13(2) కింద వారికి నోటీసు జారీ చేయబడింది, వారి చివరిగా తెలిసిన చిరునామాలపై అది అందించబడలేదు అందువల్ల ఈ పబ్లిక్ నోటీసు ద్వారా వారికి తెలియజేయడమైంది.

క్ర సం:	రుణగ్రహీత/సహ రుణగ్రహీత/ హామీదారుల పేర్లు (లోన్ అకౌంట్ నెంబరు) మరియు చిరునామా	అమలు చేయబడిన సెక్యూర్డ్ అసెట్స్ చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తం	ఎన్‌పిఎ తేది
1.	బయన ప్రకాష్/ బయన భాను మైథిలి/ 11-27-2, పాతబస్తీ మెయిన్ బజారు విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520001./ LBHYD00006526375/ TBHYD00006501992	తెలంగాణ రాష్ట్రం, సికింద్రాబాద్, లాలాగూడ, తర్నాక వద్ద ఉన్న సర్వే నం.166 లో ప్లాట్ నం.2 పై ఎ.సి.సి. షీట్స్ రెసిడెన్షియల్ ఇంటి బేరింగ్ నం.12-13-583/ఎ (పిటిఐఎన్.1291234341) కొలత 375 చ.గ.లు. లేదా 313.50 చ.మీ.లు. (బయట 2020 చ.గ.లు.) తో బిల్ట్ అప్ ఏరియా 250 చ.అ.లు. మరియు హద్దులు : (పిటిఐఎన్ నం.1291234341) సరిహద్దులు : ఉత్తరం : 33'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం.15, తూర్పు : ప్లాట్ నం.3 మరియు పొరుగువారి ఇల్లు, పడమర : ప్లాట్ నం.1 మరియు పొరుగువారి ఇల్లు.	15/05/2025/ Rs. 1,01,83,792.00/-	11/03/ 2025

నోటీసు యొక్క ప్రత్యామ్నాయ సేవ కోసం చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/మరియు/లేదా వారి హామీదారులు (వర్తించే విధంగా) ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయి ఉన్న చెల్లించాలని సూచించారు. లేకపోతే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్-2002 నిబంధన ప్రకారం తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది : 08 జులై, 2025, ప్రదేశం : విజయవాడ & రాజమండ్రి
అధీకృత సెక్రెటరీ, ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

లాంఛనప్రాయ స్వాధీనత నోటీసు

ICICI Bank
శాఖ కార్యాలయం : ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మన్ హల్లి హొసూర్ మెయిన్ రోడ్డు బెంగళూరు-560068.

ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ ఆండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజుల లోపల దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.
రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ క్రింద వివరించిన ఆస్తిని దిగువసంతకందారుడు లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకోవడమైనది. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి జరుపవలెను.

క్ర. సం	రుణగ్రహీత పేరు/ లోను ఖాతా సంఖ్య	ఆస్తి వివరణ/ లాంఛనప్రాయ స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	సిద్ధి ఆంజనేయాచారి/ సిద్ధి నాగలక్ష్మి/ LBHYD00005937769	షెడ్యూల్ 'ఎ' ఆస్తి : మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ క్రింద, బచ్చుపల్లి గ్రామం మరియు మండలం వద్ద ఉన్న సర్వే నం.లు. 258 భాగం మరియు 261 లో ప్లాట్ నం.లు. 47 మరియు 48 "కేదాస్ నివాస్" యొక్క (రెండవ అంతస్తులో) ఆ ఫ్లాట్ నం.201 ఇంటి నం.3-4/47/201 తో బిల్ట్ అప్ ఏరియా 1065 చ.అ.లు. (కార్పెట్ ఏరియా : 980.0 చ.అ.లు. మరియు సాధారణ ఏరియా : 85.0 చ.అ.లు.) తో పాటు కార్ పార్కింగ్ తో స్థలం అవిభక్త వాటా 25 చ.గ.లు. (బయట 533.32 చ.గ.లు.) హద్దులు : స్థలం సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.46, దక్షిణం: ప్లాట్ నం.49, తూర్పు : 40'-0" వెడల్పు రోడ్డు, పడమర : ప్లాట్ నం.44 మరియు 43. ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఓపెన్ టుస్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, తూర్పు : కారిడార్, పడమర : ఓపెన్ టుస్కై/ లాంఛనప్రాయ స్వాధీనత 03.07.2025	08/04/2025/ Rs. 23,48,749.00/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్స్ 8 మరియు 9 క్రింద నిబంధనల ప్రకారం ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరిన తర్వాత తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 08 జులై, 2025
ప్రదేశం : గుంటూరు
అధీకృత సెక్రెటరీ
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున

కార్మిక హక్కుల రక్షణకే సార్వత్రిక సమ్మె

- బానిసలుగా చేయడమే లేబర్ కోడ్ల లక్ష్యం
- విలేకరుల సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాల నేతలు స్పష్టం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

దేశ కార్మికుల న్యాయమైన హక్కులను కాపాడేందుకు బుధవారం జరగనున్న అఖిల భారత సార్వత్రిక సమ్మె ఒక పెద్ద ఆందోళనకు నాంది పలుకుతుందని కేంద్ర కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. కార్మికుల హక్కులను తిరస్కరించి లేబర్ కోడ్లతో కార్మికులను బానిసలుగా చేయడమే కేంద్ర ప్రభుత్వ చర్య అని విమర్శించారు. కేంద్ర కార్మిక సంఘాలు ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తాయని, బిజెపి పాలిత రాష్ట్రాల్లో కార్మిక చట్టాలను అమలు చేయాలనే నిర్ణయాలను కార్మికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని పేర్కొన్నారు. కార్మికుల హక్కులను కాపాడుకోవడానికి మరో స్వాతంత్ర్య పోరాటం అవసరమైతే, కార్మికులు దానికి సిద్ధంగా ఉన్నారని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు. సోమవారం నాడిక్కడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాల నేతలు సంయుక్తంగా సమ్మెకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. రైల్వేలు, రోడ్డు రవాణా, ఓడరేవులు, విద్యుత్, రక్షణ, పోస్టల్, టెలికాం, బ్యాంకింగ్, బీమా, మైనింగ్, ఉక్కు, పెట్రోలియం, ఉక్కు రంగాలతోపాటు అసంఘటిత రంగాలకు చెందిన లక్షలాదిమంది కార్మికులు సమ్మెలో పాల్గొంటారని తెలిపారు. గ్రామాలు, నగరాల్లో సమ్మె విజయవంతానికి సన్నాహాలు జరిగాయని పేర్కొన్నారు. రైతులు, యువత, విద్యార్థులు, మహిళలు, మేధావులు, ఉపాధ్యాయులు, కళాకారులు, రచయితలు, సామాజిక సంస్థలు సమ్మెకు సంఘీభావం ప్రకటించాయని అన్నారు. సమ్మెకు దేశవ్యాప్తంగా విశేష మద్దతు లభించిందని ప్రకటించారు.

అన్ని రాష్ట్రాల్లోని యూనియన్లు సమ్మెకు నోటీసులిచ్చిన తరువాత, కేంద్ర ప్రభుత్వం ట్రేడ్ యూనియన్లను చర్చలకు ఆహ్వానించిందని తెలిపారు. ప్రతి

యూనియన్‌తో విడివిడిగా చర్చలు జరుపుతామని కార్మిక మంత్రిత్వశాఖ పేర్కొందని, సమ్మె జరగకుండా చేసేందుకే కేంద్రం ఈ ప్రకటన చేసిందని విమర్శించారు. కార్మిక సంఘాలు లేవనెత్తిన డిమాండ్లపై, కార్మికుల సంక్షేమంపై చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. గతంలో ట్రేడ్ యూనియన్లతో జరిగిన చర్చల్లో ఇచ్చిన హామీలు, వాగ్దానాలను కార్మిక మంత్రిత్వ శాఖ ఇంకా అమలు చేయలేదని గుర్తు చేశారు.

కార్మికులకు తమ హక్కుల కోసం సమ్మె చేసే హక్కు ఉందని, ఆ హక్కు ఏ ప్రభుత్వం ఇచ్చిన బహుమతి కాదని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం తప్పుడు గణాంకాలను ప్రకటిస్తూ.. దేశం పురోగమిస్తోందని తప్పుడు ప్రచారాన్ని చేస్తోందని విమర్శించారు. పేదరికం, నిరుద్యోగం, అసమానతలతో ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు. దేశాన్ని విధ్వంసక పాలన నుండి రక్షించే పోరాటానికి సార్వత్రిక సమ్మె గొప్ప శక్తిని అందిస్తుందని కార్మిక నాయకులు స్పష్టం చేశారు. విలేకరుల సమావేశంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి తపన్ సేన్, ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్ కౌర్, ఐఎన్‌టియుసి ఉపాధ్యక్షుడు అశోక్ సింగ్, హెచ్‌ఎంఎస్ ప్రధాన కార్యదర్శి హర్భజన్ సింగ్ సిద్ధూ, శత్రుజిత్ సింగ్ (యుటియుసి), రాజీవ్ దిమ్రి (ఎఐసిసిటియు), ధర్మేంద్ర (టియుసిసి), లతా సింగ్ (ఎస్ఈడబ్ల్యుఎ) తదితరులు పాల్గొన్నారు. కేంద్ర కార్మిక సంఘాల ఉమ్మడి వేదిక గతేడాది ఆగస్టు 28న కార్మిక మంత్రిత్వ శాఖతో జరిపిన చర్చల్లో అనేక సహేతుకమైన డిమాండ్లను లేవనెత్తింది. ఈ డిమాండ్లను లేవనెత్తిన 11 నెలల తరువాత కూడా కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి సానుకూల చర్య తీసుకోలేదు. ఈ పరిస్థితిలో దేశవ్యాప్త సమ్మె చేస్తున్నట్లు కేంద్ర కార్మిక సంఘాల నాయకులు ప్రకటించారు.

కార్మిక సంఘాలు లేవనెత్తిన చట్టబద్ధమైన డిమాండ్లు ఇవే..

- కొత్త లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి. తొమ్మిదేళ్లుగా సమావేశం కాని 'ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ (ఐఎల్‌ఒ)'ను వెంటనే ఏర్పాటు చేయాలి.
- ఉద్యోగ భద్రత కల్పించడానికి చర్యలు తీసుకోవాలి.
- ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ/ వాటాల ఉపసంహరణ / అమ్మకం నిలిపివేయాలి.
- 41 ఆయుధ తయారీ కర్మాగారాలను 7 కంపెనీలుగా మార్చే చర్యను వెంటనే ఉపసంహరించుకోవాలి.
- కనీస వేతనాన్ని పెంచాలి. కనీస వేతనాన్ని రూ.26,000గా నిర్ణయించాలి. ప్రతి ఐదేళ్లకు ధరల స్థాయికి అనుగుణంగా వేతనాలను పెంచాలి.
- వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. కొత్త ఉద్యోగ అవకాశాలను సృష్టించాలి. 'అగ్నిపథ్' పథకాన్ని వెంటనే నిలిపివేయాలి.
- ఎనిమిది గంటల పని దినాన్ని దెబ్బతీసే చర్యలను వెంటనే నిలిపివేయాలి. సమాన పనికి సమాన వేతనం కల్పించాలి.
- విద్య, ఆరోగ్యానికి బడ్జెట్ కేటాయింపులను గణనీయంగా పెంచాలి.
- కార్మికుల ప్రాథమిక జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలి.
- సీనియర్ సిటిజన్లు గౌరవంగా జీవించగలిగే విధంగా పెన్షన్ ప్రయోజనాలను సవరించి స్థిరపరచాలి.
- 75 లక్షల మంది బీడి కార్మికులకు ఇఎస్‌ఐసి ప్రయోజనాలు లభించేలా చర్యలు తీసుకోవాలి.
- 71 మిలియన్ల కాంట్రాక్ట్ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలి. వారిని ఇఎస్‌ఐసి పరిధిలోకి తీసుకురావాలి. కోటి మంది ఉన్న స్కీమ్ వలంటీర్లను వర్కర్లుగా గుర్తించాలి.
- వలస కార్మికుల కోసం జాతీయ విధానాన్ని రూపొందించాలి. ఇ-శ్రమ్ పోర్టల్‌లో 27.88 కోట్ల మంది కార్మికులు రిజిస్టర్ అయ్యారు. వారందరికీ ప్రయోజనాలు కల్పించాలి.
- గ్రామీణ ఉపాధి హామీ పథకం నమూనాలో నగరాల్లోని నిరుద్యోగులకు ఉపాధి హామీ పథకాన్ని రూపొందించాలి.
- వరదలు, తుపానులు, భారీ వర్షాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సందర్భంలో కార్మికులకు అత్యవసర సహాయం అందించడానికి ఒక నిధిని ఏర్పాటు చేయాలి.
- ఇంటి నుండి వివిధ ఉద్యోగాల్లో నిమగ్నమైన వారికి వేతనాలు, సామాజిక భద్రత, ఆరోగ్య సంరక్షణను నిర్ధారించే పథకాలను రూపొందించాలి.
- నిర్మాణ కార్మికులను ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఇఎస్‌ఐసి) పథకం కిందకు తీసుకురావాలి.

భారతీయులకు గోల్డెన్ వీసా అవకాశం

- రూ.23.3 లక్షలు చెల్లిస్తే జీవితకాల నివాసం
- యుఎఇ ప్రకటన

యుఎఇ : భారతీయులు జీవిత కాలం నివసించేందుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ) కొత్తగా నామినేషన్ ఆధారిత గోల్డెన్ వీసాని ప్రకటించింది. దీని ద్వారా రూ.23.3 లక్షలు (ఎఇడి 1,00,000) చెల్లించి శాశ్వత కాల నివాస అనుమతిని పొందవచ్చు. గతంలో ఆస్తుల కొనుగోలు, వ్యాపారాల్లో పెద్ద మొత్తంలో పెట్టుబడులు కచ్చితంగా పెట్టాలి, కొత్త వీసాకి ఆ నిబంధనలు లేవని యుఎఇ సోమవారం ప్రకటించింది..

ఎవరు అర్హులు ?

ఈ కొత్త గోల్డెన్ వీసాకి శాస్త్రవేత్తలు, ఎగ్జిక్యూటివ్‌లు, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, విశ్వవిద్యాలయ ఫ్యాకల్టీ , 15 సంవత్సరాల అనుభవం ఉన్న నర్సులు, కంటెంట్ క్రియేటర్లు, యూట్యూబర్లు, పాడ్‌కాస్టర్లు, 25 ఏళ్లు పైబడిన ఈ స్పోర్ట్స్ ప్రొఫెషనల్స్, లగ్జరీ బోట్ యజమానులు, మారిటైమ్ ఎగ్జిక్యూటివ్‌లను కవర్ చేస్తుంది. ఇది గతంలోని గోల్డెన్ వీసా నిబంధనల కంటే భిన్నమైంది. పెట్టుబడిదారులు, ఉద్యోగస్తులు, అత్యున్నత నైపుణ్యాలున్న విద్యార్థులకు మాత్రమే పరిమితం కాకుండా అనేక వృత్తులవారికి అవకాశం కల్పిస్తోంది.

దరఖాస్తు ప్రక్రియ ఎలా ఉంటుంది?

భారతదేశంలోని వన్ వాస్కో సెంటర్లు, రిజిస్టర్డ్ ఆఫీసులు, ఆన్‌లైన్ పోర్టల్ లేదా కాల్ సెంటర్ ద్వారా దరఖాస్తు చేయవచ్చు. ఫీజు రూ.23.3 లక్షలు (ఎఇడి 1,00,000) చెల్లించిన అనంతరం అర్హత నిర్ధారించడానికి యాంటీ మనీ లాండరింగ్, క్రిమినల్ రికార్డ్, సోషల్ మీడియా తనిఖీలు నిర్వహిస్తారు. దరఖాస్తుదారులు యుఎఇ ఆర్థిక వ్యవస్థకు , సమాజానికి ఎలా దోహదపడగలరో పరిశీలిస్తారు. రయాద్ గ్రూప్ దరఖాస్తులను యుఎఇ ప్రభుత్వానికి పంపిస్తుంది, అది తుది నిర్ణయం తీసుకుంటుంది. దరఖాస్తు చేయడానికి దుబాయ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంటి నుండే ప్రీ అప్రూవల్ పొందవచ్చు. ఈ వీసా శాశ్వతంగా ఉంటుంది. వీసా పొందిన వ్యక్తులు తమ కుటుంబ సభ్యులను యుఎఇకి తీసుకురావచ్చు, సిబ్బందిని నియమించుకోవచ్చు, వ్యాపారం, వృత్తిపరమైన కార్యకలాపాలు చేసుకోవచ్చు. మొదటి దశలో భారతదేశం, బంగ్లాదేశ్‌లను ఎంపికచేసింది. ఇది భారత్, యుఎఇల మధ్య 2022లో కుదిరిన కాంప్రహెన్సివ్ ఎకనామిక్ పార్టనర్‌షిప్ ఒప్పందం (సిఇపిఎ)లో భాగం.. రాబోయే మూడు నెలల్లో ఐదు వేల మంది భారతీయులు ఈ వీసా కోసం దరఖాస్తు చేస్తారని అంచనా. భారతీయులకు కొత్త వీసా యుఎఇలో దీర్ఘకాలం ప్రయోజనకరంగా ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

పహల్గాం ఉగ్రదాడి కేసు

- ఇద్దరు నిందితులకు పది రోజుల కస్టడీ

జమ్మూ : పహల్గాం ఉగ్రదాడి కేసులో ఇద్దరు నిందితులకు మరో పది రోజుల ఎన్ఐఎ కస్టడీ విధించారు. జమ్మూలోని ప్రత్యేక కోర్టు సోమవారం ఈ మేరకు అనుమతించింది. గతంలో విధించిన కస్టడీ ముగియడంతో నిందితులు పర్వైజ్ అహ్మద్ జోథర్, బషీర్ అహ్మద్ జోథర్‌లను సోమవారం ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు ముందు ప్రవేశపెట్టారు. దర్యాప్తును కొనసాగించడానికి వీలుగా వీరి రిమాండ్‌ను పొడిగించాలన్న ఎన్ఐఎ అభ్యర్థనను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. జూన్ 22న ఈ ఇద్దర్నీ అరెస్టు చేశారు. ఉగ్ర దాడిలో 26 మంది మరణించగా, మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ దాడిలో పాల్గొన్న సాయుధ ఉగ్రవాదులకు నిందితులు ఉద్దేశపూర్వకంగానే ఆశ్రయం కల్పించి, ఆహారం అందించారని, రవాణా సదుపాయం ఏర్పాటు చేశారని ఎన్ఐఎ చెబుతోంది.

బీహార్‌లో ఎస్ఐఆర్‌ను తక్షణమే ఆపండి

ఇండియా వేదిక నాయకుల డిమాండ్

పాట్నా : బీహార్‌లో ప్రస్తుతం కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)ను తక్షణమే నిలిపివేయాలని ఇండియా వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఎస్ఐఆర్ పేరుతో సామాన్య ప్రజల్లో సందేహాలను సృష్టించవద్దని, సంక్లిష్టమైన ఈ ప్రక్రియను వెంటనే ముగించాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. పాట్నాలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్నికల కమిషన్‌కే స్పష్టత లేదని, ప్రస్తుతం గందరగోళస్థితిలో ఉందని విమర్శించారు. ఎస్ఐఆర్ కోసం జూన్ 24న ఇసి జారీ చేసిన మార్గదర్శకాలకు, జూలై 6న రాష్ట్రంలోని అన్ని స్థానిక వార్తాపత్రికల్లో ప్రచురించిన ఇసి పూర్తి పేజీ ప్రకటనకు ఎలాంటి పొంతన లేదని అన్నారు. పూర్తి పేజీ ప్రకటనలోనే రెండు వేర్వేరు విషయాలను పేర్కొన్నారని విమర్శించారు. ఆర్‌జెడి నాయకులు తేజస్వీ యాదవ్ మాట్లాడుతూ ఇండియా వేదిక లేవనెత్తిన సందేహాలకు బీహార్ ప్రధాన ఎన్నికల అధికారి వినోద్ సింగ్ గుంజియాల్ ఇంకా స్పందించలేదని విమర్శించారు. పాస్‌పోర్టుతో సహా 11 పత్రాలను ఓటరు ధ్రువీకరణ కోసం కోరుతున్నారని, వీటిల్లో ఒక్కటీ పేద, అణగారిన వర్గాలు పొందడం అంత సులభం కాదని అన్నారు. బీహార్‌కు చెందిన దాదాపు నాలుగు కోట్లకు పైగా ఓటర్లు ఇతర దేశాలు, రాష్ట్రాలకు వలస వెళ్లారని, ఎస్ఐఆర్ కోసం వీరందర్నీ ఎలా తీసుకొస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. బిఎల్‌ఒలకు సహాయం చేయడం కోసం నాలుగు లక్షల మంది వలంటీర్లను నియమించినట్లు ఇసి తాజాగా ప్రకటించిందని, ఈ వలంటీర్లను ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని, ఈ వలంటీర్ల జాబితాను బహిరంగపర్చాలని యాదవ్ డిమాండ్ చేశారు. రాజేశ్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్ల ధ్రువీకరణ పూర్తి బాధ్యతను ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారుల(ఇఆర్‌ఓ)కు అప్పగించడం తప్పు అని అన్నారు. ఎస్ఐఆర్ కోసం ఉపాధ్యాయులను నియమించారని, దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులపై ప్రభావం పడుతుందని ముఖేష్ సహానీ విమర్శించారు. సమావేశంలో బీహార్ పిసిసి అధ్యక్షులు రాజేష్‌కుమార్, సిపిఎం ఎమ్మెల్యే అవధేష్ కుమార్, సిపిఐ నాయకులు రాంబాబు, వికాస్ షీల్ ఇన్సాన్ పార్టీ (విఐపి) నాయకులు ముఖేష్ సహానీ, సిపిఐ(ఎంఎల్) నాయకులు కునాల్ మాట్లాడారు.

యెమెన్ ఓడరేవులు, విద్యుత్ ప్లాంట్‌పై ఇజ్రాయిల్ దాడులు

- గాజాపై ఆగని మారణకాండ
- 26 మంది పాలస్తీనియన్ల మృతి

గాజా, జెరూసలేం : హౌతి రెబెల్స్ లక్ష్యాలపై ఇజ్రాయిల్ మిలటరీ సోమవారం తెల్లవారు జామున దాడులు చేసింది. యెమెన్‌లోని మూడు ఓడరేవులు, విద్యుత్ ప్లాంట్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు మిలటరీ ప్రకటించింది. దాదాపు నెల రోజుల కాలంలో యెమెన్‌పై జరిగిన మొదటి దాడి ఇది. మూడు ఓడరేవుల్లోని ప్రజలను వెంటనే ఖాళీ చేయాల్సిందిగా మిలటరీ హెచ్చరికలు జారీ చేసిందని, ఆ వెంటనే వరుసగా దాడులకు దిగిందని హౌతి ఆధ్వర్యంలోని టివి వెల్లడించింది.

సాయం కోసం వచ్చినవారిపై అమానుష దాడులు

కాల్పుల విరమణ ఒప్పందంపై చర్చలు కొనసాగుతుండగానే.. ఇజ్రాయిల్ దళాలు సోమవారం గాజాపై విరుచుకుపడ్డాయి. సహాయం కోసం శిబిరాల వద్ద బారులు తీరిన అన్నార్తులపై కూడా అమానుషంగా దాడులు చేశాయి. తాజా దాడుల్లో 26 మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. గత 24 గంటల్లో 105 మృతదేహాలను, 356మంది క్షతగాత్రులను ఆస్పత్రులకు తీసుకొచ్చారని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. గతంలో హమాస్‌తో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయిల్ మార్చి 18న ఉల్లంఘించింది. అప్పటి నుంచి 6,964 మంది పాలస్తీనియన్లు చనిపోగా 24,576 మంది గాయపడ్డారు. 2023లో గాజాపై యుద్ధం మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటి వరకూ 57,523 మంది పాలస్తీనియన్లు చనిపోయారు. 1,36,617 మంది గాయపడ్డారు. ఇంకా వేలాది మంది శిథిలాల కింద చిక్కుకుపోయి ప్రాణాలు కోల్పోయి ఉంటారని భావిస్తున్నారు. ఇజ్రాయిల్ దళాలు తాజాగా బెయిట్ లాహియాపై డ్రోన్ దాడి జరిపాయి. సెంట్రల్ గాజా సిటీలోని అల్-ఫవాఖిర్ వీధిపై కూడా దాడి జరిగింది. గాజా సిటీకి పశ్చిమాన ఉన్న అల్-నజర్‌లోని అల్-షిఫా వీధి పైన కూడా ఇజ్రాయిల్ దాడి చేసింది. ఇజ్రాయిల్ బలగాలు ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని ఇళ్లను నేలమట్టం చేశాయి.

ట్రంప్‌తో నెతన్యాహూ భేటీ

ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సోమవారం వాషింగ్టన్ చేరుకొని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో చర్చలు ప్రారంభించారు. హమాస్‌తో కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవాలని ఇజ్రాయిల్‌పై ట్రంప్ ఒత్తిడి తీసుకువస్తున్నారు. 21 నెలలుగా సాగిస్తున్న యుద్ధానికి ఇక నెతన్యాహూ స్వస్తి చెబుతారని గట్టిగా విశ్వసిస్తున్నానని ట్రంప్ గతంలోనే చెప్పారు. ఈ వారంలోనే ఒక ఒప్పందం కుదురుతుందని కూడా ఆయన ధీమా వ్యక్తం చేశారు. వాషింగ్టన్ బయలుదేరే ముందు నెతన్యాహు విలేకరులతో మాట్లాడుతూ 'ఇప్పటికే ఒప్పందంపై చర్చించాం. షరతులకు అంగీకరించాం. ఇప్పుడు ఒప్పందంపై కసరత్తు చేస్తాం' అని తెలిపారు. ట్రంప్‌తో జరిపే సంప్రదింపులు సత్ఫలితాన్ని ఇస్తాయని ఆశిస్తున్నామన్నారు.

బీహార్ ఓటర్ల జాబితా సవరణలపై 10న సుప్రీం విచారణ

న్యూఢిల్లీ : బీహార్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు ఈ నెల 10న అత్యవసర విచారణ చేపట్టనుంది. ఈ మేరకు జస్టిస్ సుధాంశు ధులియా, జస్టిస్ జోమాల్యా బాగ్చిలతో కూడిన ధర్మాసనం సోమవారం తెలియజేసింది. ఎస్ఐఆర్‌లో భాగంగా 1987 తర్వాత జన్మించిన వారు తమ జనన ధ్రువీకరణ, శాశ్వత నివాస పత్రాలు, వారి తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు సహ మొత్తం 11 పత్రాలను సమర్పించాలని ఎన్నికల కమిషన్ (ఇసి) ఆదేశించిన సంగతి తెలిసిందే. ఎన్నికలు సమీపిస్తున్న వేళ హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహిస్తుండటం పట్ల బీహార్‌లోని ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇసి ఆదేశాలను సవాలు చేస్తూ, ఓటర్ల జాబితా సమగ్ర సవరణను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఆర్‌జెడి ఎంపి మనోజ్ ఝా, టిఎంసి ఎంపి మహువా మొయిత్రా, ఎడిఆర్ కార్యకర్త యోగేంద్ర యాదవ్ పిటిషన్లు దాఖలు చేశారు. బీహార్‌లోని కోట్లాదిమంది పేద, అణగారిన వర్గాలకు చెందిన ఓటర్లు తాము నివసిస్తున్నట్లు ధ్రువీకరించేలా ఆధార్, రేషన్ కార్డులు కాకుండా ఇతర పత్రాలను సమర్పించాలంటూ జూన్ 24న ఇసి జారీచేసిన ఎస్ఐఆర్ నోటిఫికేషన్ కఠిన నిబంధనలు విధించిందని సీనియర్ న్యాయవాది సింఘ్వీ వాదించారు. ఎన్నికలు జరుగుతున్న బీహార్‌లో ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ నిర్వహించడానికి గల కారణాన్ని వివరించాలని సీనియర్ న్యాయవాది కపిల్ సిబాల్ కోరారు. ఈమేరకు ఇసికి బెంచ్ నోటీసులు జారీ చేయాలని కోరారు.

ఇండోనేషియాలో బద్దలైన అగ్నిపర్వతం

- 18 కిలోమీటర్ల ఎత్తున బూడిద మేఘాలు

జకార్తా : ఇండోనేషియాలోని మౌంట్ లూటోబి లకి లకి అగ్నిపర్వతం సోమవారం బద్దలైంది. దీంతో ఆకాశంలోకి రికార్డు స్థాయిలో దాదాపు 18కిలోమీటర్ల ఎత్తున బూడిద మేఘాలు ఏర్పడ్డాయి. గత కొద్ది కాలంగా రగులుతూ క్రియాశీలంగా వున్న ఈ అగ్నిపర్వతం నుండి వెలువడుతున్న లావా, రాళ్ళురప్పలు పర్వతం కిందుగా ఐదు కిలోమీటర్ల వరకు ప్రవహిస్తున్నాయి. ఈ ప్రభావంతో మొత్తంగా సమీప గ్రామాలపై దట్టంగా బూడిద కమ్మేసినట్లు కనిపిస్తోంది. గత నెల రోజుల నుండి ఏ క్షణంలోనైనా పేలే అవకాశం వుందని అధికారులు అప్రమత్తం చేస్తూనే వస్తున్నారు. ఇండోనేషియా భూగర్భ విభాగ అధికారులు డ్రోన్లతో అక్కడి పరిస్థితులను పరిశీలించగా లావాతో పూర్తిగా బిలం నిండినట్లు కనిపించిందని చెప్పారు. దీన్ని బట్టి చూస్తుంటే భూగర్భంలో శిలాద్రవం కదలికలు బాగా వున్నట్లు తెలుస్తోందని చెప్పారు. గతేడాది నవంబ రులో కూడా ఈ అగ్నిపర్వతం బద్దలైంది. అప్పుడు 9మంది మరణించగా, డజన్ల సంఖ్యలో గాయపడ్డారు. ఆ తర్వాత మళ్లీ ఇప్పుడే. ప్రమాద తీవ్రతను అంచనా వేసి డేంజర్ జోన్‌ను విస్తరించే ఆలోచన చేస్తున్నామని అధికారులు చెప్పారు. రింగ్ ఆఫ్ ఫైర్ పొడవునా గల ఇండోనేషియాలో క్రియాశీలంగా వున్న అగ్నిపర్వతాలు 120 వరకు వున్నాయి.

షేక్ హసీనాపై అభియోగాలు మోపాలా? వద్దా ?

- 10న నిర్ణయించనున్న ట్రిబ్యునల్

ఢాకా : బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా, ఆమె ఇద్దరు సహాయకులపై అభియోగాలు మోపాలా? వద్దా? అనే విషయమై బంగ్లాదేశ్ అంతర్జాతీయ నేర ట్రిబ్యునల్ గురువారం (10వ తేదీ) నిర్ణయం తీసుకోనుంది. ఈ మేరకు డైలీ స్టార్ వార్తాపత్రిక వెల్లడించింది. గతేడాది జులైలో విద్యార్థులు సహ మొత్తంగా ప్రజలపై పాల్పడిన దాడులు, నేరాలకు సంబంధించిన కేసులో మాజీ హోం మంత్రి అసదుజ్జమన్ ఖాన్ కమల్, మాజీ ఐజి చౌదరి అబ్దుల్లా అల్ మమున్‌లు కూడా నిందితులుగా చేర్చింది. హసీనా సహ ముగ్గురి తరఫున డిఫెన్స్ న్యాయవాదులు దాఖలు చేసిన పిటిషన్లపై త్రిసభ్య ట్రిబ్యునల్ విచారణ జరుపుతుంది. తమ క్లయింట్లపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమైనవని, వాటిని తొలగించాలని న్యాయవాదులు కోరుతున్నారు.

రొట్టెల పండగకు పోటెత్తిన జనం

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి లోకేష్ ప్రారంభించారు. మంత్రి పి.నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి పాఠశాల మొత్తం కలియదిరిగారు. విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆప్యాయంగా పలకరించారు. డిజిటల్ తరగతి గదులు, వసతులు, పాఠశాల గ్రౌండ్ చూసి ఆశ్చర్యపోయారు. అనంతరం విఆర్‌సి మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేష్ మాట్లాడారు. మధ్యాహ్న భోజనం పథకం కింది విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం వండిపెడుతున్నామన్నారు. దీనికి ముందు పాఠశాలలో తమకు చదువు చెప్పించాలని గత శనివారం కమిషనర్‌ను అభ్యర్థించిన ఇద్దరు చిన్నారులు సిహెచ్ పెంచలయ్య, వి.వెంకటేశ్వర్లలకు అడ్మిషన్ ఫారాలను లోకేష్ సమక్షంలో ఎంఒ వెంకటరమణ అందజేశారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కలెక్టర్ ఒ.ఆనంద్, ఎంఎల్‌ఎలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కాకర్ల సురేష్, కావ్య కృష్ణారెడ్డి, ఎంఎల్‌సి బల్లి కల్యాణ్ చక్రవర్తి, జనసేన నాయకులు అజయ్‌కుమార్, నూనె మల్లికార్జున యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ ఆగ్రోస్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 33/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరులో నివాసం ఉంటున్న **శ్రీ తాడిశెట్టి మురళి మోహన్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **30.06.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేది: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీ తాడిశెట్టి మురళి మోహన్ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	శ్రీ తాడిశెట్టి మురళి మోహన్
2.	దివాలాదారు చిరునామా	బి-001, ఎన్‌సిసి అర్బన్, బ్లాక్ ఎ, గ్రౌండ్ ఫ్లోర్, ఉమా మహేశ్వరి కాలనీ, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, పట్టాభిపురం, గుంటూరు-522006 **మరియు** డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	30.06.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హాఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnicagros@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025** వరకు చెల్లుతుంది

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ ఆగ్రోస్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ తాడిశెట్టి వెంకట్ రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 34/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న **శ్రీ తాడిశెట్టి వెంకట రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **02.07.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ తాడిశెట్టి వెంకట రావ్ యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్- 500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేది: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీ తాడిశెట్టి వెంకట రావ్ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	శ్రీ తాడిశెట్టి వెంకట రావ్
2.	దివాలాదారు చిరునామా	8-2-416, స్టోన్ వ్యాలీ, సి-6, రోడ్ నెం. 4, బంజారాహిల్స్, హైదరాబాద్-500034 **మరియు** డి.నెం. 6-23-6/సి, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	02.07.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హాఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnicagros@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025** వరకు చెల్లుతుంది

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ తాడిశెట్టి నరసింహా రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 68/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరులో నివాసం ఉంటున్న **శ్రీ తాడిశెట్టి నరసింహా రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **02.07.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ తాడిశెట్టి నరసింహా రావ్ యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేది: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీ తాడిశెట్టి నరసింహా రావ్ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	శ్రీ తాడిశెట్టి నరసింహా రావ్
2.	దివాలాదారు చిరునామా	7-7-51, 7వ లైన్, కాకుమానువారి తోట, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002 **మరియు** డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	02.07.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హాఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnictobacco@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025** వరకు చెల్లుతుంది

ఫారం సి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ రూల్స్ 2019 లోని (కార్పొరేట్ రుణగ్రహీతలకు వ్యక్తిగత హామీదారుల దివాల ప్రక్రియ కోసం న్యాయ నిర్ణేతకు దరఖాస్తు) రూల్ 9(1) క్రింద)
మెస్సర్స్ ఎత్నిక్ టొబాకో (ఇండియా) లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
శ్రీ తాడిశెట్టి సుబ్బా రావ్ యొక్క రుణదాతలకు గమనిక

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, అమరావతి వారు IBC, 2016, సెక్షన్ 60 క్రింద దివాలా ప్రక్రియ విషయంలో **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** వారిచే సెక్షన్ 121 క్రింద దాఖలు చేయబడిన **CP (IB) No. 72/95/AMR/2022** లో ఇచ్చిన తీర్పు ప్రకారము గుంటూరులో నివాసం ఉంటున్న **శ్రీ తాడిశెట్టి సుబ్బా రావ్** పై దివాలా ప్రక్రియ ప్రారంభించుటకు **02.07.2025** తేదీన ఉత్తర్వు జారీ చేయడమైనది.
శ్రీ తాడిశెట్టి సుబ్బా రావ్ యొక్క రుణదాతలను **15.07.2025** న లేదా ఆలోగా తగిన రుజువులతో వారి క్లైములను బ్యాంక్రప్టసీ ట్రస్టీకు **ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరి హిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ** వద్ద సమర్పించాలని ఇందుమూలముగా కోరుతున్నాము.
రుణదాతల క్లెయిమ్‌ల సమర్పణకు చివరి **తేది: 15.07.2025.** రుణదాతలు స్వయంగా లేదా రిజిస్టర్డ్ పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ లేదా ఎలక్ట్రానిక్ విధానముల ద్వారా దాఖలు చేయవచ్చును.

క్రసం.	దివాలాదారు శ్రీ తాడిశెట్టి సుబ్బా రావ్ యొక్క వివరములు	
1.	దివాలాదారు పేరు	శ్రీ తాడిశెట్టి సుబ్బా రావ్
2.	దివాలాదారు చిరునామా	డి.నెం. 2-49, పోతూరు గ్రామము, గుంటూరు (రూరల్), గుంటూరు **మరియు** డి.నెం. 6-23-6/ఎ, జయ టవర్స్, 5వ లేన్, 4వ క్రాస్ రోడ్, అరుండల్‌పేట్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002.
3.	దివాలా ప్రక్రియ ప్రారంభ తేది	02.07.2025
4.	క్లైముల దాఖలు కొరకు ఆఖరు తేది	15.07.2025 (ఈ నోటీసు తేది నుండి 7 రోజులు)
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరములు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న తీర్మాణ నిపుణుల పేరు మరియు రిజిస్ట్రేషన్ నెం.	**పేరు: కూరపాటి శింగరయ్య చౌదరి రిజిస్ట్రేషన్ నెం. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
7.	బోర్డు వద్ద నమోదైన బ్యాంక్రప్టసీ ట్రస్టీ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. ఎ-807, బ్లాక్-ఎ, మహీంద్ర అశ్విత, హాఫీజ్‌పేట్ రోడ్, కూకట్‌పల్లి, తెలంగాణ-500085. ఇ-మెయిల్: **kurapatichowdary55@gmail.com**
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుటకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	ఫ్లాట్ నెం. 104, కావూరి సుప్రీమ్ ఎన్‌క్లేవ్, కావూరిహిల్స్, మాధాపూర్, హైదరాబాద్-500033, తెలంగాణ. **ఇ-మెయిల్: pg.ethnictobacco@gmail.com**

గమనిక: రుజువులతో తప్పుడు లేదా తప్పుద్రోవ పట్టించే క్లైముల దాఖలుపై, ఇన్సాల్వెన్సీ మరియు బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియు ఏదేని వర్తించు ఇతర చట్టంలోని నిబంధనలను అనుసరించి జరిమాన విధించబడును.

కూరపాటి శింగరయ్య చౌదరి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
తేది: 08.07.2025 **Reg No. IBBI/IPA-003/IP-N000149/2017-2018/11728**
ప్రదేశం: హైదరాబాద్ **AFA 31.12.2025** వరకు చెల్లుతుంది

జీవన సారథం

తన ఆలోచనలను ఇతరులతో పంచుకోవడం, ఎదుటివాళ్ల మాటకు విలువివ్వడం అలవరచుకొంటే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు.

మీ కోసం

గ్యాస్ స్టవ్ కొత్తదానిలా మెరవాలంటే నిమ్మకాయ తొక్కలను ఉడికించి ఆ నీటితో స్పాంజిని ముంచి తుడవాలి.

JEEVANA జీవన the family

నిజాయితీ

వడమాలపేట ఉన్నత పాఠశాల విద్యార్థులు తమ భౌతికశాస్త్ర ఉపాధ్యాయులు పురుషోత్తం సార్‌తో కలసి తిరుపతి సైన్స్ సెంటర్ని సందర్శించడానికి వెళ్ళారు. సైన్స్ సెంటర్ ముందున్న టిఫిన్ షాపులో అందరూ టిఫిన్ చేశారు. రవి తన బిల్లు రూ.20లకు రూ.500ల నోటు ఇచ్చాడు. షాపతను 'చిల్లర లేదని ఇంటికెళ్ళేటప్పుడు ఇవ్వమ'ని రవికి తిరిగి ఇచ్చేశాడు.

సాయంత్రం సైన్స్ సెంటర్ నుంచి ఇంటికి బయల్దేరేటప్పుడు రవి, టిఫిన్ షాపతనికి డబ్బులు ఇద్దామా వద్దా అనే డైలామాలో పడ్డాడు. అందరూ బస్సు ఎక్కుతుంటే రవి తటపటాయించాడు. అది చూసిన పురుషోత్తం సార్ రవి దగ్గరకొచ్చి, 'ఏమిటీ నీ సమస్య' అని అడిగారు. రవి ఉన్నదున్నట్లుగా బదులిచ్చాడు. అందుకు సార్ ఇలా చెప్పారు.

"ఈ రోజు పొద్దున ప్రార్థనా సమావేశంలో హెడ్ మిస్ట్రస్ కరుణా మేడమ్ గారు 'ఆవు – పులి' కథ చెప్పారు కదా! అందులోని నీతి ఏం తెలుసుకున్నావు? ఆవు తిరిగి పులి దగ్గరకు వెళ్ళకున్నా పులి ఏమీ చేయలేదని ఆగిపోలేదు. ఇచ్చిన మాటకు కట్టుబడి పులి దగ్గరకు వెళ్ళింది. ఆవు నిజాయితీకి మెచ్చి పులి వదిలేసింది. ఇపుడు నువ్వు ఏం చేయాలంటే ...' అని సార్ మాటలు పూర్తవ్వకుండానే, రవి నేరుగా టిఫిన్ షాపతనికి ఇరవై రూపాయలు ఇచ్చాడు. 'నీవెవరో కూడా నాకు గుర్తు లేదు. నమ్మకంగా ఇచ్చావు. ఎంత మంచివాడవు' అని రవిని మెచ్చుకుంటూ షాపతను ఓ జామపండును ఇచ్చాడు. రవి ఎంతో సంతోషంతో బస్సు ఎక్కాడు.

- సురేంద్ర రొడ్డ,
94915 23570.

గుర్తించండి

పిల్లలూ, ఇక్కడ కనిపిస్తున్న ఇంగ్లీషు పదాలు, పక్కనే ఉన్న బాక్సులో గజిబిజిగా ఉన్నాయి. ఎక్కడున్నాయో కనిపెట్టండి చూద్దాం.

నేను గీసిన బొమ్మ

ఘజాల,
8వ తరగతి,
ఎస్‌కెవిటిహైస్కూల్,
రాజమహేంద్రవరం.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అవసరం చేసిన ఆవిష్కరణ!

కాలేజీ కుర్రాళ్లు అనగానే ఫ్యాషన్ ఫ్యాషన్ బట్టలు వేసుకోవడం, రకరకాల క్రాఫ్‌లతో జుట్టు దువ్వుకోవడం అని ఠక్కున గుర్తుకొస్తుంది. కానీ, విజయనగరం జిల్లా కొత్తవలసకి చెందిన సిద్ధుని చూస్తే మాత్రం ఆ అభిప్రాయం మార్చుకోవాల్సిందే. ఒక అవసరం ఆ యువకున్ని ఆవిష్కర్తని చేసింది. పేద కుటుంబంలో పుట్టిన సిద్ధుకి, కాలేజీకి వెళ్లే కిలోమీటర్ల కొద్దీ ప్రయాణం సమయంతో పాటు ఆర్థికంగా కూడా ఖర్చే. ఈ సమస్యని అధిగమించేందుకు సిద్ధు సొంతంగా ఎలక్ట్రిక్ సైకిల్‌ని తయారు చేసుకున్నాడు. ఇప్పుడు ఎంచక్కా.. దానిపై కాలేజీకి వెళుతున్నాడు.

విజయనగరం జిల్లా జాడావారి కొత్తవలసలో సిద్ధు నివసిస్తున్నాడు. అక్కడి నుండి ప్రతిరోజూ 17 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజాంలోని కాలేజీకి వెళ్లడం అతని దినచర్య. ప్రస్తుతం ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. సిద్ధు అమ్మానాన్న సింహాచలం, వెంకటలక్ష్మి బతుకుదెరువు కోసం తమిళనాడుకి వలసవెళ్లారు. 10వ తరగతి చదువుతున్న చెల్లి, తను గ్రామంలో

అమ్మమ్మ దగ్గరే ఉండిపోయారు. ఈ పరిస్థితుల్లో సిద్ధుకి ప్రతిరోజూ కాలేజీకి వెళ్లడం ఆర్థికంగా భారమైంది. గ్రామం నుండి రహదారికి చేరుకోవడానికి 3 కి.మీ నడిచేవాడు. ఆపై ఆటోలో 14 కిలోమీటర్లు ప్రయాణించి కాలేజీకి చేరుకునేవాడు. రోజుకి రూ.60 ఖర్చు అయ్యేది. ఇంటర్ మొదటి సంవత్సరమంతా ఈ ఖర్చు భరించాడు. దీన్ని అధిగమించాలనే ఈ సెలవుల్లో ఓ గట్టి నిర్ణయం తీసుకున్నాడు. అతని ఆకాంక్షకి, తోటి స్నేహితుడు, చదువు చెప్పిన ఓ మాస్టారు తోడుగా నిలిచారు.

పాఠశాల స్థాయిలో అటల్ టింకరింగ్ లాబరేటరీ (ఎటిఎల్) ద్వారా నూతన ఆవిష్కరణలపై సిద్ధు మక్కువ పెంచుకున్నాడు. ఆ ఆసక్తితోనే ఈ వేసవిలో తను నేర్చుకున్న రోబొటిక్స్ సైన్సుని నిత్యావసరంలోకి మార్చడంపై శ్రద్ధ పెట్టాడు. ఎలక్ట్రికల్ బ్యాటరీతో నడిచే సైకిల్‌ని తయారు చేయాలన్న సిద్ధు సంకల్పానికి ఈశ్వరరావు మాస్టారు, స్నేహితుడు జగ్గుపల్లి రాజేష్ తోడయ్యారు. అలా తయారైన 'ఈ సైకిల్'తో సిద్ధు ఇప్పుడు కాలేజీకి వెళుతున్నాడు. సైకిల్ గురించి సిద్ధు ఇలా చెబుతున్నాడు.

'సైకిల్ కోసం మొత్తం రూ.35 వేలు ఖర్చు అయ్యింది. ఆన్‌లైన్లో కావాల్సిన మెటీరియల్ తెప్పించుకున్నాను. మూడు గేర్లతో సైకిల్ తయారు చేశాను. ఫస్ట్ గేర్ 25 కిలోమీటర్ల వేగంలో అమర్చాను. సెకండ్ గేర్ 25 నుండి 35 కిలోమీటర్ల వేగంలో ఫిట్ చేశాను. ఇక థర్డ్ గేర్ 50 కిలోమీటర్ల దగ్గర ఫిక్స్ చేశాను. హబ్ మోటార్, యాక్సిలేటర్ కూడా అమర్చాను. ఈ సైకిల్ 120 కేజీల బరువును మోయగలదు. మూడున్నర గంటలు ఛార్జింగ్ పెడితే 80 కిలోమీటర్లు ప్రయాణిస్తోంది' అంటూ తన సైకిల్ గురించి మెరిసే కళ్లతో సిద్ధు చెప్పాడు.

ఇంకో ముఖ్యమైన విషయం గురించి కూడా సిద్ధు ప్రస్తావించాడు. 'ఈ సైకిల్‌పై ప్రయాణించడం మొదలుపెట్టాక అయ్యే ఖర్చుని లెక్క చూస్తే, రోజుకు సగటున రూ.6 పడుతోంది. అంటే గతంలో నాకు అయ్యే ఖర్చులో ఇది పదోవంతు' అంటున్న సిద్ధు సంతోషం అతని కళ్లల్లో స్పష్టంగా కనిపించింది.

సైకిల్‌ని మరింత ఆకర్షణీయంగా తయారు చేయాలంటే సిద్ధుకి ఏదేని డిజైనింగ్ యూనిట్స్ సాయం చేయాలని రాజేష్, ఈశ్వరరావు మాస్టారు కోరుతున్నారు. ఈ సందర్భంగా ఒక అవసరాన్ని ఆవిష్కరణ దిశగా తీసుకెళ్లిన సిద్ధుని అభినందించకుండా ఉండలేం. భవిష్యత్తులో అతను మరిన్ని నూతన ఆవిష్కరణల వైపు మొగ్గు చూపాలని కోరుకుందాం.

బట్టలు ఇలా ఆరబెట్టాలి!

వర్షాకాలంలో ఉతికిన బట్టలు ఒక పట్టాన ఆరవు. బయట వానకి తడుస్తాయని చాలా మంది ఇంట్లోనే వాటిని ఆరబెడుతుంటారు. ఇలా చేయడం వల్ల ఇల్లంతా దుర్వాసన వస్తుంది. పైగా బట్టల్లో తేమ అలాగే ఉండిపోయి, ఇన్‌ఫెక్షన్లు రావడానికి అవకాశం ఉంటుంది. అయితే, కొన్ని సులభమైన ఇంటి చిట్కాలు పాటిస్తే ఈ సమస్యను తేలికగా ఎదుర్కోవచ్చు.

బేకింగ్ సోడా : బేకింగ్ సోడా తేమను గ్రహించడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. బేకింగ్ సోడాని బట్టలపై కొద్దిగా చల్లి కొన్ని గంటలు అలాగే ఉంచాలి. తర్వాత అది పూర్తిగా ఆరిన తర్వాత ఆ దుమ్మును తుడవాలి లేదా వాక్యూమ్ చేయాలి. ఇలా చేస్తే దుర్వాసన చాలా వరకు తగ్గిపోతుంది.

వైట్ వెనిగర్ స్ప్రే : వెనిగర్‌కు యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. అందుకే నీరు, వెనిగర్ సమాన మోతాదులో కలిపి స్ప్రే బాటిల్‌లో వేసుకోవాలి. తడి దుప్పటిపై స్ప్రే చేసి, గాలి వచ్చే చోట

ఆరబెట్టాలి. ఇలా చేస్తే కొన్ని నిమిషాల్లోనే వాసన పోతుంది.

వేప ఆకులు లేదా కర్పూరంతో.. : వేప ఆకు, కర్పూరం సహజ యాంటీ ఫంగల్ పదార్థాలు. మడతల మధ్య వేప ఆకులు లేదా కర్పూరం పెట్టాలి. ఇలా చేయడం వల్ల తేమ తగ్గి ఫ్రెష్ వాసన కలిగిస్తాయి.

హెయిర్ డ్రైయర్ సహాయం : ఎండ లేకపోతే, హెయిర్ డ్రైయర్‌ను తక్కువ హీట్ సెట్టింగ్‌లో పెట్టి బట్టలపై నెమ్మదిగా గాలిని పంపాలి. ఫాబ్రిక్ పాడవకుండా జాగ్రత్తగా చేయాలి. ఇది అన్ని బట్టలకు కుదరదు. చిన్న పిల్లల బట్టలు, సాక్స్ లాంటి వాటికి మాత్రం బాగా ఉపయోగపడుతుంది.

కాఫీ బీన్స్ లేదా యాక్టివేటెడ్ చార్కోల్ : ఇవి తేమను ఆకర్షించి, వాసనను హరించడంలో చాలా బాగా పనిచేస్తాయి. చిన్న గుడ్డ సంచి తీసుకుని అందులో కాఫీ బీన్స్ లేదా చార్కోల్ వేసి బట్టల పక్కన ఉంచితే, ఫలితం తక్షణమే కనబడుతుంది.

గాలి వచ్చే ప్రదేశంలో ఆరబెట్టడం : వర్షం పడకపోయినా, ఒక మోస్తరు వెలుతురు లేదా గాలి ఉన్న చోట బట్టలు ఆరబెట్టాలి. ఇంటి బాల్కనీలో, తలుపులు తెరిచి గాలి వచ్చే చోట ఉంచితే చాలు. చెడు వాసన లేకుండా బట్టలు ఆరతాయి.

'కూలీ' తప్ప వేరే ధ్యాస లేదు

రజనీకాంత్ హీరోగా, లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కూలీ'. ఆగస్టు 14న ఈ సినిమా విడుదలవుతోంది. యాక్షన్, ఎమోషనల్ అంశాలతో కూడిన ఈ కథకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నారు. తాజాగా లోకేశ్ ఓ ఇంటర్వ్యూలో సినిమా విశేషాలు మాట్లాడారు. 'గత రెండేళ్లుగా నాకు 'కూలీ' తప్ప మరే విషయంపై ధ్యాస లేదు. నా కుటుంబం, స్నేహితులు, వ్యక్తిగత జీవితమంతా పక్కనపెట్టాను. పూర్తిగా ఈ సినిమాకు అంకితమయ్యాను. నా 36, 37వ పుట్టినరోజులను కూడా జరుపుకోలేదు. ప్రస్తుతం నాకు అలాంటి జ్ఞాపకాలు అవసరం అనిపించడం లేదు. నా సుదీర్ఘ ప్రయాణంలో ఇదొక కీలకమైన దశ. రజనీసార్ సినిమాను పూర్తి ఫోకస్‌తో చేయాలన్నది నా ఏకైక లక్ష్యం. ఎందుకంటే 'విక్రమ్' తర్వాత 'లియో' చిత్రాన్ని తక్కువ టైంలో పూర్తి చేయాలన్న ఆలోచనతో, కొన్ని ముఖ్యమైన అంశాలు పట్టించుకోలేదు. అందుకే ఈసారి మాత్రం ప్రతి చిన్న విషయాన్ని పర్ఫెక్షన్‌తో చేయడమే లక్ష్యంగా పనిచేశాను' అంటూ తెలిపారు.

మళ్లీ టివి సీరియల్‌లో స్మృతి ఇరానీ

మాజీ కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ మళ్లీ టీవీ సీరియల్‌లో నటిస్తున్నారు. రాజకీయాల్లోకి రాకముందు ఆమె 'క్యోంకి సాస్ బీ కబీ బహు థి' టీవీ సీరియల్‌లో నటించేవారు. ఫుల్ టైం రాజకీయాల్లోకి వచ్చాక ఆ షోకు బ్రేక్ పడింది. ఇప్పుడు మళ్లీ ఈ సీరియల్ సీజన్ 2 వస్తోంది. ఇందులో స్మృతి నటిస్తున్నారు. తాజాగా దానికి సంబంధించిన ఫస్ట్ లుక్‌ను చిత్రబృందం రిలీజ్ చేశారు. ఈ సీరియల్ 2000 నుంచి 2008 మధ్య ప్రసారమైంది. తులసీ వీర్వాని పాత్రలో స్మృతి ఇరానీ కనిపించనున్నారు.

పూరి, సేతుపతి చిత్రం ప్రారంభం

పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ సేతుపతి కాంబోలో సోమవారం సినిమా షూటింగ్ ప్రారంభించారు. ఈ సినిమాలో టబూ, కన్నడ స్టార్ దునియా విజయ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. హీరో, హీరోయిన్స్‌పై లాంగ్ షెడ్యూల్‌ను ప్లాన్ చేసాడు పూరి. ఈ సినిమాను పూరి కనెక్ట్స్ బ్యానర్, జేబీ మోషన్ పిచర్స్ అధినేత జెబి నారాయణ నిర్మాణంలో ఛార్మి, పూరి జగన్నాథ్ సంయుక్తంగా నిర్మాణం చేస్తున్నారు. విష్ణు రెడ్డి సీఈఓగా వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాకు 'బెగ్గర్', 'భవతి భిక్షం దేహి' అనే టైటిళ్ళు పరిశీలనలో ఉన్నాయి.



మాధవ్ ఫస్ట్ లుక్

రవితేజ తమ్ముడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా వరుస చిత్రాలు తెరకెక్కుతున్నాయి. తాజాగా మోక్ష ఆర్ట్స్ నిర్మించనున్న సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ సోమవారం విడుదల చేశారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కనుంది. నూతన డైరెక్టర్ నాగరాజు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాకు 'మారెమ్మ' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు తెలుస్తోంది. ఆగస్టులో గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు సమాచారం.

అక్టోబరు 2న 'కాంతార 2'

'కాంతార' చిత్రానికి ప్రీక్వెల్‌గా ఓ మూవీ రూపొందుతోంది. రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా తాజాగా 'కాంతార : ఏ లెజెండ్ చాప్టర్ 1' చిత్రం అక్టోబర్ 2న విడుదల కానుందని తెలియజేస్తూ చిత్ర బృందం ఓ పోస్టర్‌ని విడుదల చేసింది. హొంబలే ఫిలింస్ నిర్మిస్తున్న ఈ చిత్రం కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ, ఇంగ్లీష్, బెంగాలీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ ప్రీక్వెల్ సినిమాకు రిషబ్ శెట్టే దర్శకత్వం వహిస్తున్నారు. సంగీతాన్ని అజనీష్ లోక్‌నాథ్ అందిస్తున్నారు.



'కోర్ట్' హీరోయిన్ తమిళ సినిమా

'కోర్ట్' సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన తెలుగమ్మాయి శ్రీదేవికి తాజాగా కోలీవుడ్ సినిమా ఛాన్స్ వచ్చింది. ఇటీవలె తన రెండో సినిమా ప్రారంభమైంది. అందుకు సంబంధించిన ఫోటోలను తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసింది. కోలీవుడ్ ప్రముఖ నిర్మాత 'కేజీఆర్' నటిస్తున్న చిత్రంలో ఆమె ఆయనకు జోడీగా నటిస్తున్నారు. కేజీఆర్‌కు నిర్మాతగా తమిళ పరిశ్రమలో మంచి గుర్తింపు ఉంది. గతంలో శివకార్తికేయన్‌తో హీరో, డాక్టర్, అయలాన్ సినిమాలు చేశారు. విజయ్ సేతుపతి కాపే రణసింగంతో పాటు ప్రభుదేవాతో గులేభకావలి వంటి సినిమాలను ఆయన నిర్మించారు.

క్వార్టర్స్‌కు జకోవిచ్, ఫ్లావియో

- ప్రి క్వార్టర్స్‌లో డి-మినర్‌పై గెలుపు

జకోవిచ్ విజయానందం (ఇన్‌సెట్‌లో కోబోల్లి)

లండన్: వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి 6వ సీడ్, సెర్బియాకు చెందిన నొవాక్ జకోవిచ్ ప్రవేశించాడు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో జకోవిచ్ 1-6, 6-4, 6-4, 6-4తో 11వ సీడ్, ఆస్ట్రేలియాకు చెందిన డి-మినర్‌పై విజయం సాధించాడు. తొలి సెట్‌ను 1-6తో కోల్పోయిన 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల విజేత ఆ తర్వాత మూడు సెట్లలో ఒక్కో బ్రేక్ పాయింట్ చొప్పున సాధించి మ్యాచ్‌ను ముగించడం విశేషం. ఇక 22వ సీడ్, ఇటలీకి చెందిన కోబోల్లి 6-4, 6-4, 6-7(4-7), 7-6(7-3)తో అన్‌సీడెడ్, సిలిక్(క్రొయేషియా)పై విజయం సాధించాడు. బుధవారం జరిగే క్వార్టం ఫైనల్లో జకోవిచ్‌తో కోబోల్లి తలపడనున్నాడు.

బెన్సిక్, అనిషిమోవా కూడా..

ఇక మహిళల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్లోకి 13వ సీడ్, అమెరికాకు చెందిన అనిషిమోవా, డెన్మార్క్‌కు చెందిన అన్‌సీడెడ్ క్రీడాకారిణి బెన్సిక్ ప్రవేశించారు. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో బెన్సిక్ 7-6(7-4), 6-4తో 18వ సీడ్, రష్యాకు చెందిన అలెగ్జాండ్రోవాను, అనిషిమోవా(అమెరికా) 6-2, 5-7, 6-4తో 30వ సీడ్ నొస్కోవా(చెక్)ను చిత్తుచేశారు. మరో పోటీలో 19వ సీడ్ సాంసు నోవా 7-5, 7-5తో బౌజాస్(స్పెయిన్)ను ఓడించారు. మంగళవారం జరిగే క్వార్టర్‌ఫైనల్లో టాప్‌సీడ్ సబలెంక అన్‌సీడెడ్, జర్మనీకి చెందిన స్లెగ్మెండ్‌తో తలపడనుంది.

పోరాడి ఓడిన యుకీ బాంబ్రి జంట

పురుషుల డబుల్స్‌లో యుకీ బాంబ్రీ జంట పోరాటం ముగిసింది. సోమవారం జరిగిన ప్రి క్వార్టర్‌ఫైనల్లో 4వ సీడ్ జంట చేతిలో పోరాడి ఓటమిపాలైంది. తొలి సెట్‌ను చేజార్చుకుని, ఆ తర్వాత సెట్‌ను చేజిక్కించుకోవడం, చివరి సెట్‌ను టై బ్రేక్‌లో పోరాడి ఓటమిపాలైంది. దీంతో భారత టెన్నిస్ క్రీడాకారుల పోరాటం ముగిసింది. హోలరాహోరీగా సాగిన ఈ పోరులో 16వ సీడ్ యుకీ బాంబ్రి-గల్లావే(అమెరికా) జంట 4-6, 6-3, 6-7(4-10)తో 4వ సీడ్ గ్రానొల్లెర్స్(స్పెయిన్)-జెబల్లోస్(అర్జెంటీనా) చేతిలో పోరాడి ఓటమిపాలైంది.

లార్డ్స్ టెస్ట్‌కు అందుబాటులో బుమ్రా

టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్

బర్మింగ్‌హామ్: ఇంగ్లండ్‌పై రెండో టెస్ట్‌లో ఘన విజయం సాధించిన చరిత్ర సృష్టించిన టీమిండియాకు మరో శుభవార్త లభించింది. లార్డ్స్ టెస్ట్‌కు జస్ప్రీత్ బుమ్రా అందుబాటులో ఉండనున్నట్లు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ప్రకటించాడు. బుమ్రాపై వర్క్‌లోడ్ తగ్గించాలన్న ఉద్దేశ్యంతో బిసిసిఐ మూడు టెస్ట్‌లకు మాత్రమే ఆడేందుకు అతడికి అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు బుమ్రా దూరంగా ఉన్నాడు. కానీ ఆ టెస్ట్‌లో టీమిండియా ఏకంగా 336 పరుగుల తేడాతో ఇంగ్లండ్ చిత్తుచేసింది. రెండో టెస్ట్‌కు బుమ్రా స్థానంలో చోటు దక్కించుకున్న ఆకాశ్ దీప్ సింగ్ టీమిండియా గెలుపులో కీలకపాత్ర పోషించాడు. రెండో ఇన్నింగ్స్‌లో అద్భుత బౌలింగ్‌తో ఏకంగా ఆరువికెట్లు పడగొట్టాడు. దీంతో బుమ్రా ఎవరి స్థానంలో తుదిజట్టులో చేరతాడనే విషయమై అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది.

మహారాష్ట్రకు ఆడనున్న పృథ్వీ షా

నాగ్‌పూర్: 2025-26 దేశవాళీ సీజన్‌లో మహారాష్ట్ర తరఫున ఆడేందుకు పృథ్వీ షా ఒప్పందం కుదుర్చుకున్నాడు. ఈ మేరకు మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించింది. అలాగే పృథ్వీ షా ధరించే జెర్సీని విడుదల చేసింది. గత సీజన్ మధ్యలో ముంబయి జట్టునుంచి అనధికారికంగా తొలగించబడిన షా.. గత వారం ముంబయి క్రికెట్ అసోసియేషన్(ఎంసిఎ) నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్(ఎన్‌ఓసి) పొందాడు. తాజాగా ఒప్పందం కుదుర్చుకున్నాడు. దీంతో మహారాష్ట్ర జట్టులోని గైక్వాడ్, అంకిత్ బావే, రాహుల్ త్రిపాఠి, రజనీష్ గుల్బానీ, ముఖేష్ చౌదరి వంటి ఆటగాళ్లతో ఆడే అవకాశం పృథ్వీ షాకు దక్కనుంది.

మనుబకర్‌కు పగ్గాలు

- ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: పారిస్ ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి రికార్డు నెలకొల్పిన మను బకర్ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు సారథ్యం వహించనుంది. నేషనల్ రైఫిల్ అసోసియేష్ ఆఫ్ ఇండియా(ఎన్‌ఆర్‌ఎఐ) సోమవారం ప్రకటించిన 35మందితో కూడిన జట్టుకు మనుబకర్ సారథ్యం వహించనున్నట్లు ప్రకటించింది. గత ఏడాది సెప్టెంబర్‌లో జరిగిన ఐఎస్ఎస్ఎఫ్ జూనియర్ ప్రపంచకప్ యువ షూటర్లతో పాటు సీనియర్ షూటర్లు భారత జట్టులో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. చైనాలోని నింగ్‌బోలో సెప్టెంబర్ 7 నుంచి 15వరకు ప్రపంచ షూటింగ్‌లో పతకాలు సాధించిన సీనియర్లకు చోటు దక్కింది. మను బకర్ 10మీ. ఎయిర్ పిస్టల్, 25మీ. పిస్టల్ ఈవెంట్‌లలో ప్రాతినిధ్యం

వహించనుంది. అంజుమ్ మోద్గిల్, ఈషా సింగ్, మోగులి ఘోష్, కిరణ్ అంకుశ్, జాధవ్ వంటి సీనియర్ ఆటగాళ్లు కూడా భారత జట్టులో ఉన్నారు. ఒలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన స్వప్నిల్ కుశాలే, మాజీ ఆసియా క్రీడల ఛాంపియన్ రాహి షర్నోబత్‌లకూ చోటు దక్కింది. ఇక 16వ ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్ ఆగస్టు 16నుంచి 30వరకు కజకిస్తాన్‌లోని సైమ్‌కెంట్‌లో జరగనుంది.

ప్రపంచ అథ్లెటిక్స్ టోర్నీకి భారత్ బిడ్డింగ్

బెంగళూరు : భారత్ మరో మెగాటోర్నీకి ఆతిథ్యమివ్వనుంది. 2029తో పాటు 2031 ప్రపంచ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌నకు ఆతిథ్యమిచ్చేందుకు భారత్ బిడ్డింగ్‌లో పాల్గొనబోతున్నది. ఈ ఏడాది ఆఖర్లో మొదలుకానున్న ప్రక్రియలో పాలుపంచుకోబోతున్నట్లు భారత అథ్లెటిక్స్ సమాఖ్య(ఏఎఫ్ఐ) అధ్యక్షుడు అదిల్లె సుమరివాలా పేర్కొన్నాడు. బిడ్డింగ్‌లో పోటీపడ్డ దేశాలను అనుసరించి ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య 2026 సెప్టెంబర్‌లో ఆతిథ్య హక్కులు పొందిన దేశాల పేర్లను ప్రకటించనుంది. బిడ్డింగ్‌లో పాల్గొనేందుకు ఆయా సభ్యదేశాలు ఈ ఏడాది అక్టోబర్ 1 ఆఖరి తేదీగా పేర్కొన్నారు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68